Pubilshed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 04 | సంచిక : 43 | శుక్రవారం | ఆగస్టు 21, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 04 | Issue No : 43 | Friday | 21 AUGUST 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# సమష్టితోనే దక్షిణాది ప్రగతి

మహాబలిపురం,ఆగస్టు 20:
రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరస్పర సహకారం, సమన్వయంతో పరిష్కరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. దక్షిణాది రాష్ట్రాలు కలసికట్టుగా ముందుకు సాగితే భారతదేశ అభివృద్ధికి మరింత బలమైన చోదకశక్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. 2047 నాటికి దక్షిణ భారత్ 10 ట్రిలియన్ డాలర్లకు పైగా ఆర్థిక వ్యవస్థగా ఎదిగే సామర్థ్యం ఉందన్నారు. తమిళనాడులోని మహాబలిపురంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు.



## రాష్ట్రాల మధ్య సహకారంతోనే వికసిత్ భారత్ లక్ష్యం

- 2047 నాటికి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా దక్షిణాది రాష్ట్రాలు
- ఏపీ పునర్విభజన చట్టంలో అపరిష్కృత అంశాలపై తక్షణ నిర్ణయం
- షెడ్యూల్ 9, 10 సంస్థల విభజనపై త్వరిత నిర్ణయం తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి
- గోదావరి-కావేరి అనుసంధానంతో 500 టీఎంసీలకు పైగా వరద జలాల సద్వినియోగం
- కుప్పం మీదుగా బుల్లెట్ రైలు.. దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి మౌలిక వసతుల ప్రతిపాదనలు
- 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

24 అంశాలతో కూడిన ఎజెండాపై సమావేశంలో చర్చించారు. ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం సాధించటమే లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

2 లో



# సీబీఐ విచారణకు రెడీనా?

## గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై సీబీఐ విచారణకు మేం సిద్ధం

- డీఎస్సీ--2025 పరీక్షపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?
- మీకు దమ్ముంటే రెండింటిపైనా సీబీఐ విచారణ జరపాలి
- కొడుకును కాపాడుకునేందుకు చంద్రబాబు విష ప్రచారం
- ఆ ఉద్యోగుల జీవితాలు అతలాకుతలం చేయాలని కుట్ర
- వైయస్ జగన్

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి :
గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై సీబీఐ విచారణకు తాము సిద్ధమని, అలాగే డీఎస్సీ-2025 పరీక్షపై సీబీఐ విచారణకు సీఎం చంద్రబాబు సిద్ధమా అని, దమ్ముంటే రెండింటిపైనా సీబీఐ విచారణ జరిపించాలని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సవాల్ చేశారు. గ్రూప్-1 పరీక్ష నిర్వహణ, ఉద్యోగాల భర్తీలో తాము ఏ తప్పూ చేయలేదని, అందుకే ధైర్యంగా ఉన్నామన్న ఆయన, డీఎస్సీ-2025లో ఏ తప్పూ జరగకపోతే సీఎం చంద్రబాబు ఎందుకంత భయపడుతున్నారని, సీబీఐ విచారణకు ఎందుకు సిద్ధం కావడం లేదని ఆయన ప్రశ్నించారు.

వివరాలు 2లో..




## అర్ధరాత్రి బావిలోకి దూసుకెళ్లిన కారు

- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి

2 లో



## భగ్గుమన్న బంగారం, వెండి ధరలు

- కొనుగోలుదారులకు షాక్

2 లో



## స్టైఫండ్‌ను 15% పెంచలేశీ

- పునరాలోచన చేయాలని జూడా ప్రతినిధులకు మంత్రి సత్యకుమార్ విజ్ఞప్తి
- ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయసు పెంపు ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదని స్పష్టంచేసిన మంత్రి
- ఎంఎస్సీ పీహెచ్ వారిని నాన్-క్లినికల్ పోస్టుల్లో భర్తీ చేయడంపై ఆందోళన వద్దన్న మంత్రి

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి :
శాసనసభ ప్రాంగణంలో మంత్రిని కలుసుకున్న జూడా ప్రతినిధులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా స్టైఫండ్ ను 15%కు పెంచలేకపోతున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జూడా ప్రతినిధులకు తెలియజేశారు. ఇదే సమయంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయసు పెంపు, ఎంఎస్సీ పీహెచ్ఎ పూర్తిచేసిన వారిని నాన్-క్లినికల్ పోస్టుల్లో నియమించడంపట్ల జూడా ప్రతినిధులు వ్యక్తంచేసిన ఆందోళనపట్ల మంత్రి సానుకూలత వ్యక్తంచేశారు. అయితే.. సైఫండ్ పెంపు డిమాండ్ పై పునరాలోచన చేసి, వెంటనే విధులకు హాజరుకావాలని తనను కలిసేందుకు వచ్చిన జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టంచేశారు.

- మిగతా 2లో..

# అరణ్యానికి సాంకేతిక రక్షణ కవచం

## అడవిలో ప్రతి కదలికపై నిఘాకు అత్యాధునిక కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్

- కర్ణాటక నమూనా అటవీ పరిరక్షణపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి
- ప్రతి అంగుళం అడవిని పరిరక్షించేందుకు ఆధునిక సాంకేతిక వ్యవస్థ
- వన్యప్రాణులు, అటవీ సంపద రక్షణకు సమగ్ర సాంకేతిక వ్యవస్థ
- ఈ-గస్తు తరహా మొబైల్ యాప్‌తో వ్యవస్థలో జవాబుదారీతనం
- కర్ణాటకలో రాష్ట్ర అటవీ ఐటీ విభాగం అధ్యయన నివేదికలను పరిశీలించిన పవన్ కళ్యాణ్



ప్రజాభూమి ప్రతినిధి అమరావతి :
కర్ణాటక అటవీ శాఖ అనుసరిస్తున్న తరహా అత్యాధునిక సాంకేతిక పరిపాలనా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రతి అంగుళం అటవీ భూమిని సంరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రిఅటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న అరణ్యారామంలో కర్ణాటక తరహా అధునాతన ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (Xజజజ) ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈ వ్యవస్థ ద్వారా అడవుల మ్యాపింగ్‌తోపాటు పూర్తి స్థాయిలో వన్యప్రాణుల కదలికలు, అటవీ కార్యకలాపాలపై డిజిటల్ నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవల రాష్ట్ర అటవీ శాఖ ఐటీ సలహాదారు పెన్నమరెడ్డి నాగబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అటవీశాఖ బృందం కర్ణాటకలో మూడు రోజులపాటు పర్యటించింది. కర్ణాటక అటవీ శాఖ అనుసరిస్తున్న ఐటీ విధానాలు, జీఐఎస్, మొబైల్ అప్లికేషన్లు, ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ తదితర వ్యవస్థలపై అధ్యయనం జరిపి, పూర్తి వివరాలతో కూడిన నివేదికను పవన్ కళ్యాణ్ కి అందజేశారు. తమ పరిశీలనలు, కర్ణాటకలో విజయవంతమైన విధానాలపై పలు సూచనలు చేశారు.

2 పేజీలో..

# పంటల బీమా విషయంలో రైతులు త్వరపడాలి

## బీమా నమోదుకు ఈ నెలాఖరు వరకే గడువు

- ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రతి రైతు బీమా రక్షణ పొందాలి
- రైతు చెల్లించాల్సిన ప్రీమియం వాటా స్వల్పమే
- ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో రైతులకు అవగాహన కల్పించాలి
- అసెంబ్లీ వేదికగా రైతులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి: ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం, అనిశ్చిత వర్షపాతం పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు పంటల బీమా విషయంలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. పంటల బీమా నమోదు చేసుకునేందుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉన్నందున రైతులు ఆలస్యం చేయకుండా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ వేదికగా పిలుపునిచ్చారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా మారతాయో అంచనా వేయలేమని, ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావం వంటి పరిస్థితుల్లో రైతుకు

2 పేజీలో..

# జగన్‌కు ఏపీపీఎస్సీ, డీఎస్సీకి తేడా తెలియదు

- మంత్రి నారా లోకేశ్
- మాజీ సీఎం జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్ర విమర్శలు
- ఏపీపీఎస్సీ, డీఎస్సీకి తేడా తెలియదంటూ ఎద్దేవా
- గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ వేయకపోవడానికి ఇదే కారణమన్న లోకేశ్
- అసెంబ్లీ చర్చ నుంచి జగన్ పారిపోతున్నారని ఆరోపణ
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న లోకేశ్ పోస్ట్



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌కు ఏపీపీఎస్సీ, డీఎస్సీల మధ్య గల వ్యత్యాసం కూడా తెలియదని, ఆ అజ్ఞానం వల్లే గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ మేరకు జగన్ పాత ప్రెస్ మీట్ వీడియోను లోకేశ్ గురువారం 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. "ఏపీపీఎస్సీ అంటే ఏమిటో తెలియదు, డీఎస్సీ అంటే ఏమిటో తెలియదు. రెండూ ఒకటే అని జగన్ భావిస్తున్నారు" అంటూ లోకేశ్ తన పోస్ట్‌లో ఎద్దేవా చేశారు.

2 పేజీలో..

# మోదీ, అమిత్ షాల రాజకీయ అధ్యాయం ముగిసింది



- రాహుల్ గాంధీ
- ఎన్డీయేలో బీజేపీ ఆధిపత్యం క్షీణించిందన్న రాహుల్
- మోదీ, అమిత్ షా రాజకీయ ఆధిపత్యం తగ్గిందని వ్యాఖ్య
- కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడి

న్యూఢిల్లీ : లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలపై మరోసారి విమర్శలు గుప్పించారు. ఎన్డీయేలో బీజేపీ రాజకీయ ఆధిపత్యం క్షీణించిందని..మోదీ, అమిత్ షా రాజకీయ ప్రయాణం ముగిసిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో బీజేపీకి స్వతంత్రంగా మెజారిటీ లేకపోవడం వల్ల ఆ పార్టీ రాజకీయ శక్తి, పట్టు పూర్తిగా తగ్గిపోయాయని ఆయన విమర్శించారు. గతంలో చూపిన రాజకీయ ఆధిపత్యాన్ని మోదీ, అమిత్ షా జోడీ ఇప్పుడు కోల్పోయిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ, 'ఇండియా' కూటమి మరింత వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలపై పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయాలని, రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ప్రజాభూమి
శుక్రవారం, ఆగస్టు 21, 2026


## సంపాదకీయం

# ధరల పెరుగుదలను కంట్రోల్ చేసేదెవరు?

దేశంలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. ధరలతో సామాన్యులు అల్లాడి పోతున్నారు. అయినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ధరల కట్టడికి కనీస చర్యలు తీసుకోవడం లేదు. ఈ వ్యవహారం తమ పరిధిలో లేదన్నరీతిలో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. సొంత ఎజెండాలను ముందుకేసుకుని నడుస్తున్నాయి. ప్రజలు ఏమయితేనేమి అన్న భావనలో పాలకుల తీరు ఉంది. ఎన్నికలప్పుడు మేనేజ్ చేయడం నేర్చుకున్న వారు ఆ తరవాత ప్రజలను పట్టించుకోవడం లేదు. ఎదుటి పార్టీలను బురిడీ కొట్టించడం, నానాయాగీ చేయడం తప్ప పాలన కట్టుతప్పి పోతోంది. ప్రధానంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఫైన్ రైస్ కిలో బియ్యం ధర 80 రూపాయలకు చేరింది. ఈ ధరలు మరింత పెరుగుతాయని, వందకు చేరుకుంటుందని అంటున్నారు. ఎల్‌నినోతో ఉత్పత్తి తగ్గిందన్న సాకుతో ధరలు పెంచేశారు. అలాగే ఉప్పలు పప్పులు, నూనెల ధరలు సైతం విపరీతంగా పెరిగాయి. మందుల ధరలు కూడా గుట్టుచప్పడు కాకుండా పెంచేస్తున్నారు. ఇవన్నీ ఎవరి పరిధిలో ఉందో ప్రజలకు తెలియడం లేదు. ఇక కూరగాయల ధరలు కూడా 60 నుంచి వంద వరకు పలుకుతున్నాయి. అయితే ఎపిలో సబ్సిడీ బియ్యం పథకం ప్రారంభించారు. ఇది పెద్దగా ప్రజామోదం పొందలేదు. పాలకులు సొంత ఎజెండాతో, పార్టీ పరంగా విమర్శలు, ప్రతి విమర్శలతో బిజీగా ఉన్నారు.

ఎపిలో అప్పడే ఎన్నికలు వచ్చాయా అన్న రీతిలో వైకాపా, టిడిపి కూటమి పరస్పర విమర్శలు చేసుకుంటున్నాయి. అసెంబ్లీ నడుస్తున్నా అందులో ధరలపై ఎజెండా లేదు. తెలంగాణలో 22ఎ వ్యవహారం ముదిరింది.

ప్రజలను రోడ్డుకీడ్చిన రేవంత్ సర్కార్ వారి నుంచి భూములను లాక్కునే ప్రయత్నంలో ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. మంత్రులంతా వసూళ్లలో పడ్డారని, 30 శాతం కమిషన్ ప్రభుత్వం అని విపక్ష బిఆర్‌ఎస్ విమర్శలు చేస్తోంది. బిఆర్‌ఎస్‌ను విమర్శించడంలో కాంగ్రెస్ బిజీగా ఉంది. ఇక బిజెపి వందేమాతరం, డీలిమిటేషన్, కొత్త కార్యవర్గం కూర్పుతో బిజీగా ఉంది. కాంగ్రెస్ పార్టీ బిజెపిని విమర్శించడం, యువతకు క్షమాపణలు చెప్పండి అన్న పనిలో పడింది. మొత్తంగా దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలన్నీ సొంద ఎజెండాతో నడుస్తున్నాయి. అందువల్ల ధరల దాడి వాటికి పట్టడం లేదు. బిజెపి అయితే కేంద్రంలో అధికారంలో ఉన్నా ఈ వ్యవహారాలను చూడడం లేదు. పార్టీలో కొత్త కార్యవర్గం, రానున్న పలు రాష్ట్రాల ఎన్నికలతో తలమునకలుగా ఉంది. తాజాగా నియమించిన నితిన్ నబీన్ టీమ్‌లో మళ్లీ రామ్ మాధవ్‌కు చోటు కల్పించారు.దాదాపు ఆరు సంవత్సరాలుగా బీజేపీకి దూరంగా ఉన్న సిద్ధాంతకర్త రామ్ మాధవ్‌కు ఉపాధ్యక్షుడిగా స్థానం కల్పించగా,14 మంది ఉపాధ్యక్షుల్లో 11 మంది, 18 మంది ప్రధాన కార్యదర్శుల్లో 11 మందికి 'సంఘ్' వాసనలు ఉన్నాయని అంటున్నారు. ఎలాంటి సమాచారాన్ని అయినా సత్వరం ప్రచారం చేయగల, ప్రత్యర్థులపై శక్తి సామర్థ్యాలున్న ఐటీ సెల్ ఇన్‌ఛార్జి అమిత్ మాలవీయను 11సంవత్సరాల తర్వాత ఆ పదవి నుంచి తొలగించడం, దుందుడుకు భాషను ప్రయోగించే తేజస్వి సూర్యలాంటి వారిని తప్పించడం వంటివి జరిగాయి. ఒకప్పుడు వెంకయ్య, సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ, అనంతకుమార్ తదితర దిగ్గజ నేతలతో అలరారిన పార్టీ ఇప్పుడు పేలవంగా తయార వుతోంది. నితీన్ నబీ అధ్యక్షుడు అయ్యాక పార్టీ పెద్దగా ప్రభావశీలంగా కనిపించడం లేదు. గడచిన 12 సంవత్సరాల్లో సాధించిన విజయాలు చెప్పకోవడానికి ఎప్పడూ మోదీ ముందుంటారు. అయితే అందులో ధరలు తగ్గించగలిగామని ఎప్పడూ చెప్పలేదు. ధరలపై సమీక్షకు పెద్దగా సమయం కేటాయించ లేదు. తాజాగా ఇప్పుడు దిమాగీ నక్సల్స్ మాటతో మళ్లీ కొత్త చర్చ లేపారు. అయితే మోదీ ఆ పదానికి నిర్వచనం ఇవ్వలేదు. 12 ఏళ్లు నిరాఘాటంగా పాలించిన అనుభవంతో దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పెద్దగా చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. కేవలం ఎన్నికలు, గెలుపు అన్న ధోరణిలో పాలన సాగిస్తున్నారు. ఈ క్రమంలో పరిశీలిస్తే పాలక పార్టీలు ఏవీ కూడా ధరల గురించి మాట్లాడడం లేదు. 80కి కిలో బియ్యం కొనడమెలా ఆలోచించడం లేదు. జిఎస్టీ వసూళ్లు పెరుగుతున్నాయా లేదా అన్నది చూసుకుంటూ మురిసిపోతున్నారు. ప్రజల విషయంలో ఇప్పటికైనా ఆలోచన చేయాలి. ధరల పెరుగుదలను అరికట్టడమెలా అన్నదానిపై దృష్టి సారించాలి. లేకుంటే వ్యాపారుల ఇష్టారాజ్యంగా మార్కెట్ మారిపోవడం ఖాయం.

# పంటల బీమా విషయంలో రైతులు త్వరపడాలి

ఆర్థిక రక్షణ కల్పించడంలో పంటల బీమా అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. రైతులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరారు.

**రైతుపై ప్రీమియం భారం చాలా స్వల్పమే :** పంటల బీమా కోసం రైతులు చెల్లించాల్సిన ప్రీమియం వాటా చాలా తక్కువగా ఉంటుందని అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రాంతం, పంటను బట్టి రైతు వాటా మారుతుందని, కొన్ని ప్రాంతాల్లో రైతు చెల్లించాల్సిన మొత్తం అత్యంత స్వల్పంగా ఉందన్నారు. మిగిలిన ప్రీమియం భారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నాయని వివరించారు. స్వల్ప మొత్తాన్ని చెల్లించడం ద్వారా పంట నష్టం సంభవించినప్పుడు బీమా రక్షణ పొందే అవకాశం ఉన్నందున రైతులు దీనిని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.

**ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ తీసుకోవాలి :** పంటల బీమా నమోదును కేవలం వ్యవసాయ శాఖ కార్యక్రమంగా చూడకుండా ప్రజాప్రతినిధులు కూడా బాధ్యత తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో రైతులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, పంటల బీమా వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్హులైన రైతులందరూ బీమా నమోదు చేసుకునేలా ఎమ్మెల్యేలు చొరవ చూపాలని కోరారు. ఎల్‌నినో ప్రభావం ఉన్న నేపథ్యంలో రైతులు పంటల బీమాను తేలికగా తీసుకోవద్దు. ఈ నెలాఖరు వరకే అవకాశం ఉంది. చివరి రోజు వరకు వేచి చూడకుండా ప్రతి రైతు వెంటనే నమోదు చేసుకోవాలి. స్వల్ప ప్రీమియంతో లభించే బీమా రక్షణను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి అని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

# జగన్‌కు ఏపీపీఎస్సీ, డీఎస్సీకి తేడా తెలియదు

రాష్ట్రంలోని నియామక వ్యవస్థలపై జగన్‌కు ఉన్న అవగాహన లోపం వల్లే గత ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీని కూడా నిర్వహించలేకపోయారని విమర్శించారు. ఉద్యోగ నియామకాలపై అసెంబ్లీలో జరిగే చర్చ నుంచి కూడా జగన్ పారిపోతున్నారని ఆక్షేపించారు. ఏపీపీఎస్సీ (ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్), డీఎస్సీ (జిల్లా ఎంపిక కమిటీ)... ఈ రెండు వేర్వేరు వ్యవస్థలనే కనీస పరిజ్ఞానం కూడా జగన్‌కు లేదని లోకేశ్ విమర్శించారు. తన పోస్టుకు #DSCFakesByYCP, #JaganAPPSCrecruitmentScam వంటి హ్యాష్‌ట్యాగ్‌లను కూడా ఆయన జతచేశారు.

# సీబీఐ విచారణకు రెడీనా?

గ్రూప్--1, డీఎస్సీ--2025. రెండింటి నిర్వహణలో చాలా తేడా ఉందన్న వైయస్ జగన్, ప్రతి అంశాన్ని వివరించారు. అసలు విద్యా శాఖ మంత్రి అనుమతి లేకుండా జీఓలు వస్తాయా? అని ప్రశ్నించిన ఆయన, గతంలో ఏనాడైనా అలా పరీక్షలు లేకుండా ఉద్యోగాలు ఇచ్చారా? ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ప్రశ్నపత్రాల తయారీలో ఎలా ఉన్నాడని? బేరసారాలపై క్లియర్ ఫోన్ నెంబర్‌తో ఆడియో టేప్ ఉన్నా, ఆ వ్యక్తిని ఎందుకు అరెస్టు చేయలేదని నిలదీశారు. మరో కేసులో డీఎస్సీ ఉద్యోగం కోసం ఏకంగా రూ.14.10 లక్షల లంచం ఇచ్చినట్లు పక్కా ఆధారాలతో సహా చూపినా, పోలీసులకు ఫిర్యాదు చేసినా, ఏ చర్యా లేదని, వీటన్నింటికీ సమాధానం చెప్పే ధైర్యం ఉందా అని సూటిగా ప్రశ్నించారు.

గ్రూప్--1 నోటిఫికేషన్, ప్రిలిమినరీ పరీక్ష రెండూ అంతకు ముందు చంద్రబాబు హయాంలోనే జరిగిన విషయాన్ని గుర్తు చేసిన వైయస్ జగన్, హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే తాము మెయిన్స్ పరీక్ష, ఆ తర్వాత ఇంటర్వ్యూల నిర్వహణ, 163 ఉద్యోగాలు భర్తీ చేసినట్లు వెల్లడించారు. ఆ ప్రక్రియంతా పూర్తి పారదర్శకంగా జరిగిందని, ఎక్కడా, ఏ తప్పూ జరగలేదని స్పష్టం చేశారు. కేవలం కొడుకును కాపాడుకునేందుకు చంద్రబాబు విష ప్రచారం చేస్తూ, ఆ ఉద్యోగుల జీవితాలు అతలాకుతలం చేయాలని కుట్ర చేస్తున్నారని.. డీఎస్సీ స్కామ్, గ్రూప్--1 పరీక్షలపై పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైయస్ జగన్ స్పష్టం చేశారు.

ప్రతి ఒక్క విషయాన్ని పక్కా ఆధారాలు, అంశాల వారీగా కూలంకషంగా వివరిస్తూ.. ప్రెస్‌మీట్‌లో వైయస్ జగన్ ఏమేం మాట్లాడారంటే" ఈరోజు ప్రధానంగా రెండు అంశాలపై మాట్లాడుతున్నాను. వాటికి సంబంధించి నాణానికి మరోవైపు ఏమిటనేది చూపబోతున్నాను. డీఎస్సీ పరీక్షలో అక్రమాలు. మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలన్న విషయంపైనా.. ఇంకా వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం కేవలం బురద చల్లేందుకు గత మా ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్--1 పరీక్షపై తప్పుడు ప్రచారాలు. అసలు వాస్తవాలు ఏమిటనేవి మాట్లాడబోతున్నాను. అసలు డీఎస్సీ పరీక్షలో జరిగిన అక్రమాలు. మంత్రి నారా లోకేష్ రాజీనామా ఎందుకు చేయాలి? పరీక్షపై సీబీఐ విచారణ ఎందుకు జరగాలి? అన్న వాటిని వివరిస్తూ, ఆధారాలతో సహా చూపాం. గతంలో మేము ప్రస్తావించిన అంశాలను ఇప్పుడు వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం కూడా పరోక్షంగా అంగీకరించింది. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో మాట్లాడిన మాటలే అందుకు నిదర్శనం.

తప్పు చేశామని ఒప్పుకుంటారు. గింజుకుంటారు కానీ, మేము కోరుతున్నట్లు సీబీఐ విచారణకు మాత్రం అంగీకరించడం లేదు. సభలో ఉన్న ఏకైక ప్రతిపక్షం మాది. అయినా గుర్తించడం లేదు. ఎందుకంటే, అలా గుర్తిస్తే, ప్రతిపక్ష నేతగా నన్ను గుర్తించాలి. అప్పుడు నాకు సభా నాయకుడు సీఎంతో సమానంగా సమయం ఇవ్వాల్సి వస్తుంది కాబట్టి, మమ్మల్ని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదు. ఇది ఎలా ఉందంటే.. గ్రౌండ్‌లో ప్రత్యర్థి టీమ్ లేకుండా, తండ్రీ కొడుకులు ఇద్దరూ బ్యాటింగ్ చేస్తూ, తమకు తామే కితాబునిచ్చుకుంటున్నారు. ఎంత సేపూ అసెంబ్లీలోనే మాట్లాడతారు కానీ, పక్కనే కౌన్సిల్‌లో చర్చకు మాత్రం ముందుకు రావడం లేదు.

ఎందుకంటే, అక్కడ మా పార్టీకి బలం ఉంది. చర్చ జరిగితే, వారి తప్పులన్నీ బయటకు వస్తాయి కాబట్టి. లోకేష్ రాజీనామా చేయాల్సిన అవసరం, సీబీఐ విచారణ అవసరం ప్రతి ఒక్కరికి తేటతెల్లం అవుతుంది కాబట్టి. అందుకే కౌన్సిల్‌లో చర్చకు అస్సలు ముందుకు రావడం లేదు.

డీఎస్సీ పరీక్షల ప్రశ్నల తయారీ. పరీక్షల నిర్వహణ రెండూ వేర్వేరు అంశాలు. అయితే ఈ రెండూ ఒకే అధికారి చేతిలో పెట్టినట్లు మంత్రి నారా లోకేష్ సభలో అంగీకరించారు. అంతే కాకుండా ఇంకా అందులో తప్పేముంది? అంటూ దబాయించారు.

**(అంటూ ఆ వీడియోను ప్రెస్‌మీట్‌లో మీడియాకు ప్రదర్శించారు)**

డీఎస్సీ ప్రశ్నపత్రాల తయారీ ఎస్‌సీఈఆర్‌టీది. పరీక్షల నిర్వహణ కన్వీనర్‌ది. కానీ, ఇక్కడ రెండూ ఒక్కరే చేశారు. డీఎస్సీ నియామకాల చరిత్రలోనే.. ఈ రెండు బాధ్యతలు ఒకే వ్యక్తికి అప్పగించిన వ్యవహారం రాష్ట్రంలో జరగలేదు. ప్రశ్నల తయారీ, పరీక్ష నిర్వహణకు మధ్య చెక్స్ అండ్ బ్యాలెన్స్ కోసం ఇద్దరికి వేర్వేరుగా బాధ్యతలు అప్పగిస్తారు. గతంలో ఎప్పుడైనా అలాగే జరిగింది. కానీ ఇప్పుడు కేవలం మంత్రి నారా లోకేష్ మాత్రమే అలా నిర్వహించారు. ఈ రెండూ ఒకరే చేయడం వల్ల, చెక్స్ అండ్ బ్యాలెన్స్ పూర్తిగా తొలగించడం జరిగింది. దీంతో అక్రమాలకు మార్గం ఏర్పడింది. ఒకరి చేతిలోనే రెండు బాధ్యతలు పెట్టడం వల్ల ఇన్ని అక్రమాలు చోటు చేసుకున్నాయని , గ్రూప్--1కు సంబంధించి చూస్తే.. 2019లో మా ప్రభుత్వం రాకముందే, మీ హయాంలోనే ప్రిలిమ్స్ జరిగాయి. పూర్తిగా హైకోర్టు ఆదేశాల మేరకే మెయిన్స్, ఇంటర్వ్యూలు పూర్తి చేసి, ఉద్యోగాలు ఇచ్చామని వైయస్ జగన్, అంశాల వారీగా వివరాలు తెలిపారు

# సమష్టి తోనే దక్షిణాది ప్రగతి



ఏపీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలను కలుపుతూ కుప్పం మీదుగా బుల్లెట్ రైలు కారిడార్‌ను అభివృద్ధి చేయాలని చంద్రబాబు ప్రతిపాదించారు. అమరావతి--బెంగళూరు--చెన్నై నగరాలను అనుసంధానించే ఈ మార్గం మూడు రాష్ట్రాల మధ్య ఆర్థిక కార్యకలాపాలకు మరింత ఊతం ఇస్తుందని వివరించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రై పోర్టుల ఏర్పాటు, దక్షిణ గ్రిడ్‌ను జాతీయ విద్యుత్ గ్రిడ్‌తో అనుసంధానం చేయడం, యూనివర్సిటీలు, ఇతర స్కిల్లింగ్ సంస్థలతో కలిసి సంయుక్త నైపుణ్యాభివృద్ధి వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రకృతి విపత్తుల సమయంలో ఏ రాష్ట్రం ఒంటరిగా ఉండకుండా పరస్పర సహాయానికి ప్రత్యేక విపత్తు నిర్వహణ టాస్క్ ఫోర్సును ఏర్పాటు చేయాలని కేంద్రానికి ప్రతిపాదించారు.

**తిరుపతి నుంచి అయోధ్య వరకు తీర్థయాత్ర సర్క్యూట్ :** దక్షిణాది ప్రముఖ పుణ్యక్షేత్రాలను ఉత్తర భారతదేశంలోని ఆధ్యాత్మిక కేంద్రాలతో అనుసంధానిస్తూ ప్రత్యేక వారసత్వ, పర్యాటక, తీర్థ యాత్ర సర్క్యూట్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. తిరుపతి, శ్రీశైలం, కాంచీపురం, మధురై, రామేశ్వరం, మైసూరు వంటి ప్రాంతాలను వారణాసి, అయోధ్య, చార్ ధామ్ ప్రాంతాలతో అనుసంధానించడం ద్వారా దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రోత్సాహం కల్పించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి ప్రతిపాదన చేశారు. దేశ స్థూల ఉత్పత్తిలో దక్షిణాది ఐదు రాష్ట్రాల వాటా ప్రస్తుతం 31 శాతంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 నాటికి భారత్ 30--35 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యానికి దక్షిణాది రాష్ట్రాలు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు. ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్లు తమిళనాడు 2.6, కర్ణాటక 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలుగా లక్ష్యాలు నిర్దేశించుకున్నాయని సమష్టిగా దక్షిణ భారత్ లోని రాష్ట్రాలన్నీ 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదుగుతాయని ముఖ్యమంత్రి వివరించారు.

**విభజన హామీల పరిష్కారం :** ఆంధ్రప్రదేశ్ పునర్విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలను చంద్రబాబు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర విభజన జరిగి 12 సంవత్సరాలు గడిచినా షెడ్యూల్ 9, 10లోని సంస్థల విభజన పూర్తికాలేదని పేర్కొన్నారు. ఆస్తులు, అప్పులు, సంస్థల విషయంలో సమ న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. విభజన చట్టంలోని సెక్షన్ 66 కింద ఉన్న అంశాలపై కేంద్ర నిర్ణయం కోసం గడచిన 9 ఏళ్లుగా ఎదురుచూస్తున్నామని అన్నారు. విభజన చట్టంలోని సెక్షన్ 56లోని సమస్యలు, వనరుల లోటు, ఆర్థిక భారానికి సంబంధించిన అంశాలను కూడా పరిష్కరించాలని కేంద్రాన్ని కోరారు. ఏపీ అభివృద్ధిలో కేంద్రం అందిస్తున్న సహకారానికి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. హామీ ఇచ్చిన 11 జాతీయ సంస్థల్లో 10 ఇప్పటికే ఏర్పాటు కావడం సంతోషదాయకమని అన్నారు. పోలవరం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి నిర్మాణంలో కేంద్ర సహకారం కీలకమన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్ అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించిన కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. నీటి వనరులు, పచ్చదనం, జీవన ప్రమాణాలు, కనెక్టివిటీ, ఆర్థిక అవకాశాలను దృష్టిలో ఉంచుకుని నూతన రాజధాని నిర్మాణం చేస్తున్నామని సీఎం వివరించారు. చట్టంలోని షెడ్యూల్--13 కింద ఉన్న ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వాలని సీఎం కోరారు. విశాఖ--చెన్నై పారిశ్రామిక కారిడార్, మూడు విమానాశ్రయాల అభివృద్ధి, కొత్త రాజధానికి రైలు అనుసంధానం వంటి పనులు వేగంగా పూర్తి చేయాలని కోరారు. దుగరాజపట్నం పోర్టు, బీపీసీఎల్ రిఫైనరీ, విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు, కడపలోని జిందాల్ స్టీల్ కు రైలు అనుసంధానంపై అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**నీటి భద్రతకు గోదావరి-కావేరి అనుసంధానం :** భవిష్యత్ నీటి భద్రతకు నదుల అనుసంధానమే శాశ్వత పరిష్కారమని చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, కృష్ణా, వంశధార, నాగావళి, పెన్నా వంటి 40 నదులు 28 జిల్లాలకు సాగునీటిని అందిస్తున్నాయని తెలిపారు. గోదావరి--కావేరి అనుసంధానంలో భాగంగా పోలవరం, కృష్ణా, పెన్నా మీదుగా 500 టీఎంసీలకు పైగా మిగులు వరద జలాలను కావేరి బేసిన్‌కు తరలించే ప్రతిపాదనను సీఎం కేంద్రం ముందు ఉంచారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు ప్రయోజనం కలిగిస్తుందని అన్నారు. గంగా--కావేరి అనుసంధానాన్ని జాతీయ ప్రాజెక్టుగా చేపట్టాలని సూచించారు. గంగా నది మిగులు జలాలను దక్షిణాది ప్రాంతాలకు తరలించడం ద్వారా తమిళనాడుతో పాటు దక్షిణాది రాష్ట్రాల నీటి భద్రతకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. నదీ పరివాహక ప్రాంతాల మధ్య సమన్వయానికి ప్రత్యేక దక్షిణాది నదీ బేసిన్ల సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, డీపీఆర్‌లు, అనుమతులను కాలపరిమితిలో పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరారు. కేంద్ర--రాష్ట్ర సంబంధాల్లో పరస్పర విశ్వాసం, రాష్ట్రాల మధ్య సహకారం, సమష్టి అభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా సదరన్ జోనల్ కౌన్సిల్ పనిచేయాలని చంద్రబాబు ఆకాంక్షించారు. కౌన్సిల్ లో తీసుకున్న నిర్ణయాలు త్వరితగతిన అమలు అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, తెలంగాణా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కేరళ సీఎం వి.డి. సతీషన్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కె.కైలాష్ నాథన్, అండమాన్ నికోబార్ లెఫ్టినెంట్ గవర్నర్ అడ్మిరల్ డి.కె.జోషి సహా ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# అరణ్యానికి సాంకేతిక రక్షణ కవచం

ఈ నివేదికను క్షుణ్ణంగా పరిశీలించిన పవన్ కళ్యాణ్ కర్ణాటకలో సత్ఫలితాలు ఇచ్చిన పలు విధానాలను రాష్ట్రంలో కూడా అమలు చేయాలని అటవీశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అడవిలో ప్రతి అణువును కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షించే విధంగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు పట్ల పవన్ కళ్యాణ్ ఆసక్తి కనబర్చారు. జియో–స్పేషియల్ డ్యాష్‌బోర్డ్, డ్రోన్ ఆధారిత పర్యవేక్షణ, కెమెరా ట్రాప్‌ల ద్వారా వన్యప్రాణుల సంఖ్యపై ఎప్పటికప్పుడు విశ్లేషణ, అటవీ మార్గాల్లో ప్రయాణించే వాహనాల ట్రాకింగ్, గస్తీ పర్యవేక్షణ, అటవీ అగ్నిప్రమాదాలు, మానవ–వన్యప్రాణి ఘర్షణల పర్యవేక్షణ తదితర కార్యక్రమాలన్నింటినీ ఒకే చోటు నుంచి పర్యవేక్షించే వెసులుబాటు కలుగుతుందని అభిప్రాయపడ్డారు.


**సిబ్బందిలో జవాబుదారీతనం పెంచేలా...** కర్ణాటక అమలు చేస్తున్న ఈ–గస్తు మొబైల్ అప్లికేషన్ ద్వారా కూడా అద్భుత ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా క్షేత్రస్థాయి సిబ్బంది విధుల పర్యవేక్షణ, వారి భద్రతా చర్యల్లో ఇది కీలకంగా వ్యవహరిస్తుందని, గస్తీ, హాజరు, నిరంతర మార్గ నిర్దేశం, నివేదికల సమర్పణకు ఇది సమర్థవంతమైన సాధనంగా పని చేస్తోందని, ఆంధ్రప్రదేశ్ అటవీశాఖలో ఇప్పటికే అమలులో ఉన్న ఫారెస్ట్ పోర్టల్, సింగిల్ సైన్–ఆన్ వ్యవస్థలను అనుసంధానించి ఈ–గస్తు మొబైల్ యాప్ రూపొందించాలని సూచించారు. ఇది వ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంపొందిస్తుందన్నారు.

**సత్వర పరిహారం అందించేలా :** వన్యప్రాణుల వల్ల అటవీ సరిహద్దు గ్రామాల్లో జరిగే పంటల నష్టానికి పరిహారం చెల్లించే ప్రక్రియను కూడా డిజిటలీకరణ ద్వారా మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని, తద్వారా పంటల నష్టంపై నివేదికలు, రైతులకు పరిహారం చెల్లింపుల వ్యవస్థలో మరింత పారదర్శకత వస్తుందని పేర్కొన్నారు. వేగంగా పరిహారం చెల్లించే వెసులుబాటు కలుగుతుందన్నారు. జీఐఎస్ ఆధారిత ధృవీకరణ వ్యవస్థను తక్షణం అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.

**అటవీ సరిహద్దులకు చట్టబద్ధమైన భద్రత :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గనిర్దేశకత్వంలో, అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ నాయకత్వంలో ఇప్పటికే అటవీ సరిహద్దుల డిజిటలైజేషన్ ప్రక్రియను రాష్ట్రంలో కూడా చేపట్టిన విషయాన్ని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. తద్వారా అటవీ సరిహద్దుల చట్టబద్ధతను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు హనుమాన్ ద్వారా ఇప్పటికే మానవ–వన్యప్రాణుల ఘర్షణల నివారణ, విశ్లేషణ వ్యవస్థలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ఇందుకోసం ఏఐ ఆధారిత ప్రమాద అంచనా వ్యవస్థలు, వన్యప్రాణుల సంచారానికి సంబంధించిన డ్యాష్‌బోర్డులు సిద్ధం చేసినట్లు స్పష్టం చేశారు.

**కర్ణాటకతో పరస్పర సాంకేతిక సహకారం :** ఇప్పటికే కర్ణాటక అటవీ శాఖతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధం వంటి పలు ఒప్పందాలు చేసుకున్నామని, పరస్పర సాంకేతిక సహకారం దిశగా అడుగులు వేయనున్నట్లు వివరించారు. అందుకోసం ఇరు రాష్ట్రాల అటవీశాఖల ఆధ్వర్యంలో సంయుక్త సాంకేతిక వర్క్‌షాప్‌లు, పత్రాల మార్పిడి, అవసరం ఉన్న చోట సోర్స్ కోడ్ భాగస్వామ్యం, జీఐఎస్‌లో ఉత్తమ విధానాల మార్పిడి, ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్‌కు సంబంధించి వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# స్టైఫండ్ ను 15% పెంచలేశీ



ప్రభుత్వ ఆసుపత్రుల్లో జూనియర్ వైద్యుల సేవలు కీలకమైనవని, వారిపట్ల సానుభూతి ఉన్నప్పటికీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ముందుకు వెళ్ళలేకపోతున్నామని పేర్కొన్నారు. జూడా అధ్యక్షుడు డాక్టర్ యు ఈశ్వర శంకర్, ఉపాధ్యక్షుడు జి. భార్గవసాయి నాయుడు, ఇతర ప్రతినిధులు గురువారం సాయంత్రం శాసనసభ ప్రాంగణంలో మంత్రి సత్యకుమార్ ను కలుసుకుని తమ విజ్ఞప్తులను తెలియచేశారు. స్టైఫండ్ 15%కు పెంచాలని మరోమారు కోరారు. అలాగే ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయసు పెంపుపై వైద్య వర్గాల్లో జరుగుతోన్న చర్చపట్ల వారు ఆందోళన వ్యక్తంచేయగా మంత్రి అటువంటి ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదని స్పష్టంచేశారు. ముఖ్యంగా ఖాళీల దృష్ట్యా సూపర్ స్పెషాల్టీ వైద్యుల ఉద్యోగ విరమణ వయసు పెంపు గురించి ఓ సమీక్షా సమావేశంలో చర్చ మాత్రమే జరిగిందన్నారు. వైద్యులతో సంప్రదించిన తర్వాతే నిర్ణయాలు జరుగుతాయని, ఏకపక్షంగా నిర్ణయం ఉండదని స్పష్టంచేశారు.

ఎన్ఎంసీ మార్గదర్శకాలు అమలు, దూర ప్రాంతాల్లోని బోధనాసుపత్రుల్లో ఖాళీలు భర్తీకాని పక్షంలోనే నాన్–క్లినికల్ పోస్టులను ఎంఎస్సీ పీహెచ్‌డి అర్హతతో కలిగిన వారిని నియమించాల్సి వస్తోందన్నారు. ఈ అంశంపైనా కూడా ఆందోళన చెందాల్సిన అవసరంలేదని తెలిపారు. ఇదే సమయంలో 15% స్టైఫండ్ పెంచలేమని, పునరాలోచన చేయాలని వారికి మంత్రి తెలియజేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు స్థాయిలో తీసుకున్న నిర్ణయం ప్రకారం.. ఇంటర్న్ (హౌస్ సర్జన్ల)కు ఈ ఒక్క ఏడాదికి 5% పెంచి, వచ్చే ఏడాది నుంచి 3% చొప్పున పెంచుతామని మంత్రి వారికి తెలియచేశారు. పీజీ, సూపర్ స్పెషాల్టీ పీజీలకు ఏటా 3% పెంచుతామని వెల్లడించారు. జూడా ప్రతినిధులతో మరోమారు చర్చించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని మంత్రి వారికి తెలియచేశారు. రోగులకు అందించే వైద్య సేవల్లో ఎటువంటి లోపం రాకుండా చూడాలని వారికి హితవు పలికారు.

# భగ్గుమన్న బంగారం, వెండి ధరలు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:** శుభకార్యాల సీజన్‌లో బంగారం, వెండి కొనుగోలు చేయాలనుకునే వారికి ధరల పెరుగుదల షాక్ ఇస్తోంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఒక్కరోజులో రూ.4,300 పెరిగి రూ.1,59,270కు చేరింది. 22 క్యారెట్ల బంగారం రూ.3,950 పెరిగి రూ.1,46,000గా నమోదైంది. మరోవైపు వెండి ధర కిలోకు రూ.10,000 పెరిగి రూ.2.60 లక్షలకు చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,59,420, 22 క్యారెట్ల బంగారం రూ.1,46,150గా ఉంది. ధరలు భారీగా పెరగడంతో పెళ్లిళ్లు, శుభకార్యాల కోసం బంగారం కొనుగోలు చేసే వారి బడ్జెట్‌పై అదనపు భారం పడనుంది. మార్చిలోనే ?1.73 లక్షల గరిష్ఠాన్ని తాకిన తర్వాత జూన్‌లో గణనీయంగా తగ్గింది. మరలా ఆగస్టులో మరోసారి భారీగా పెరుగుతోంది.

# అర్ధరాత్రి బావిలోకి దూసుకెళ్లిన కారు

**ప్రజాభూమి ప్రతినిధి,సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కారు అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈవిషాదకర సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అప్పనపల్లి శివారులో అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. దుబ్బాక మండలంలోని బలవంతాపూర్ గ్రామానికి చెందిన దండుగుల రాజు (30), అతని భార్య భాగ్య (25), కుమారుడు నిహన్స్ (4), కుమార్తె శాన్విక (2)తో కలిసి సిద్దిపేట నుంచి తమ స్వగ్రామానికి కారులో వస్తుండగా బుధవారం అర్ధరాత్రి సమయంలో అదుపుతప్పి బావిలో పడిపోయారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది జేసీబీ సహాయంతో బావిలో నుంచి కారును, నలుగురి మృతదేహాలను వెలికితీశారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం చెందడంతో బలవంతాపూర్, అప్పనపల్లి గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

శుక్రవారం, ఆగష్టు 21, 2026



# ఒత్తిడిని జయించి.. విధుల్లో రాణిద్దాం

**- ప్రశాంత మనసుతోనే మెరుగైన పనితీరు**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**
**- విజయవంతంగా స్ట్రెస్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వివిధ సేవలు అందించే ఉద్యోగులు మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని.. ఉద్యోగుల్లో ఒత్తిడి తగ్గించి, సానుకూల పని వాతావరణాన్ని పెంపొందించేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గురువారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ




మందిరంలో ఆకర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్ణ వార్డు కార్యాలయాలతో పాటు పీజీఆర్ఎస్ విభాగానికి చెందిన 50 మంది ఉద్యోగులకు ఒత్తిడి నిర్వహణపై అవగాహన కార్యక్రమం జరిగింది. సైకాలజిస్టు నందూరి వెంకట సుబ్బారావు రోజువారీ వృత్తి జీవితంలో ఒత్తిడి నిర్వహణకు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పని ఒత్తిడిని గుర్తించడం, దాన్ని నియంత్రించుకోవడం, సానుకూల ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవడం, సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించుకోవడం వంటి అంశాలు చాలా ముఖ్యమైనవన్నారు. ఉద్యోగులు తమ రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని ఆహ్లాదకరమైన కార్యక్రమాలకు యోగా, ధ్యానం వంటి వాటికి కేటాయించడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని, అదేవిధంగా పని ప్రదేశంలో పరస్పర సహకారం, స్నేహపూర్వక వాతావరణం, సానుకూల దృక్పథం ఉద్యోగుల పనితీరును మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు. ఉద్యోగుల మానసిక ఆరోగ్యాన్ని దృఢపరిచేందుకు జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిలో ఆకర్ష ఫౌండేషన్ కృషి, భాగస్వామ్యం అభినందనీయమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో సైకాలజిస్టు డా. టీఎస్ రావు, కార్యక్రమం నోడల్ అధికారి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## ఎన్టీఆర్ వైద్య సేవల్లో అవకతవకలకు పాల్పడితే

# కఠిన చర్యలు

**90 కేసులపై విచారణ..ఐదు ఆసుపత్రులపై ఆరోపణలు నిర్ధారణ**
**ఐదు ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులకు అపరాధ రుసుము విధింపు**
**పేదలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించాలి:జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఎన్టీఆర్ వైద్య సేవల పథకం కింద పేదలకు అందుతున్న ఉచిత వైద్య సేవల్లో అవకతవకలు, నిర్లక్ష్యం, అక్రమ వసూళ్లకు పాల్పడే నెట్‌వర్క్ ఆసుపత్రులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ హెచ్చరించారు.జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన ఎన్టీఆర్ వైద్య సేవల సమీక్షా సమావేశంలో పథకానికి సంబంధించి అందిన 90 ఆరోపణ కేసులను సంబంధిత ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రుల ప్రతినిధుల సమక్షంలో విచారించారు. విచారణలో ఐదు ఆసుపత్రులకు సంబంధించిన ఆరోపణలు వాస్తవమని నిర్ధారణ కావడంతో, వాటి యాజమాన్యాలకు అపరాధ రుసుము విధించారు. అపరాధ రుసుము విధించిన ఆసుపత్రుల్లో ఇబ్రహీం పట్నం నిమ్రా హాస్పిటల్, తిరువూరు శ్రీ భవాని హాస్పిటల్, తిరువూరు శ్రీ వైష్ణవి హాస్పిటల్, విజయవాడ ఎం.వి.ఎస్. యాక్సిడెంట్ హాస్పిటల్, విజయవాడ స్మైల్ హాస్పిటల్ ఉన్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ, పేదల ఆరోగ్య రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా అనేక వ్యాధులకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు.

పథకం పరిధిలో ఉచితంగా అందించాల్సిన సేవలకు రోగుల నుంచి డబ్బులు వసూలు చేయడం, అదనపు ఖర్చులకు గురిచేయడం, వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించడం హేయమైన చర్యలని పేర్కొన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవల పథకం లక్ష్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించే నెట్‌వర్క్ ఆసుపత్రులపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని, ఆరోపణలు, ఫిర్యాదులపై నిరంతరం విచారణ జరిపి తప్పులు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులు పేద రోగుల పట్ల మానవతా దృక్పథంతో, గౌరవప్రదంగా, నాణ్యమైన మరియు పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. పేద కుటుంబాలు అనారోగ్యం కారణంగా ఆర్థికంగా చితికిపోకుండా అండగా నిలవడమే ఎన్టీఆర్ వైద్య సేవల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ సమావేశంలో ఎన్టీఆర్ వైద్య సేవల జిల్లా కోఆర్డినేటర్ డా. జె. సుమన్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రఘునందన్, డీఎం అండ్ హెచ్ఓ డా. శ్రవణ్ బాబు, డీసీహెచ్ఎస్ ఓ. మాధవి దేవి, ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రుల ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, చికిత్స పొందిన రోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జే ఆర్ సి-విశ్వభారతి డిగ్రీ కాలేజీ మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

**300 మంది యువత హాజరు.. 185 మందికి జాబ్ ఆఫర్ లెటర్లు**

జగ్గయ్యపేట, ప్రజాభూమి
జగ్గయ్యపేట లాంటి చిన్న పట్టణాల్లో సైతం నైపుణ్యం కలిగిన యువత పెద్ద సంఖ్యలో ఉండటం అభినందనీయమని కోడఎక్స్ సీఈవో వినయ్ ,ప్లేస్మెంట్ డైరెక్టర్ సంతోష్ లు అన్నారు. జగ్గయ్యపేటలో నిర్వహించిన మెగా జాబ్ మేళా–2026కు యువత నుంచి విశేష స్పందన లభించింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది ఇంజినీరింగ్, డిగ్రీ గ్రాడ్యుయేట్లు హాజరయ్యారు. సుమారు 15 ప్రతిష్ఠాత్మక కంపెనీలకు చెందిన హెచ్ఆర్ ప్రతినిధులు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. వివిధ కంపెనీల హెచ్ ఆర్లు అభ్యర్థుల విద్యార్హతలు, కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక నైపుణ్యాలు, ఇంటర్వ్యూ పనితీరు ఆధారంగా పలు దశల్లో నియామక ప్రక్రియ నిర్వహించారు. ఈ ప్రక్రియ అనంతరం 185 మంది అభ్యర్థులకు జాబ్ ఆఫర్ లెటర్లు అందజేశారు. కోడెనక్స సీఈవో వినయ్, ప్లేస్‌మెంట్స్ డైరెక్టర్ సంతోష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "జగ్గయ్యపేట వంటి చిన్న పట్టణంలో ఇంతమంది యువత హాజరు కావడం, వారిలో మంచి నైపుణ్యాలు ఉండటం అభినందనీయం. సరైన అవకాశాలు, మార్గదర్శకత్వం లభిస్తే చిన్న పట్టణాల యువత కూడా ప్రముఖ కంపెనీల్లో రాణించగలరు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు పెనుగొండ వెంకట రాజీవ్, రంగాపురం నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ కే ఎస్ రమేష్, వైస్ ప్రిన్సిపాల్స్/డైరెక్టర్లు జల్లా తిరుపతి రావు, వివిఎల్ నారాయణరావు, లైఫ్ స్కిల్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ టి వెంకటేశ్వర రాజు తదితరులు పాల్గొన్నారు.ఒకే వేదికపై 15 కంపెనీలు.. 300 మంది యువత.. 185 జాబ్ ఆఫర్లు — జగ్గయ్యపేటలో నిర్వహించిన మెగా జాబ్ మేళా యువతకు ఉద్యోగ ఆవకాశాల దిశగా నూతన ఆశలను చిగురింప చేసింది.







# తాగునీటి సమస్యపై వైఎస్సార్సీపీ నిరసనాగ్రహం

**కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి స్పందించకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం పాతపాటి పండు, గడిదేశి డేవిడ్ రాజు, బాలయేసు హెచ్చరిక నేడు పెదపట్నంలో**



**వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పేర్ని కిట్టు పర్యటన**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
పెదపట్నం గ్రామ పంచాయతీలో తీవ్రమైన తాగునీటి ఎద్దడి నెలకొన్నా కూటమి ప్రభుత్వ నాయకులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని వైఎస్సార్ సీపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సచివాలయానికి వచ్చిన మహిళల పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు దురుసుగా ప్రవర్తించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్సార్సీపీ నార్త్ మండల రైతు అధ్యక్షుడు గడిదేశి డేవిడ్ రాజు మాటలాడుతూ, గ్రామంలో ప్రజలు నీటి కోసం తీవ్ర అవస్థలు పడుతుంటే అధికార పార్టీ ప్రతినిధులు కనీసం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే నీటి సమస్యను పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకుడు గడిదేశి బాలయేసు మాట్లాడుతూ, తాగునీటి ఎద్దడికి తక్షణ పరిష్కారం చూపకపోతే వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) నాయకత్వంలో జిల్లా కలెక్టర్ ని కలిసి ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

మరో నాయకుడు పాతపాటి పండు మాట్లాడుతూ, గ్రామ సమస్యలపై నిరంతరం పోరాడే వైఎస్సార్ సీపీని గెలిపించుకోకపోవడం వల్లనే నేడు గ్రామానికి ఈ దుస్థితి వచ్చిందన్నారు. తక్షణమే పంచాయతీ పరిధిలో నీటి సరఫ రాను పునరుద్ధరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని డిమాండ్ చేశారు.నేడు పేర్ని కిట్టు రాకగ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధితులకు అండగా నిలిచేందుకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) శుక్రవారం ఉదయం 9 గంటలకు పెదపట్నం గ్రామానికి రానున్నారని నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## మురుగు నీటిలో మాచవరం దాసరి వారి వీధి..

**డ్రైనేజీ వ్యవస్థ లేక అవస్థలు పడుతున్న కాలనీ వాసులు**
**దుర్వాసన, దోమలు, పందులతో నరకయాతన**





**వృద్ధులు, చిన్నారుల పరిస్థితి దయనీయం..**

**వెంటనే డ్రైనేజీ ఏర్పాటు చేయాలని వేడుకోలు**

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి
ఒకప్పుడు అక్కడక్కడా ఇళ్లు మాత్రమే కనిపించేవి... ఇప్పుడు కాలనీగా మారింది. జనాభా పెరిగింది.. ఇళ్లు పెరిగాయి.. కానీ ప్రజలకు అత్యవసరమైన డ్రైనేజీ వ్యవస్థ మాత్రం ఏర్పడలేదు. దీంతో మచిలీపట్నంలోని మాచవరం దాసరి వారి వీధి ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగునీటిని రోడ్లపైకి, లేదంటే పక్క స్థలాల్లోకి వదలాల్సిన దుస్థితి నెలకొంది. ఫలితంగా వీధుల్లో మురుగునీరు నిలిచిపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. మురుగునీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. మరోవైపు పందుల సంచారం కూడా ఎక్కువైందని వాపోతున్నారు.ఇది కేవలం పారిశుద్ధ్య సమస్య కాదు.. ప్రజల జీవన ప్రమాణాలకు సంబంధించిన సమస్య. వయసు పైబడిన వృద్ధులు, చంటిపిల్లలు ఉన్న కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. మురుగునీరు, దోమలు, దుర్వాసన మధ్య జీవించాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ పెరిగింది.. ప్రజలు పెరిగారు.. సమస్య పెరిగింది.. కానీ డ్రైనేజీ మాత్రం రాలేదు. ఎన్నిసార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మాచవరం దాసరి వారి వీధిలో పూర్తిస్థాయి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ప్రజల ప్రశ్న ఒక్కటే...కాలనీగా అభివృద్ధి చెందిన ఈ ప్రాంతానికి డ్రైనేజీ సౌకర్యం ఎప్పుడు వస్తుంది?"

## దోమల నిర్మూలనతోనే వ్యాధి రహిత సమాజం సాధ్యం

**ఆగస్టు 20 ప్రపంచ దోమల దినోత్సవం వేడుకలు**
**జిల్లా మలేరియా అధికారిణి ఎ. జ్ఞానశ్రీ**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశానుసారం జిల్లా మలేరియా కార్యాలయంలో 'ప్రపంచ దోమల దినోత్సవాన్ని' గురువారం ఘనంగా నిర్వహించారు.1897 ఆగస్టు 20న సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త ఆనోఫిలిస్ ఆడ దోమల ద్వారానే మలేరియా వ్యాప్తి చెందుతుందని తొలిసారిగా గుర్తించారు. ఆ చారిత్రాత్మక పరిశోధనకు గుర్తుగా ప్రతి ఏటా ఈ రోజున 'ప్రపంచ దోమల దినోత్సవం' జరుపుకుంటున్నామని జిల్లా మలేరియా అధికారిణి (DMO) ఎ. జ్ఞానశ్రీ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి భయంకరమైన దోమల వల్ల వచ్చే వ్యాధులను నియంత్రించాలంటే దోమల ఉత్పత్తిని అరికట్టడమే ఏకైక మార్గం.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.వైద్య ఆరోగ్యశాఖ సూచనలు పాటిస్తూ దోమల నిర్మూలనలో ప్రజలంతా భాగస్వాములు కావాలి.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రోషన్ ఖాన్, ఎపిడమిక్ సెల్ యూనిట్ ఆఫీసర్ రాఘవులు, వెంకటేశ్వరరావు, సత్యం, సుమన్, సుధాకర్ మరియు జిల్లా మలేరియా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.







# క్యాన్సర్ బాధిత కుటుంబానికి "స్ఫూర్తి ఫౌండేషన్ "చేయూత

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
పెరిగిపోతున్న క్యాన్సర్ రోగుల సంఖ్యను బట్టి వారిని ఆదుకోవడానికి రాష్ట్రంలో ప్రత్యేక ఉచిత క్యాన్సర్ నివారణ ఆస్పత్రులను ఏర్పాటు చేయాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మచిలీపట్నం డ్రైవర్స్ కాలనీలో దీర్ఘ కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నా నిరుపేద కుటుంబానికి గురువారం స్ఫూర్తి ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతున్న బాలాజీ మాట్లాడుతూ క్యారీ కవర్ల నివారణ పర్యావరణ పరిరక్షణ చేయడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని క్యాన్సర్ మహమ్మారిని తరిమికొట్టాలని బాలాజీ అన్నారు. 40 సంవత్సరాలు దాటిన మహిళలు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గూడూరు మండలం మల్లవోలు గ్రామానికి చెందిన క్యాన్సర్ బాధితుడు తలారి రామకృష్ణ(35) వారి కుటుంబానికి మచిలీపట్నం డ్రైవర్స్ కాలనీలో మానవతా దృక్పథంతో చేయూత అందించారు. గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో తీవ్ర అనారోగ్యానికి గురైన తలారి రామకృష్ణ మంచానికే పరిమితమయ్యారు. దాదాపు రెండేళ్లుగా ఉపాధి కోల్పోవడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దయనీయంగా మారింది. ఆయన సతీమణి పలు ఇళ్లలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించడంతో పాటు, తమ ఇద్దరు కుమార్తెల విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ కుటుంబ పరిస్థితిని ప్రత్యక్షంగా తెలుసుకున్న స్ఫూర్తి ఫౌండేషన్ కమిటీ సభ్యులు, వారికి అవసరమైన సహాయం అందించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా వానపల్లి నాగరాజు, మాధవీలత కుటుంబం సహకారంతో రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను బాధిత కుటుంబానికి అందించారు. అదేవిధంగా, మచిలీపట్నం ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలా జీ రూ.3,000/- ఆర్థిక సహాయం అందించారు. మల్లవోలు గ్రామానికి చెందిన తలారి రామకృష్ణ స్నేహితులు, గ్రామస్తులు కలిసి రూ.11,000/- ఆర్థిక సహాయం అందించారు.ఈ విధంగా బాధిత కుటుంబానికి మొత్తం రూ.14,000/- ఆర్థిక సహాయంతో పాటు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించడం జరిగింది.ఈ సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం, అవసరమైన వారికి తోడ్పాటు అందించడం తమ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన దాతలు, గ్రామస్తులు, స్నేహితులకు స్ఫూర్తి ఫౌండేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపి నాగబాబు అర్చపల్లి సొసైటీ మాజీ సీఈవో మల్లంపల్లి వీర వెంకట రామాంజనేయులు బాబు తదితరులు పాల్గొన్నారు.

# రేర్ ఎర్త్ మినరల్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మంత్రి కొల్లు రవీంద్రకు ప్రతిపాదనలు అందించిన ఏయూ నిపుణుల బృందం

**ఈవీ, విమాన రంగాలకు అవసరమైన పర్మినెంట్ మేగ్నెట్స్ స్థానికంగానే తయారీకి ప్రణాళిక**
**యూనివర్సిటీల్లో ప్రత్యేక కోర్సుల ప్రవేశపెట్టేందుకు ప్రతిపాదన**

ప్రజాభూమి/బ్యూరో కృష్ణాజిల్లా
ఆంధ్రప్రదేశ్‌ను దేశ మైనింగ్ రంగంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు, అత్యంత విలువైన 'రేర్ ఎర్త్ మినరల్స్' (అరుదైన ఖనిజాలు) నిక్షేపాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.సచివాలయంలోని మంత్రి చాంబర్లో అటామిక్ ఎనర్జీ మాజీ శాస్త్రవేత్త ఆచార్య యుగంధర్ రావు నేతృత్వంలోని సైన్స్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ డాక్టర్ హెచ్. పురుషోత్తం, ప్రొఫెసర్ వేణుబాబుల నిపుణుల బృందం మంత్రిని కలిసింది. రాష్ట్రంలో రేర్ ఎర్త్ మినరల్స్ వినియోగం, పరిశోధనలపై సమగ్ర ప్రతిపాదనలను వారు అందించారు.
ప్రతిపాదనల్లోని ప్రధాన అంశాలు..
తీరప్రాంతంలో అపార నిక్షేపాలు: ఏపీ సముద్ర తీర ప్రాంతంలో, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో ఇల్లిమనైట్, రూటాయిల్, జిర్కాన్, గార్నెట్, సిలిమినైట్, మోనజైట్ వంటి సూపర్ మెటల్ మినరల్స్ అపారంగా ఉన్నాయి.
భవిష్యత్తు అవసరాలకు సూపర్ మెటల్స్: విమానాలు, ఈవీ (ఈ-వాహనాలు), రక్షణ రంగానికి అవసరమైన అధునాతన పరికరాలు, పర్మినెంట్ మేగ్నెట్స్ తయారీలో ఈ ఖనిజాలు అత్యంత కీలకం.
ప్రైవేట్ పెట్టుబడుల ప్రాధాన్యం: ఈ వనరుల వెలికితీత సాంకేతికంగా సవాలుతో కూడుకున్నది కాబట్టి ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ భాగస్వామ్యం, అధునాతన ప్రాసెసింగ్ టెక్నాలజీ అవసరం. చైనా, జపాన్, ఆస్ట్రేలియా తరహాలో ఇక్కడ సాంకేతికతను అభివృద్ధి చేయాలి.
ప్రత్యేక కోర్సులు - ఉపాధి అవకాశాలు: విద్యార్థులకు భవిష్యత్తులో విస్తృత అవకాశాలు కల్పించేందుకు రేర్ ఎర్త్ మినరల్స్, పర్మినెంట్ మేగ్నెట్స్ అంశాలపై ఏపీలోని విశ్వవిద్యాలయాల్లో ప్రత్యేక కోర్సులు ప్రారంభించాలి.
కేంద్ర సహాయం: 'నేషనల్ క్రిటికల్ మినరల్ పాలసీ 2026' ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న తోడ్పాటును రాష్ట్రం అందిపుచ్చుకోవాలి.ప్రభుత్వ స్పందన:ఏపీలోని మినరల్స్ ఆధారంగా రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని పెంచడంతో పాటు, పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యమిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు."రాష్ట్రంలో లభ్యమయ్యే ఈ అరుదైన ఖనిజాల వినియోగంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. యూనివర్సిటీల్లో ప్రత్యేక కోర్సుల ప్రవేశంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం తీసుకుంటాం. త్వరలోనే ఐఆర్ఈఎల్ (IREL) కేంద్రాన్ని కూడా పరిశీలిస్తాం అని కొల్లు రవీంద్ర అన్నారు.



# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం 21 ఆగస్టు 2026


## తూర్పు కాపు రిజర్వేషన్ సమస్య పరిష్కారానికి మంత్రి లోకేష్‌కు వినతి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

తూర్పు కాపు రిజర్వేషన్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరారు.అమరావతిలోని సచివాలయంలో గురువారం మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రెడ్డి అప్పలనాయుడు తూర్పు కాపు రిజర్వేషన్ సమస్యపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తూర్పు కాపు సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, వారి అభ్యర్థనలపై మంత్రితో సవివరంగా చర్చించారు.తూర్పు కాపు వర్గం సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు రెడ్డి అప్పలనాయుడు తెలిపారు.

## ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా అధికారి యంత్రాంగం



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ముసునూరు మండలం కాట్రేనిపాడు గ్రామంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ 24వ తేదీ నాడు పర్యటన ఏర్పాట్లపై అధికారుల కాట్రేనిపాడు గ్రామం, ముసునూరు మండలం, క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన భద్రత ఏర్పాట్లు దృష్ట్యా పోలీస్ ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమయింది. ఇందులో భాగంగా జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికార యంత్రాంగం కాట్రేనిపాడు గ్రామంలోని ఉప రాష్ట్రపతి పర్యటన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పర్యటనలో పాల్గొనే అధికారులకు సిబ్బందికి విధులు కేటాయించి, భద్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ మళ్లింపు తదితర అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏలూరు రేంజ్ ఐ.జి. జి.వి.జి. అశోక్ కుమార్, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రీ సెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఏ జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, అదనపు ఎస్పీ అడ్మిన్ వై. ప్రసాదరావు, ఏ.ఆర్. అదనపు ఎస్పీ జి.మునిరాజా, నూజివీడు డి.ఎస్.పి. కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ నూజివీడు సబ్ కలెక్టర్, ఎస్. బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


## మద్ది క్షేత్రంలో.... దేవాదాయ కమిషనర్



ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి

శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని ఆలయ పరిశుభ్రత భక్తులకు అందుతున్న సదుపాయాలు ఆలయానికి వచ్చే భక్తుల ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టిన ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా వైసీపీ శ్రీ పార్టీ ఉపాధ్యక్షురాలు జగ్గవరపు జానకి రెడ్డి మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర సంతాపం




ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి

ఏలూరు జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు జగ్గవరపు. జానకిరెడ్డి మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి. శ్రీనివాసరెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. జానకిరెడ్డి మృతి విషయం తెలుసుకొన మంత్రి పొంగులేటి. శ్రీనివాసరెడ్డి వారి కుటుంబ సభ్యులన పరామర్శించారు.జానకిరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి..కుటుంబసభ్యులతో మాట్లాడి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారితో పాటు చింతలపూడి నియోజకవర్గం వైస్సార్సీపీ పార్టీ ఇన్చార్జ్ కంభం. విజయరాజు మరియు వైస్సార్సీపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా రాజనాల రామ్మోహన్ రావు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధికి కృషి చేశారని, స్థానిక సంస్థల్లో మహిళలు, బీసీలకు రిజర్వేషన్లు కల్పించారని, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, సుమారు 100 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు.

## దోమ కాటును అరికడదాం దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారిద్దాం!

### దోమల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

వేలేరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు ప్రవీణ్ ఆషాజ్యోతి అధ్యర్యంలో భూదేవిపేట కె.జి.బి.వి. స్కూల్ నందు ప్రపంచం దోమల దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కుక్కునూర్ సబ్ యూనిట్ అధికారి ఏ. నాగమలేశ్వరరావు మాట్లాడుతూ, చిన్నదే దోమ కానీ దాని కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, జపనీస్ ఎన్‌సెఫలైటిస్, లింఫాటిక్ ఫైలేరియాసిస్ వంటి తీవ్రమైన వ్యాధులు వ్యాప్తి చెందవచ్చు. అందుకే దోమల నియంత్రణ కేవలం ఆరోగ్య శాఖ బాధ్యత కాదని ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడు, ప్రతి గ్రామం, ప్రతి పట్టణం బాధ్యతగా తీసుకోవాలన్నారు.జ్వరం వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయవద్దు.వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలన్నారు.

**దోమలు ఎక్కడ పెరుగుతాయి?**

పారేసిన టైర్లు, కొబ్బరి చిప్పలు, పూల కుండీలు, పాత డబ్బాలు, నీటి తొట్టెలు, ఓపెన్ కంటైనర్లు, నిర్మాణ ప్రదేశాల్లో నిలిచిన నీరు వంటి చిన్నచిన్న నీటి నిల్వలు దోమల పెరుగుదలకు అనుకూలంగా ఉంటాయి అని వివరిస్తూ,స్కూల్ పిల్లలుతో ప్రపంచ దోమల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ



కార్యక్రమం లో ఉపాధ్యాయులు కరకం. కమలం, విజయలక్ష్మి, మడకం. శారద, బంధం. సీతదేవి,హెల్త్ అసిస్టెంట్, ఎస్. శ్రీరాములు దొర, ఎమ్.ఎల్.ఎహ్.పి,టి. సుధారాణి, ఏ.ఎన్.ఎమ్, ఎస్. మంగవేణి, ఆశ సీతామహాలక్ష్మీ పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్‌కు ప్రజలు సహకారం అందించాలి

### సీఐ బాల సురేష్ బాబు.

ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, అసాధారణ కార్యకలాపాలను అరికట్టడానికి సీసీ కెమెరాల నిఘా ఎంతగానో దోహదపడుతుందని సీఐ తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈ ఏర్పాట్లు ప్రజల సహకారంతో చేయటం జరిగిందన్నారు.సీసీ కెమెరాల ప్రారంభోత్సవం అనంతరం గ్రామస్థులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, సోషల్ మీడియా వాడకంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న సైబర్ మోసాలు మరియు దానివల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు



వివరంగా వివరించారు. అత్యవసర సేవలు సైబర్ బాధితుల సహాయార్థం డయల్ 112 అత్యవసర సహాయం పొందాలన్నారు.1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్. నెంబర్ల వినియోగంపై అవగాహన కల్పించారు. పిల్లల రక్షణ కోసం 1098 చైల్డ్ లైన్ మరియు ఇతర అత్యవసర నెంబర్ల గురించి ప్రజలకు, విద్యార్థులకు తెలిపారు. మాదక ద్రవ్యాలను నివారణ కొరకు 1072 వంటి టోల్ ఫ్రీ సేవలపై



కూడా అవగాహన కల్పించారు. గ్రామస్థులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా సైబర్ మోసాలు గమనించినా వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరుతూ, పోలీసులకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నవీన్ కుమార్ పోలీస్ సిబ్బంది పుర ప్రముఖులు, యువత విద్యార్థులు తదితరులంతా ఉన్నారు.

## పోలీస్ నిఘానేత్రంలో వేలేరుపాడు.

### దాతల సహాయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన పోలీస్.

### ప్రజాభూమి వార్తకు స్పందన.

ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

ప్రతి రాత్రి దొంగల భయంతో అల్లాడుతున్న మండల కేంద్రమైన వేలేరుపాడు ప్రధాన కూడళ్లలో గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. గత కొన్ని రోజులుగా మండలంలోని పలు గ్రామాలలోకి నెంబర్లు లేని వాహనాలతో కొందరు వ్యక్తులు రావడం అనుమానస్పదంగా వ్యవహరించటం విధితమే! దీనితో యువత గ్రామాలలో రాత్రి సమయాల్లో కర్రలతో గస్తీ కాస్తుండటం జరిగింది.ఈ విషయంపై ఇటీవల "వేలేరుపాడులో ఏమి జరుగుతుంది" దొంగల భయంతో అల్లాడుతున్న ప్రజలు, అనే శీర్షికన ప్రజా భూమి పత్రికలో వెలువడిన వార్తకు స్పందించిన అధికారులు దాతల సహాయంతో( నిఘా నేత్రాలు) సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇకపై రాత్రి సమయాల్లో ఏ వాహనాలు వచ్చినా ఇట్టే కనిపెట్టే ఛాన్స్ పోలీస్ యంత్రాంగం వద్ద ఉంటుంది. దీనితో వచ్చేది దొంగలా? స్మగ్లర్‌లా? ఎవరినైనా ఇట్టే గుర్తించి శాఖా పరమైన చర్యలు తీసుకో గల అవకాశం ఉంటుంది.

## రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ

### ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు లివిన్ క్రిస్టియన్



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 83వ జయంతి సందర్భంగా ఏలూరు సిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బురదగుంట లెవిన్ క్రిస్టియన్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.రాజీవ్ గాంధీ సేవా స్ఫూర్తితో అవసరంలో ఉన్న ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యత అని యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కప్పల చిన్నబాబు, వుట్టల సునీల్, ఇసాపురి కిరణ్, బురదగుంట హేమంత్ పాల్గొన్నారు.

## ప్రపంచ దోమల నివారణ దినోత్సవం ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

లంకల కోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎం నవ్య జీవన్ ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ మాట్లాడుతూ 1897వ సంవత్సరంలో సర్ రోనాల్డ్ రాస్ శాస్త్రవేత్త ఆడ ఎనాఫిలిస్ దోమ ద్వారా మలేరియా వ్యాధి సంక్రమిస్తుందని కనుగొన్నాడు. ఆ రోజునే దోమల దినోత్సవంగా ప్రకటించడం జరిగింది. అలాగే ఈడీస్ దోమ ద్వారా డెంగ్యూ. చికెన్ గన్యా వ్యాధులు. క్యూలెక్స్ దోమ ద్వారా బోధవ్యాధి. మెదడు వాపు వ్యాధివస్తాయని తెలిపారు.మలేరియా కారకం: ఇది ఆడ అనాఫిలిస్) దోమ కుట్టడం వల్ల వ్యాపిస్తుంది. ఇది ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వల్ల వస్తుంది.ప్రధాన లక్షణాలు: చలి, వణుకుతో కూడిన తీవ్రమైన జ్వరం రావడం, ఒక క్రమ పద్ధతిలో జ్వరం తగ్గి మళ్లీ రావడం, విపరీతమైన చెమటలు పట్టడం



మరియు ఒంటి నొప్పులు.2. డెంగ్యూ జ్వరం ఇది ఏడిస్ ఈజిప్టి అనే దోమ ద్వారా వ్యాపిస్తుంది. ఈ దోమలు సాధారణంగా పగటిపూట మాత్రమే కుడతాయి.ప్రధాన లక్షణాలు: ఆకస్మికంగా తీవ్రమైన జ్వరం, కళ్ల వెనుక భాగంలో విపరీతమైన నొప్పి, కండరాలు మరియు కీళ్ల నొప్పులు.3. చికున్‌గున్యా డెంగ్యూను వ్యాప్తి చేసే ఏడిస్ దోమల వల్లే చికున్‌గున్యా వైరస్ కూడా సంక్రమిస్తుంది.4. క్యూలెక్స్ దోమ ద్వారా మెదడు వాపుజ్వరం.బోదకాలు వ్యాధి వస్తాయని వీటి లక్షణాలు కనిపించిన ఎడల వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించి పరీక్షలు చేయించుకుని మందులు సక్రమంగా వాడాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నవ్య జీవన్. డాక్టర్ దినేష్. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పి హెచ్ ఎన్ పి ఎలిజిబెత్ సూపర్వైజర్లు గంగ భవాని. ఎస్కే అమలేశ్వర రావు. ఉదయ్ చందర్. లక్ష్మీనారాయణ. కే సత్తిబాబు. ఎల్ టి రమణ. సిహెచ్ ప్రసాద్. స్టాఫ్ నర్స్ ముత్యవల్లి ఎం.ఎల్ హెచ్పి లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దోమలతో జాగ్రత్త.. వ్యాధులకు దూరంగా ఉండండి!

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

దోమల కాటు ద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఫైలేరియా, జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వంటి పలు ప్రమాదకర వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. దోమల నివారణపై నిర్లక్ష్యం చేస్తే వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యులు, సమాజ ఆరోగ్యంపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ఆగిరిపల్లి, సగ్గూరు, ఈదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో డాక్టర్ టీనా, డాక్టర్ మహిత, డాక్టర్ జ్ఞాన సందీప్, డాక్టర్ నరేంద్ర కృష్ణ, డాక్టర్ సంధ్యా ప్రియా నేతృత్వంలో దోమల నివారణపై అవగాహన కార్యక్రమం, ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ దోమల వృద్ధికి ప్రధాన కారణమైన నిల్వ నీటిని ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో ఎక్కడా ఉండనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి ముందు మురుగునీరు నిల్వ ఉండకుండా చూడటంతో పాటు నీటి తొట్టెలు, పాత టైర్లు,



కొబ్బరి చిప్పలు, పూల కుండీలు తదితర వాటిలో నీరు నిల్వ కాకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. అవసరమైన చోట మురుగునీటిపై దోమల నివారణకు తగిన ద్రావణాలను పిచికారీ చేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటిస్తూ ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, తీవ్రమైన నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రజలకు దోమల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు,ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, వెల్నెస్ లు, హాస్పటల్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రేచర్ల నుండి తీగలంచ వెళ్లే రోడ్డును అభివృద్ధి చేయాలి

### భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రేచర్ల గ్రామ శాఖ డిమాండ్.

ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి

చింతలపూడిఈరోజు రేచర్ల గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం సమర్పించారు రేచర్ల నుండి తీగలంచ వెళ్లే రోడ్డు అన్ని గుంతలతో ఉందని ఈ రోడ్డు కూడానే రైతులు వ్యవసాయ పొలంలోకి వెళ్లడానికి అదేవిధంగా జంగారెడ్డిగూడెం టి నరసాపురం ప్రయాణానికి దగ్గర మార్గం అని ఈ రోడ్డు అభివృద్ధి చేస్తే ఈ మార్గంలో బస్సు తిప్పడానికి కూడా అణువుగా ఉంటుందని సిపిఐ నాయకులు విజ్ఞప్తి చేశారు వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి దొంత కృష్ణ మండల కమిటీ సభ్యులు కంచర్ల గురవయ్య శాఖ కార్యదర్శి ఇస్తరాకులు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అకాల మరణం చెందిన సాయి కుటుంబాన్ని పరామర్శించిన చింతలపూడి కూటమి నాయుకులు.



ప్రజాభూమి ప్రతినిధి-చింతలపూడి

ఏలూరు జిల్లా లింగపాలెం మండలం మఠంగూడెం గ్రామంలో అకాల మరణం చెందిన టిడిపి పార్టీ సీనియర్ నాయకులు గంట సాయి కృష్ణ, కుటుంబాన్ని పరామర్శించిన ఏలూరు జిల్లా టిడిపి పార్టీ వైస్ ప్రెసిడెంట్ జగ్గవరపు ముత్తారెడ్డి, మఠంగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు తూంపాటి కిషోర్, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు అన్నప్పనేని వెంకన్న బాబు, ఇసుక శ్రీను, చినబాబు, సోంబాబు, జాస్తి శ్రీను,రాయంకుల సిటీ, తదితర నాయకులు పాల్గొని గంటా సాయి కృష్ణ ఫొటో కి నివాళులర్పించారు.

## కవల పిల్లలకు మెరుగైన వైద్యచికిత్సలు

### రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు నియోజకవర్గం అన్నవరం గ్రామానికి చెందిన మందపాటి గోపి నాగరాజు ట్విన్ బేబీస్ మెరుగైన వైద్యచికిత్సలు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ 8,77,339 లు రెండు ఎల్ వో సీ చెక్కులను విజయవాడ- తాడిగడపలో మంత్రి స్వగృహంలో బుధవారం రాత్రి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అందజేసి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఆపద, అత్యవసర సమయంలో ప్రవేటు వైద్యసేవలు పొందినను పెద్ద మనసుతో ముఖ్యమంత్రి చంద్రబాబు వెనువెంటనే స్పందించి కవల పిల్లలు మెరుగైన వైద్యం నిమిత్తం రూ 8,77,339 లు మంజూరు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు కారణంగా వైద్యచికిత్సకు ఇబ్బంది పడుతున్న కవల పిల్లలకు ప్రభుత్వం అండగా నిలిచిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూటమి ప్రభుత్వం మానవత్వంతో స్పందించి, డబ్బులు మంజూరు చెయ్యడం నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అన్నారు. నిరుపేద, మధ్యతరగతికుటుంబాలకు ఆరోగ్య పరిరక్షణలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక సహాయ, సహకారాలు అందిస్తుందని తెలిపారు.

# ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

శుక్రవారం 21 ఆగస్టు 2026


# మంచి ప్రభుత్వానికి రెండేళ్ల ఇంటింటి ప్రచారంలో ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం

## సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు నడిపిస్తున్న సీఎం చంద్రబాబు.

ప్రజాభూమి ప్రతినిధి – వేలేరుపాడు.



కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్ల అయిన సందర్భంగా ఇంటింటి ప్రచారంలో భాగంగా గురువారం వేలేరుపాడు మండల కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొరగం శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రజలను కలుసుకొని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం–2, ఎన్టీఆర్ భరోసా, సూపర్ సిక్స్ తదితర పథకాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్, మాజీ జెడ్పిటిసి శాఖమూరి సంజీవులు, కరటూరి రాధాకృష్ణ ఛాపర్ల శ్రీను, అమరవరపు వెంకన్న, నూపా శ్రీరాములు, బడి గంట్ల గంగాధర్, అనిల్, కుక్కునూరు రాంబాబు, సత్తిబాబు, బొల్లిన వెంకటేశ్వరరావు (బాబ్జి), భేతి శ్రీను,పెంటారావు, కురుమేళ్ళ కృష్ణ, సీతారాములు, కుంజ విజయ్, సరీయం రాజులు, బీరం అంజి, డాక్టర్ సలీం రాంబాబు, సంతు, రాధాకృష్ణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి సీఐటీయూ ప్రచార బృందం



ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

నెక్కలం గొల్లగూడెంలోని కుశలవ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లో ఈ నెల 31న జరగనున్న యూనియన్ ఎన్నికల నేపథ్యంలో సీఐటీయూ బృందం ఆగిరిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించింది. కార్మికుల ఇళ్లకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నాలుగు కార్మిక చట్టాలతో కార్మికులకు కలిగే నష్టాలను వివరించింది. రాబోయే యూనియన్ ఎన్నికల్లో సీఐటీయూకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కార్మికులను కోరింది.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, కుశలవ గౌరవ అధ్యక్షులు డి.ఎన్.వి.డి. ప్రసాద్, జిల్లా సీఐటీయూ కార్యవర్గ సభ్యులు జి. రాజు, ఆగిరిపల్లి మండల కన్వీనర్ ఆర్. చంటి, మండల కమిటీ సభ్యులు ముత్యాల నరేష్, జె. శామ్యూల్, కె. రామకృష్ణ, కుశలవ యూనియన్ అధ్యక్షులు ఎం. అయ్యప్ప, ప్రధాన కార్యదర్శి బి.ఎన్.ఎస్. శ్రీనివాస్, ఎం. వెంకటేశ్వరరావు, ఎం. కోటేశ్వరరావు, బి. సాంబశివరావు, ఆర్. శ్రీనివాస్, బి. శ్రీను, ఏగ రామబాబు, సాదం వడ్డీకాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 31లోగా పంటల బీమా నమోదు చేసుకోండి

## ఎమ్మెల్యే చింతమనేని

ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు



దెందులూరు నియోజకవర్గ రైతులు ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఆగస్టు 31లోగా పంటల బీమా నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం దుగ్గిరాలలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నిత్య ప్రజా దర్బార్‌లో ఆయన రైతుల నుంచి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు బీమా ఆర్థిక భరోసాగా నిలుస్తుందన్నారు.దెందులూరు, పెదవేగి, పెదపాడు, ఏలూరు రూరల్ మండలాల్లోని రైతులందరూ ఇ–పంట నమోదు చేసుకుని బీమా పరిధిలోకి రావాలని సూచించారు.నియోజకవర్గంలో బీమా నమోదు ఆశించిన స్థాయిలో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, గ్రామస్థాయిలో రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బందిని ఆదేశించారు. కౌలు రైతులు కూడా బీమా ప్రయోజనం పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### ఉద్యానవన పంటలకు రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న

# రైతులపై ప్రతి రైతు అవగాహన కలిగి సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ఉద్యాన శాఖ అధికారి సాజా నాయక్

ప్రజా భూమి ప్రతినిధి–చింతలపూడి

ఉద్యానవన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై ప్రతీ రైతు అవగాహన కలిగి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖాధికారి సాజా నాయక్ చెప్పారు. చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం, తలారపల్లి గ్రామాలలోని ఆయిల్ పామ్ తోటలను గురువారం సందర్శించి ఉద్యానవనాలు అభివృద్ధి, ప్రభుత్వం ఉద్యానవన రైతులకు అందిస్తున్న రాయితీలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సాజా నాయక్ రైతులతో మాట్లాడుతూ ఉద్యానవన రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నదని , వాటిని సదివినియోగం చేసుకోవాలన్నారు. నాగిరెడ్డిగూడెం గ్రామం లో ఇప్పటివరకు 2024-25,2025-26 సం" 108 ఎకరాలలో 32 మంది రైతులు 2026-27 వ సంవత్సరం కి గాను 40 ఎకరాలలో 12 మంది రైతులు కొత్తగా ఆయిలపామ్ వేయడం జరిగిందని,



చౌడుబారిన నెలలో వేసిన ఆయిలపామ్ తోటను సందర్శించి జిప్సమ్ వేయవలసిందిగా సూచించారు. చింతలపూడి ఉద్యాన అధికారి షాఫియా, ఉద్యాన సహాయకులు, గోద్రెజ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

భారత ఉప రాష్ట్రపతి ఈనెల 24వ తేదీన ముసునూరు మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొననున్న దృష్ట్యా ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను ఏలూరు ఐజిపి జి.వి.జి. అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడలతో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిపాడ్ ఏర్పాటు చేసే ప్రదేశం, బహిరంగ సభాస్థలి, వాహనాల కాన్వాయ్ రూట్లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గౌర్మెట్ పాప్‌కార్నికా సంస్థ ఆవరణలో అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ భారత ఉప రాష్ట్రపతి



శ్రీ సి.పి . రాధాకృష్ణన్ ఈనెల 24వ తేదీ నూజివీడు నియోజకవర్గం ముసునూరు లోని గౌర్మెట్ పాప్‌కార్నికా సంస్థ ఆధ్వర్యంలో నూతన పాప్‌కార్న్ సీడ్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ లు పాల్గొనే అవకాశం ఉందన్నారు. వీరితో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా పాప్‌కార్న్ ఉత్పత్తికి కృషిచేస్తున్న రైతులు, భాగస్వాములను ఉప రాష్ట్రపతి సన్మానిస్తారన్నారు. ఉప రాష్ట్రపతి విచ్చేసే హెలిపాడ్ పనులను , రోడ్ల పనులనుయుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉప రాష్ట్రపతి పర్యటించే ప్రదేశాలలో పూర్తి పారిశుద్ధ్య పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యంత ప్రముఖుల పర్యటన సందర్భంగా గౌర్మెట్ పాప్‌కార్నికా సంస్థ ప్రతినిధులతో సమన్వయము చేసుకుని ఎక్కడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉప రాష్ట్రపతి పర్యటించే పర్యటనలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం గౌర్మెట్ పాప్‌కార్నికా ఫ్యాక్టరీలో వివిధ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, అసిస్టెంట్ కలెక్టర్ సిహెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి హబీబ్ భాషా, డిపిఓ మల్లికార్జునరావు, ఆర్ అండ్ బి ఎస్ఈ విజయరత్నం, డిఎంహెచ్ఓ డా. శోభ, డిసిహెచ్ఎస్ బేబీ కమల, ట్రాన్స్కో ఎస్ఈ అంబేద్కర్ , ఎస్సి కార్పొరేషన్ ఈడి ఎం. ముక్కంటి, గౌర్మెట్ పాప్‌కార్నికా సంస్థ సీఈఓ వై. యుగంధర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరలు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

శ్రావణమాసం లో మహిళలు జీవితంలో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటూ వరలక్ష్మి వ్రతం పురష్కరించుకుని రాహుల్ సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు మరియు వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు ఆద్వర్యంలో పాలకొల్లు వాసవి మాతా ఆలయం నందు జరిగిన వ్రత పూజా చేసి 45 మంది మహిళలకు చీర, జాకెట్, పసుపు కుంకుమ గాజులు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా వైసీపీ నాయకులు జోగి వెంకటేశ్వరరావు , కొర్రగింజల హనుమంతురావు , వీరా మల్లికార్జునుడు , కెల్లా పెద్దిరాజు , పెచ్చేటి కృష్ణాజి , పిల్లా శ్రీను , ఉనికల శ్రీనివాస్ ,గొర్రెల రాంబాబు , కొర్రగింజల శ్రీనివాసరావు , ఉప్పలపు శ్రీనివాసరావు పాల్గోన్నారు.

# నోరు పారేసుకోవద్దు..ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదు

## మాజీ ఎమ్మెల్యే బాలరాజుపై టీడీపీ నాయకుల మండిపాటు.

ప్రజాభూమి ప్రతినిధి–వేలేరుపాడు.

కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో గిరిజనులకు చేపట్టిన పోలవరం భూసేకరణ ప్రక్రియలో స్థానిక టీడీపీ నాయకులు అక్రమాలకు పాల్పడ్డారని పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం. బాలరాజు చేసిన వ్యాఖ్యలను రెండు మండలాల టీడీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల అధ్యక్షులు ములిశెట్టి. నాగేశ్వరరావు, అమరవరపు. అశోక్ మాట్లాడారు.గిరిజనులకు భూమికి భూమి ఇవ్వటానికి సేకరిస్తున్న భూసేకరణలో ఎటువంటి అవినీతి చోటు చేసుకోలేదని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు 41.15 లో కాంటూరు పరిధిలో ముంపునకు గురవుతున్న గ్రామాల నిర్వాసితులకు క్షేత్రస్థాయిలో పరిహారం ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కిందని తెలిపారు. గత ప్రభుత్వంలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో సంభవించిన వరదలకు సర్వం కోల్పోయిన బాధితులకు కనీసం ఉల్లిపాయ, టమాటా కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం పునరావాస పనులు వేగంగా జరుగుతున్న తరుణంలో పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కావాలనే దురుద్దేశంతో కూటమి ప్రభుత్వం,స్థానిక నాయకులు పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలోనే తెల్లం.బాలరాజు ఎమ్మెల్యేగా పనిచేసిన హయాంలో కోట్లాది రూపాయల అక్రమాలు



జరిగాయని అందుకు నిలువెత్తు సాక్షాధారాలు ఉన్నాయని ఘాటుగా సమాధానం ఇచ్చారు.అనవసరంగా లేనిపోని ఆరోపణ చేస్తూ నోరు పారేసుకుంటే సహించేది లేదని ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిచ్చుక రాజు, బొల్లు కృష్ణార్జునరావ్, పులి శ్రీనివాస్, రమణ రాజు, ఉదయ్, సరిహద్దు సత్యనారాయణ, నరేంద్ర రాజు, భాస్కర రావు, కోటి, పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఎన్నికల పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రాబోయే పంచాయతీ, ఎంపీటీసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఏర్పాట్లు ఉన్నాయా లేదా అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేశారు. మండలంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించి 180 పోలింగ్ కేంద్రాలు, ఎంపీటీసీ ఎన్నికలకు 77 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఆయా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అవసరమైన సదుపాయాలు, వసతులపై సమగ్రంగా వివరాలు సేకరించారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ జాబితాను ఈ నెల 23న ప్రచురించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ జాబితాపై అభ్యంతరాలను ఆగస్టు 26 వరకు స్వీకరిస్తారు. అనంతరం అభ్యంతరాలను పరిశీలించి ఆగస్టు 29న జిల్లా కలెక్టర్ ఆమోదం పొందనున్నారు. ఆగస్టు 31న తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రచురించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో తహసీల్దార్ ముక్తేశ్వరరావు, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎంపీడీఓ వీరేష్, సంబంధిత పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## సామూహిక ధ్యానానికి ఆహ్వానం

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి




ఆగిరిపల్లి గ్రామంలోని విజయవాడ రోడ్డులో పోతురాజు దిమ్మ సమీపంలో విజయవాడకు చెం దిన హరిప్రసాద్ నిర్మిస్తున్న నూతన గృహంలో శుక్రవారం సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు సామూహిక ధ్యాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు గరికపాటి పిరమిడ్ ధ్యాన మందిరం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని ధ్యానం ద్వారా ప్రశాంతతను పొందాలని వారు కోరారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## అన్నప్రసాదవితరణలో ఎంతో సంతృప్తి

### –రాష్ట్ర ఆక్వా రైతు సంఘం అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భవన్ రాజు



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

అన్నప్రసాదవితరణ లో ఎంతో సంతృప్తి అని రాష్ట్ర ఆక్వా రైతు సంఘం అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భవన్ రాజు అన్నారు. శ్రావణమాసం గురువారాన్ని పరిష్కరించుకుని కెనాల్ రోడ్ లో ఉన్న పెద్ద సాయిబాబా గుడి వద్ద రాష్ట్ర ఆక్వా రైతు సంఘం అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు సుశీల దేవి దంపతులు, ఆయన కుటుంబ సభ్యులు భక్తులకు అన్నప్రసాదాలను గురువారం ఆలయ ప్రాంగంలో వితరణ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల భూన్ రాజు, కిరణ్ వర్మ, కలిదిండి గణపతిరాజు, ఇందుకురివెంకటరామరాజు భక్తులకు ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు.

## పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లపై అధికారుల పరిశీలన



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించే క్రమంలో గురువారం ఆగిరిపల్లి మండలంలో అధికారులు విస్తృతంగా పర్యటించారు. ఆగిరిపల్లి ఎంపీడీవో అబ్దుల్ సలాం, ఎంఈఓ--2 ఆనంద్ కుమార్ చిన్న ఆగిరిపల్లి, నరసింహపాలెం, కలటూరు, సూరవరం, కొమ్మూరు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం తదితర ఏర్పాట్లను పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పోలింగ్ రోజున ఓటర్లు సులభంగా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో ఆయా గ్రామాల గ్రామ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### త్రాగునీరు నీరంటే అధికారులకు

## అంత నిర్లక్ష్యమా?... ఇదేనా స్వచ్ఛభారత్?



ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు

రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి దాకా ప్రభుత్వ అధికారులు స్వచ్ఛభారత్ అమలు చేయాలంటూ ప్రతి కార్యక్రమంలోనూ మండల స్థాయి అధికారులకు పదే పదే చెబుతున్న, అధికారులు పట్టించుకున్న దాఖలాలు శూన్యం. ఏలూరు జిల్లా పెదపాడు మండలం కొత్తూరు గ్రామంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న త్రాగునీటి కులాయే ఇందుకు నిదర్శనం. గ్రామీణ స్థాయిలో స్వచ్ఛభారత్ అమలు జరగడం లేదన్న దానికి ఇది తాత్కారణం. ప్రజలు తాగాల్సిన పరిశుభ్రమైన నీరును ఇలాంటి చోట తాగితే ఎటువంటి రోగాలు వ్యాప్తి చెందుతాయి అన్న సందేహం లేకపోలేదు. గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారులు దీనిపై ఎందుకు దృష్టి సారించలేదో అర్థం కాని ప్రశ్నగా మారింది. ఈ మంచినీటి కుళాయి నీ ఇప్పటికైనా ప్రజలు తాగేందుకు ఉపయోగపడే విధంగా చూడాల్సిన బాధ్యత మండల స్థాయి అధికారులపై ఎంతైనా ఉందని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ కుళాయి నుంచి ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రీ మ్యారిటల్ కౌన్సిలింగ్

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మిషన్ శక్తి పథకంలోని వన్ స్టాప్ సెంటర్ ద్వారా గురువారం ప్రీ మ్యారిటల్ కౌన్సిలింగ్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. వి. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివాహానికి ముందు అమ్మాయిలు మానసిక పరిపక్వత, ఆర్థిక స్థిర త్వం సాధించాల్సిన అవసరాన్ని వివరించారు. మానసిక విశ్లేషకులు నాగశృతి మాట్లాడుతూ వివాహానికి ముందు శారీరక, మానసిక సన్నద్ధత, ఆర్థిక స్వావలంబన, సమస్యలను ఎదుర్కొనే విధానం, ప్రభుత్వ సహాయాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమాన్ని మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ టీవీఎస్ పద్మావతి సమన్వయం చేయగా, అధ్యాపకులు డా. ఎం. విజయకుమార్, టి. వెంకట దుర్గాప్రసాద్, డా. పి.ఆర్. కావ్యశ్రీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి నిదర్శనం...! -మహనీయురాలి విగ్రహానికి దక్కని గౌరవం

## -మదర్ థెరిసా విగ్రహ పీఠం శిథిలం, -పరిసరాల్లో చెత్తా చెదారం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మానవత్వానికి, నిస్వార్థ సేవకు ప్రతిరూపంగా నిలిచిన మదర్ థెరిసా విగ్రహం హిందూపురంలో నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. హిందూపురం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా గత 2010 ఆగస్టు 22వ తేదీన ఆవిష్కరించిన మదర్ థెరిసా విగ్రహం ప్రస్తుతం నిర్వహణ లేక అధ్వాన స్థితికి చేరుకుంది. మహనీయురాలి సేవలకు గుర్తుగా ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విగ్రహ పీఠం చుట్టూ వేసిన కాంక్రీట్ పలుచోట్ల విరిగిపోయి శిథిలావస్థకు చేరింది. విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సందర్భాన్ని, దాని ప్రాధాన్యతను తెలియజేసే శిలాఫలకాలు సైతం పూర్తిగా దెబ్బతిన్నాయి. వాటిపై ఉన్న అక్షరాలు కనిపించని పరిస్థితి నెలకొంది. దీంతో అసలు ఎప్పుడు, ఎవరి ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారనే వివరాలు కూడా స్పష్టంగా కనిపించకుండా పోయాయి. ఇక విగ్రహం చుట్టూ చెత్తాచెదారం, దుమ్ము పేరుకుపోయి అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. నిత్యం ప్రజలు, అధికారులు రాకపోకలు సాగించే మున్సిపల్ కార్యాలయం ఎదురుగానే ఇలాంటి పరిస్థితి నెలకొనడం విమర్శలకు తావిస్తోంది. ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాల్సిన మున్సిపాలిటీ తమ కార్యాలయం ఎదురుగా ఉన్న మహనీయురాలి విగ్రహ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచలేకపోవడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళ చీకట్లోనే పగటిపూట దుస్థితి ఇలా ఉంటే రాత్రివేళల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. విగ్రహం వద్ద ఎలాంటి ప్రత్యేక లైటింగ్ సౌకర్యం లేకపోవడంతో చీకటిలోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో మదర్ థెరిసా విగ్రహం ఉన్న ప్రాంతం రాత్రివేళల్లో వెలుగులేని ప్రదేశంగా మారింది.

**సేవామూర్తికి ఇదేనా గౌరవం..**

పేదలు, అనాథలు, నిరుపేదలు, రోగుల కోసం జీవితాంతం సేవ చేసిన మదర్ థెరిసా ప్రపంచ వ్యాప్తంగా మానవతామూర్తిగా గుర్తింపు పొందారు. అలాంటి మహనీయురాలి విగ్రహాన్ని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసి పదహారేళ్లు దాటినా సరైన నిర్వహణ లేకపోవడం బాధాకరమని ప్రజలు అంటున్నారు. మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడంతోనే బాధ్యత పూర్తికాదని, వాటిని గౌరవంగా నిర్వహించడం కూడా పాలకుల బాధ్యతేనని పేర్కొంటున్నారు.

**తక్షణమే మరమ్మతులు చేపట్టాలి**

మున్సిపల్ అధికారులు స్పందించి విగ్రహ పీఠానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, దెబ్బతిన్న శిలాఫలకాలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. విగ్రహం చుట్టూ ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టి చెత్తాచెదారాన్ని తొలగించాలని, మొక్కలు నాటి సుందరీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే రాత్రివేళల్లో విగ్రహం స్పష్టంగా కనిపించేలా తగిన లైటింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మదర్ థెరిసా విగ్రహానికి గౌరవప్రదమైన రూపం తీసుకురావడంతో పాటు, ఆ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్ఐఆర్ లో ప్రత్యేక కార్యాచరణతో విచారణలు వేగవంతం చేస్తాం..

## - : వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అమరావతి, వెలగపూడిలోని ఏపీ సెక్రటేరియట్ లో ఉన్న చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి గురువారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) – 2026పై జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈఓ) వివేక్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా నోటీసుల జనరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని పేర్కొన్నారు. నోటీసుల డెలివరీలో ప్రస్తుతం 23 శాతం పెండింగ్ ఉందని, త్వరలోనే డెలివరీ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. ఇప్పటివరకు 26 శాతం విచారణలు పూర్తయ్యాయని, మిగిలిన 74 శాతం పెండింగ్ విచారణల కోసం ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఫారం-6 మరియు ఫారం-8కి సంబంధించి 10,000 కంటే ఎక్కువ దరఖాస్తులు ఉన్నాయని, వీటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బుక్ ఎ కాల్ సంబంధించి 38 పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా త్వరలోనే పరిష్కారం చేస్తామన్నారు. 8 కంప్లైంట్స్ పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా పరిష్కరిస్తామన్నారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి

## -న్యాయవాదుల నిరసన ర్యాలీ

## -అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పణ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని హిందూపురం బార్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదర్శన్, కృష్ణమూర్తి ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక న్యాయస్థానం నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన రహదారి గుండా అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. భౌగోళిక పరంగా కర్నూలులో బెంచ్ ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత వాసులకు ఎంతో అనుకూలంగా ఉంటుందని,ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకొని కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో న్యాయవాదులు నాగరాజు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సిద్దు, నాగప్ప, ఇందాద్, కోదండ రామారావు, గోపాల్, కళావతి, పార్వతి, సంతోషి కుమారి, గోపాల్ కృష్ణ, రిజ్వాన్ ఖాన్, కదిరిష్, మనోజ్, ఈశ్వరప్ప, అజయ్, అబ్దుల్లా పాల్గొన్నారు.

# మత సామరస్యాన్ని పెంపొందించుకోవాలి

## -ఘనంగా జాతీయ సద్భావనా దివస్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ రామకృష్ణ పేర్కొన్నారు. గురు వారం మండల న్యాయ సేవాధి కార సంస్థ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జాతీయ సద్భావన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ, ప్రతి ఏటా ఆగస్టు 20వ తేదీన దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా జాతీయ సద్భావన దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోందన్నారు. 1992 నుండి భారత ప్రభుత్వం అధికారికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని ప్రజలందరూ కుల, మత, ప్రాంత, భాషా బేధాలు లేకుండా శాంతి, సహనం, పరస్పర అవగాహనతో జాతీయ సమగ్రత కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం హింసకు తావు లేకుండా శాంతియుత మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటామని సద్భావన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ ఎస్.ఆర్.నాయక్, ఆర్టీసీ అధికారులు ముస్తఫా, చంద్రుడు, వలీసాబ్, లోక్ అదాలత్ సిబ్బంది రాజు, పారా లీగల్ వాలంటీర్లు చంద్రకాంత్, గణేష్, సురేష్, భానుచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలని 108 బిందెలతో బొడ్రాయికి జలాభిషేకం

ప్రజాభూమి, పుట్లూరు. అనంతపురం జిల్లా పుట్లూరు మండల కేంద్రంలో వర్షాలు లేక నీటి కొరత ఏర్పడడంతో గ్రామస్తులందరూ కలిసి శుక్రవారం ఇంటింటికి ఒక బింద నీటితోపాటు కొబ్బరికాయ తీసుకొని రావాలని గ్రామ పెద్దలు నిర్ణయించడంతో ప్రతి ఒక్కరూ గ్రామంలో వెలసిన బొడ్రాయికి జలాభిషేకం చేయాలని గ్రామ పెద్దలు నిర్ణయించడం జరిగినది. కావున శుక్రవారం ఉదయం నీటితోపాటు కాయ కర్పూరంతో బొడ్రాయికి జలాభిషేకం చేస్తే వర్షాలు కురుస్తాయని నమ్మకంతో ఈ పని చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# రెడ్ క్రాస్ సొసైటీ, తలసీమియా రోగుల రవాణా, రక్తదాన శిబిరాల నిర్వహణకు

## రూ.20 లక్షల విలువైన వాహనం అందజేత




ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో తలసీమియా వ్యాధిగ్రస్తుల రవాణా సౌకర్యంతో పాటు రక్తదాన శిబిరాల నిర్వహణకు ఉపయోగపడే రూ.20 లక్షల విలువైన టెంపో ప్రయాణ వాహనాన్ని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దాత శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ బహూకరించారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ వాహనాన్ని సేవా కార్యక్రమాలకు అంకితం చేశారు. ఈ వాహనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ ఏ. మలోలా, జేఎన్టీయూ అనంతపురం ఉపకులపతి ప్రొఫెసర్ హెచ్. సుదర్శన రావు, వాహన దాత శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గజ్జల లక్ష్మణ ప్రసాద్, వైస్ చైర్మన్ డాక్టర్ గీతా బాల, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యులు శ్రీ బిసాతి భరత్, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు,ఉప కమిటీ సభ్యులు, వాలంటీర్లు, రక్తదాన శిబిరాల నిర్వాహకులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాహన దాత శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ మాట్లాడుతూ, డాక్టర్ గీతా బాల ద్వారా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా శాఖలో తలసీమియా డే కేర్ సెంటర్ ప్రారంభించబడిందని, తలసీమియా వ్యాధిగ్రస్తుల అవసరాల కోసం ఒక వాహనం అవసరమని తనకు తెలియజేయడంతో వెంటనే స్పందించి వాహనానికి అవసరమైన నిధులను సమకూర్చినట్లు తెలిపారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసిన అనంతరం తనకు ఎంతో సంతోషం కలిగిందని, తాను అందించిన విరాళం సక్రమంగా ప్రజాసేవకు వినియోగించబ డుతోందనే పూర్తి విశ్వాసం కలిగిందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రెడ్ క్రాస్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అదేవిధంగా, అనంతపురంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐ బ్యాంక్ సేవల్లో కూడా భాగస్వామి కావాలనే తన ఆకాంక్షను శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ వ్యక్తం చేశారు. తన భార్య స్వర్గీయ రాజ్యలక్ష్మి ప్లాంజరీ ఇటీవల నేత్రదానం చేశారని, వారి నేత్రాలను ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి కి దానం చేసినట్లు తెలిపారు. ఇలాంటి నేత్రదాన సదుపాయం అనంతపురంలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతపురం రెడ్ క్రాస్ ఐ బ్యాంక్‌లో కార్నియా లను శాస్త్రీయంగా పరిశీలించి, అవసరమైన వారికి అందించేందుకు ఉపయోగపడే స్పెక్యులర్ మైక్రోస్కోప్ కొనుగోలుకు అవసరమైన సుమారు రూ.40 లక్షల వ్యయాన్ని తానే భరిస్తానని ఈ సందర్భంగా శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ హామీ ఇచ్చారు. దాత శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ అందించిన ఈ సహకారంపై రెడ్ క్రాస్ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు రెడ్ క్రాస్ సంస్థతో పాటు సమాజం కూడా ఎంతో రుణపడి ఉంటుందని పేర్కొంది. స్పెక్యులర్ మైక్రోస్కోప్ అందుబాటులోకి వచ్చిన అనంతరం సేకరించిన కార్నియాలను శాస్త్రీయంగా పరీక్షించి, ముందుగా స్థానికంగా అవసరమైన వారికి అందించడంతో పాటు, అవసరానికి అనుగుణంగా హైదరాబాద్‌లోని ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్, అగర్వాల్ నేత్ర హాస్పిటల్ తదితర ప్రముఖ నేత్ర వైద్య సంస్థలకు పంపించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ వాహనం ద్వారా తలసీమియా వ్యాధిగ్రస్తులకు రక్త మార్పిడి కోసం అవసరమైన రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు, జిల్లాలో నిర్వహించే రక్తదాన శిబిరాలకు అవసరమైన సామగ్రి, సిబ్బంది, ఇతర సేవలను సమర్థవంతంగా తరలించేందుకు ఉపయోగపడనుంది. దీంతో అనంతపురం జిల్లాలో తలసీమియా రోగులకు, రక్తదాన శిబిరాల నిర్వహణకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి రానున్నాయి. కార్యక్రమంలో రెడ్ క్రాస్ వాలంటీర్లు, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రక్తదాన శిబిరాల నిర్వాహకులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 22, 23, 29, 30 తేదీలలో స్పెషల్ క్యాంపైన్ డేస్..

## - : ఎన్ఐఆర్ లో భాగంగా క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల కోసం స్పెషల్ క్యాంపైన్ డేస్ నిర్వహణ అందరూ ఉపయోగించుకోవాలి.. జిల్లా కలెక్టర్ -జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ఎస్ఐఆర్ లో భాగంగా క్లెయిమ్‌లు, అభ్యంతరాల కోసం ఆగస్టు 22, 23 మరియు 29, 30 తేదీలలో (శనివారాలు, ఆదివారాలు) ప్రత్యేక ప్రచార దినాలు(స్పెషల్ క్యాంపైన్ డేస్)గా నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ తెలిపారు. ఈ ప్రత్యేక ప్రచార రోజులలో, ప్రతి పోలింగ్ స్టేషన్ యొక్క బూత్ లెవెల్ ఆఫీసర్, రాజకీయ పార్టీలచే నియమించబడిన బూత్ లెవెల్ ఏజెంట్‌లతో కలిసి ఆయా పోలింగ్ స్టేషన్లలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. పోలింగ్ కేంద్రంలో జాబితాలను పరిశీలించడానికి, దరఖాస్తులను స్వీకరించడానికి, దరఖాస్తుదారులకు మార్గనిర్దేశం చేయడానికి మరియు వారి సందేహాలను నివృత్తి చేయడానికి, ముసాయిదా ఓటర్ల జాబితాలు పరిశీలించడానికి ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్, డబుల్ జాబితాలకు సంబంధించి జాబితాలు దీూాలకు అందుబాటులో ఉంచాలన్నారు. కొత్తవారు ఓటరుగా నమోదు కోసం ఫామ్-6 అప్లయి చేయాలి. మార్పులు, చేర్పులకు సంబంధించి ఫామ్-8 దరఖాస్తులు చేయవచ్చును. స్పెషల్ క్యాంపైన్ డేస్ పై విస్తృత ప్రచారం కల్పించాలని, దీనిని అందరూ ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువగా తీసుకెళ్లాలి

## సమాచార శాఖ ఆర్ జె డి -ఎం వి ఎస్ ప్రసాద్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను విస్తృతంగా ప్రచారం కల్పించి వాటిని ప్రజలకు వచ్చేరోగా తీసుకెళ్లాలని సమాచార పౌర సంబంధాల శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఎం వి ఎస్ ప్రసాద్ సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆయన గురువారం సాయంత్రం స్థానిక రైతు బజార్ వద్ద ఉన్న జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డిఐపిఆర్ఓ బాల కొండయ్య తో కలిసి సమీక్షసమావేశంనిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగంలో సమాచార శాఖ ఎంతో కీలకందని ప్రతి ఉద్యోగి బాధ్యత యుతంగా అప్పగించిన పనులను సమర్థవంతంగా పూర్తి చేసి శాఖకు మంచి పేరు తెచ్చే విధంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డి ఐ పి ఆర్ ఓ బాలకొండయ్య, డి పి ఆర్ ఓ ప్రభాకర్, పి ఆర్ ఓ సూర్యనారాయణ రెడ్డి, ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ ప్రభావతి, జూనియర్ అసిస్టెంట్ చాంద్ బాషా, టైపిస్టులు సుహాసిని దామోదర్ రెడ్డి , టెక్నీషియన్ కమల్ తదితరులు పాల్గొన్నారు.

# గుణకనపల్లికి లిఫ్ట్ ప్రారంభించిన బీటెక్ రవి

## -బోర్ రీఛార్జ్ పాయింట్లతో భూగర్భ జలాలు పెంపు



ప్రజాభూమి, లింగాల

లింగాల మండలం లింగాల కుడికాలువ నుండి గుణకనపల్లి గ్రామానికి చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ను టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుణకనపల్లి గ్రామంలో బోర్ పాయింట్ల రీఛార్జ్ కోసం ప్రత్యేకంగా కొన్ని రీఛార్జ్ పాయింట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లిఫ్ట్ ద్వారా వచ్చే నీటిని ఈ రీఛార్జ్ పాయింట్లలోకి పంపించడం వల్ల రైతుల బోర్లలో నీటి మట్టం గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా కొండలు, గుట్టలు ఉన్న ప్రాంతాల్లో ఈ పద్ధతి చాలా ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.గుణకనపల్లి గ్రామంలో ఈ స్కీమ్ విజయవంతమైతే, నియోజకవర్గంలోని ఇతర కొండ ప్రాంతాల్లో కూడా ఇదే తరహా బోర్ రీఛార్జ్ స్కీమ్‌లను ప్రారంభిస్తాం అని బీటెక్ రవి హామీ ఇచ్చారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి ఎకరాకు నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, స్థానిక రైతులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో పలు ప్రాంతాల నుంచి తమ సమస్యలను పరిష్కరించాలని కోరిన ప్రజలు ఎంపీ అంబికా




ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగరంలో గురువారం ఎంపీ క్యాంప్ కార్యాలయం నందు జిల్లాలో పలు ప్రాంతాల నుంచి అనేకమంది ప్రజల తమ సమస్యలను పరిష్కరించాలని ఎంపీ అంబికాకి అర్జీలను సమర్పించి సమస్యను తెలియజేశారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా సమస్యను తెలియజేసి సత్వరమే పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, విద్య, పంచాయతీ, దేవాదాయ, విద్యుత్ శాఖ తదితర అధికారులతో మాట్లాడి సత్వరం పరిష్కరించాలని తెలియజేశారు. సమస్యల పరిష్కరించడానికి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక గ్రీవెన్స్ ను ప్రవేశపెట్టారని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు విన్నవించారు. కార్యాలయంలో జిల్లాలోనే వివిధ సంఘాల నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఎంపీ అంబికాని కలసి తమ సమస్యలను తెలియజేశారు. సమస్యలను పరిష్కరించడానికి అందరూ కలిసి కృషి చేద్దామని తెలియజేశారు. పోస్టల్ శాఖ ప్రజల్లో మరిన్ని సేవలు విస్తరించాలని ఈ సందర్భంగా అధికారుల సమావేశంలో తెలియజేశారు. పోర్షన్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయడానికి తమ వంతుగా కృషి చేస్తానని, ఏవైనా సమస్యలు ఉంటే మంత్రికి తమ దృష్టికి వచ్చిన వాటిని కేంద్ర మంత్రికి తెలియచేసి సత్వరం పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు.

# ఒక నెల ఒక గ్రామం కార్యక్రమం

## 'వన్ మంత్--వన్ విలేజ్--ఫోర్ విజిట్స్'-తాసిల్దార్ శేషారెడ్డి



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండల పరిధి నాయనవారి పల్లి గ్రామంలో ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం చేపట్టిన 'వన్ మంత్--వన్ విలేజ్--ఫోర్ విజిట్స్' కార్యక్రమంలో భాగంగా నాయనవారిపల్లి గ్రామాన్ని తహసీల్దార్ శేషారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు తదితర సమస్యలపై గ్రామస్తుల నుంచి వివరాలు సేకరించారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శేషారెడ్డి తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. గ్రామాన్ని నిరంతరం సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకోవడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

# బీసీ కాలనీలో ముళ్ళ పొదలను తొలగింపు

## -టిడిపి నాయకుడు సుధాకర్



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండల పరిధి చిన్న జలాల పురం గ్రామంలోని బీసీ కాలనీలో పేరుకు పోయిన కంప చెట్లు, ముళ్ల పొదలను వాహనదారులకు ఇబ్బందికరంగా మారాయని దృష్టిలో పెట్టుకొని జెసిబి ముళ్ళ పొదలను తొలగించారు. కాలనీ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ,కార్యక్రమాన్ని,నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు, స్పెషల్ ఆఫీసర్ భాస్కర్, పంచాయతీ సెక్రటరీ మహాలక్ష్మి సూచనలతో టీడీపీ నాయకులు సుధాకర్ ఆధ్వర్యంలో ఈ శుభ్రత పనులు చేపట్టినట్లు తెలిపారు.కాలనీలో కంప చెట్లు, ముళ్ల పొదలు తొలగించడంతో పరిసరాలు పరిశుభ్రంగా మారాయని స్థానికులు పేర్కొన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు అధికారులు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని వారు కోరారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమయ్య 
శుక్రవారం 21 ఆగష్టు 2026

# ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే ఎన్నికలకు అడ్డుకోవడం దురదృష్టకరం




ప్రజాభూమి,పులివెందుల

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వస్తుంటే,వైసీపీ నాయకులకు అభ్యంతరం ఎందుకని బీజేపీ మండల అధ్యక్షుడు నవీన్ ప్రశ్నించారు. గురువారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వార్డుల విభజన అంశంపై వైసీపీ నాయకులపై బీజేపీ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తా రు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు నవీన్ మాట్లాడుతూ గతంలో పులివెందుల పట్టణంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగిన పరిస్థితి లేదని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించేందుకు ముందుకు వస్తుంటే.. వైసీపీ నాయకులకు అది ఎందుకు కంటగింపుగా మారిందని ప్రశ్నించారు. వార్డుల విభజనపై తమ మాజీ కౌన్సిలర్‌తో హైకోర్టులో పిటిషన్ వేయించడం దేనికి సంకేతమని నిలదీశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే ఓడిపోతామనే భయంతోనే వైసీపీ నాయకులు ఎన్నికలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారా అని ప్రశ్నించారు. ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగేలా సహకరించాలని, ప్రజల తీర్పును గౌరవిస్తూ ఎన్నికల బరిలోకి దిగాలని బీజేపీ నేతలు సూచించారు.ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలు అని,ఎన్నికలను అడ్డుకోవడం కాదు, ప్రజా తీర్పును గౌరవించడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని వై. నవీన్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం ఉపాధ్యక్షుడు వాజ్పేయి నాయుడు, బీజేపీ నాయకుడు తిరుపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో 69 ఏళ్ల స్కూల్ భవనం

## నూతన భవనం మంజూరుకు కృషి - జడ్పీటిసి మారెడ్డి లతారెడ్డి



ప్రజాభూమి,పులివెందు

పులివెందుల మండలం ఆర్. తుమ్మలపల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనం తీవ్ర శిథిలావస్థకు చేరింది.దాదాపు 69 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ భవనంలోని దూలాలు పూర్తిగా విరిగిపోయాయి. ఏ క్షణంలో కూలిపో తుందో తెలియని ప్రమాదకర స్థితిలో ఉంది. పైకప్పుకు తాత్కాలికంగా పిల్లర్ల సపోర్టు ఇచ్చినప్పటికీ, వర్షం పడినప్పుడు నీరు కారుతుండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనల మధ్య పాఠాలు చెప్పుకుంటున్నారు.ఈ విషయాన్ని పులివెందుల మండల వైస్ ఎంపిపి విశ్వనాథ రెడ్డి, స్థానిక ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జడ్పిటిసి లతారెడ్డి, ఆర్. తుమ్మలపల్లె ఎంపిటిసి విశ్వనాథ రెడ్డితో కలిసి పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పాఠశాలకు నూతన భవనం మంజూరు అయ్యేలా కృషి చేస్తాను" అని స్పష్టమైన హామీ ఇచ్చారు. చిన్నారుల భద్రత, భవిష్యత్తు దృష్ట్యా వెంటనే జిల్లా కలెక్టర్, విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. సమస్య ను శాశ్వతంగా పరిష్కరించాలని స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రామ్మోహన్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, ఉపేంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమే లక్ష్యం

## ప్రజాదర్బార్‌లో సమస్యలు విన్న బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమే తమ ప్రధాన లక్ష్యమని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి)అన్నారు. బుధవారం పులివెందుల టిడిపి కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువ చ్చారు.ఈ సందర్భంగా బీటెక్ రవి ప్రతి ఒక్కరి సమస్యను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్, పెన్షన్లు, ఇతర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. సమస్యలు విన్న వెంటనే ఆయన సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చాలని ఆదేశించారు. కొన్ని సమస్యలకు సంబంధించి అధికారులను వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని సూచించారు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ "ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటాను. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటా. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకొక్కటిగా నెరవేరు స్తుంది. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించడమే అవినాష్ రెడ్డి ధ్యేయం

## -మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపల్ పరిధిలోని 1వ వార్డ్ పెద్దరం గాపురం గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను గ్రామ ప్రజలు పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లా రు.ప్రజల సమస్యను తెలుసుకు న్న వెంటనే స్పందించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టారు.దీంతో ఈరోజు 1 వ వార్డ్ పెద్దరంగాపురం గ్రామంలోని త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది.అదేవిధంగా గ్రామంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని వైయస్ మనోహర్ రెడ్డి తెలిపారు.గ్రామంలో ని ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా నిరంతరం కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.ప్రజల కష్టం తెలిసిన నాయకత్వం,సమస్య విన్న వెంటనే స్పందించే ఎంపీ అవినాష్ రెడ్డి నాయకత్వం లో ప్రజల కోసం ప్రజల పక్షాన ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి,పులివెందుల నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి పురుషోత్తం రెడ్డి,మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,నాగి రెడ్డి,నాగేశ్వర రెడ్డి,స్టోర్ అంకిరెడ్డి,చంద్ర,రఫీ తదితరులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీటెక్ రవి చొరవతో పులివెందుల రైతుల కోసం 8 కోట్ల నిధులు మంజూరు

## లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం - హెచ్ఎల్సి చైర్మన్ జోగిరెడ్డి




ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల నియోజకవర్గంలో రైతుల సాగు, తాగునీటి అవసరాల కోసం చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు సంబంధించి 8 కోట్ల రూపాయ ల నిధులు మంజూరయ్యాయని తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి తెలిపారు.గురువారం పులివెందుల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి)చొరవతో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ వెంటనే నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు.నాయినిచెరువునుంచి ప్రారంభమయ్యే ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా వేములకొత్తపల్లె, బక్కంబాయి, వెలమవారిపల్లె, కొండమ్మకుంట తదితర చెరువులను నీటితో నింపుతా మన్నారు. దీని ద్వారా వేములకొత్తపల్లె, గిడ్డంగివారిపల్లె, చింతరాంపల్లె, కుప్పాలపల్లె గ్రామాల్లోని వేలాది ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి వస్తుందన్నారు.ఎల్-నీనో ప్రభావంతో వర్షాలు లేకపోయినా నియోజక వర్గంలోని చెరువులను నీటితో నింపుతున్నామని చెప్పారు. మొత్తం 20 స్కీమ్‌లలో ఇప్పటికే 16 పూర్తయ్యాయని, మిగిలిన 4 చెరువులకు ట్రాన్స్‌ఫార్మర్ స్పేర్ పార్ట్స్ సమస్య 2-3 రోజుల్లో పరిష్కరించి నీరు విడుదల చేస్తామన్నారు.పీబీసీ పరిధిలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు పత్తి పంటకు నీరందించడంతో పాటు చాగలేరు, నాగూరు, నందిపల్లె చెరువులను నీటితో నింపినట్లు తెలిపారు. సాంకేతిక సమస్యలు పరిష్కారమైన గుణకనపల్లె స్కీమ్, ట్రయల్ రన్ పూర్తయిన మబ్బుచింతల పల్లె పథకం ద్వారా కూడా త్వరలో నీటి సరఫరా ప్రారంభమవు తుందన్నారు.ప్రతి ఎకరాకు నీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. చెరువులు నిండితే భూగర్భ జలాలు పెరిగి రైతులకు మేలు జరుగుతుంది" అని జోగిరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే పనులను పరిశీలించిన వైఎస్ మనోహర్ రెడ్డి

## రోడ్డు పనుల్లో ఇబ్బందులు తొలగించాలి

## అధికారులు, కాంట్రాక్టర్లకు వైఎస్ మనోహర్ రెడ్డి సూచన



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీలో రాజీవ్ గాంధీ కాలనీ నుండి రాజారెడ్డి కాలనీ వరకు ఉన్న రింగ్ రోడ్‌లో జరుగుతున్న నేషనల్ హైవే పనులను మున్సిపల్ వైఎస్సార్‌సీపీ ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి గురువారం పరిశీలించారు.ఈ సందర్భం గా వారు అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడారు. రాజీవ్ గాంధీ కాలనీకి వెళ్లే రోడ్డుకు గ్రావెల్ అడ్డంగా ఉందని, దీంతో కాలనీ ప్రజల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుందని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అంతేకాకుండా మెయిన్ రోడ్డులో ఉన్న యూజీడీ పైప్‌లైన్ కొద్దిగా డ్యామేజ్ అయ్యే అవకాశం ఉందని, పనుల సమయంలో డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్‌లకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రోడ్డు పనులు చేయాలి. కాలనీకి సంబంధించి ఏదైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరించాలి" అని వైఎస్ మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాజకులయప్ప, ప్రతాప్ రెడ్డి తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు

## - ఘనంగా సద్భావన దివస్ వేడుకలు

## - రాజీవ్ చిత్రపటానికి నివాళులు



ప్రజాభూమి, వేంపల్లె

భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడని ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి కొనియాడారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం వేంపల్లెలో సద్భావన దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రధానిగా, ఏఐసీసీ అధ్యక్షుడిగా రాజీవ్ గాంధీ దేశానికి ఎనలేని సేవలందించారని తెలిపారు. యువత, మహిళల అభ్యున్నతికి అనేక సంస్కరణలను రూపొందించి అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గ్రామ స్వరాజ్యానికి బాటలు వేసి, ఎలక్ట్రానిక్, సమాచార విప్లవానికి శ్రీకారం చుట్టిన దార్శనికుడని పేర్కొన్నారు. దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వం కోసం ఎల్‌టీటీఈ ఉగ్రవాదుల చేతిలో రాజీవ్ గాంధీ ఆత్మబలిదానం చేశారని గుర్తుచేశారు. శాంతి, జాతీయ సమైక్యత, మతసామరస్యాన్ని పెంపొందించేందుకు ఆయన జయంతిని సద్భావన దివస్‌గా ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, వెంకటేష్, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రీ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ వ్యాఖ్యలు అర్థరహితం

## - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలు అర్థరహితమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక పట్టణంలో విలేకరుల సమావేశంలో గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ రాహుల్ గాంధీకి ఆర్ఎస్ఎస్‌పై ఉన్న అవగాహన లోపం ఆయన వ్యాఖ్యలతో మరోసారి బయటపడిందన్నారు.



ఆర్ఎస్ఎస్‌ను విమర్శించే ముందు దేశం కోసం ఆ సంస్థ అందిస్తున్న సేవలను తెలుసుకోవాలని సూచించారు. ప్రకృతి విపత్తులు, వరదలు, తుఫాన్ల సమయంలో వేలాది మంది స్వయంసేవకులు ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు. దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక బాధ్యత వంటి విలువలను ప్రజల్లో పెంపొందించడమే ఆర్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమన్నారు. దశాబ్దాలుగా సమాజ సేవలో పనిచేస్తున్న స్వయంసేవకుల కృషిని విస్మరించి రాజకీయ విమర్శల కోసం ఆర్ఎస్ఎస్‌ను లక్ష్యంగా చేసుకోవడం సరికాదన్నారు. ఆర్ఎస్ఎస్‌పై ఆరోపణలు చేయడం కంటే, రాహుల్ గాంధీ, ఆయన పార్టీ దేశానికి చేసిన సేవల వివరాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. దేశాన్ని విభజించే రాజకీయాల కంటే దేశాన్ని కలిపే సేవాభావమే అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ మండపం ఏర్పాటుకు గ్రామసభ ఆమోదం



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని కొత్తమాధవరం 1,2,3 వార్డు పరిధిలోని శాఖరాజుపల్లి రెవెన్యూ పొలం సర్వే నంబర్ 263లోని 33 సెంట్ల స్థలంలో శ్రీ భద్రావతి భావనారాయణ ఆలయానికి కళ్యాణ మండపం, చేనేత కార్మికుల కోసం కమ్యూనిటీ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు గురువారం నిర్వహించిన గ్రామసభ ఆమోదం తెలిపింది. కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు, సిద్ధవటం తహసీల్దార్ విజయ్‌కుమార్ సూచనల మేరకు గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఆవుల అరుణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. స్థల నిర్ధారణపై ప్రజల అభిప్రాయాలను సేకరించి, వారి సమ్మతితో తీర్మానం చేసినట్లు స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. గ్రామసభ నిర్ణయంపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు. ఎన్ఆర్ఐ జయరామయ్య మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సామ శ్రీనివాసులు, ఎన్ఆర్ఐ జయరామయ్య, బోడిచర్ల శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి సుజాత, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నోటీసులు అందుకున్న ఓటర్లు పత్రాలతో విచారణకు హాజరుకావాలి



ప్రజాభూమి, సిద్ధవటం: సర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు నోటీసుల్లో పేర్కొన్న వివరాలకు అనుగుణంగా సంబంధిత పత్రాలతో విచారణకు హాజరుకావాలని సిద్ధవటం తహసీల్దార్ విజయ్‌కుమార్ సూచించారు. గురువారం మండలంలోని భాకరాపేట సచివాలయంలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై ఆయన విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భాకరాపేట, బెటాలియన్, బొగ్గిడివారిపల్లి గ్రామాలకు చెందిన 308 మంది ఓటర్లకు బీఎల్ఓలు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నోటీసుల్లో కోరిన పత్రాలను సమర్పించడంతో పాటు, సంబంధిత ఓటరు ఫొటోను బీఎల్ఓలు ఎన్నికల కమిషన్‌కు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఫణిరాజకుమారి, డిప్యూటీ తహసీల్దార్ మాధవీలత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, వీఆర్వోలు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

# దోమల నివారణపై విద్యార్థులకు అవగాహన



ప్రజాభూమి, సిద్ధవటం: ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా మండలంలోని టక్కోలు గ్రామ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు దోమల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పి.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చన్నారు. ఆడ దోమ కుట్టడం వల్ల మలేరియా వ్యాధి వస్తుందని, మలేరియా వ్యాధికారకాన్ని 1897 ఆగస్టు 20న బ్రిటిష్ వైద్యుడు సర్ రోనాల్డ్ రాస్ గుర్తించిన సందర్భంగా ఏటా ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మలేరియా సబ్‌యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, రాత్రివేళ దోమలు కుట్టకుండా శరీరాన్ని పూర్తిగా కప్పే వస్త్రాలు ధరించాలని సూచించారు. భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడంతో పాటు పూలకుండీలు, ఇతర ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ లక్ష్మీనరసమ్మ, సూపర్‌వైజర్ మౌలాలి, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఆరోగ్య కార్యకర్తలు అరుణ, ఉమామహేశ్వరి, ప్రధానోపాధ్యాయుడు తిరుమలయ్య, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆరోగ్య సేవలో కడప జిల్లా మూడో స్థానం

## డీఎంహెచ్ఓ డాక్టర్ పి యుగంధర్

ప్రజా భూమి,కడప సిటీ:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రాష్ట్రంలోని ప్రజలకు సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, ఆరోగ్య సేవలు అందించే విధానంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఐదు జిల్లాలను ఎంపిక చేయగా అందులో కడప జిల్లా మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. దీనికి సంబంధించి కడప జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించినందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ప్రశంసా పత్రం రాష్ట్రం తరఫున అందజేయడం జరిగినది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి. యుగంధర్ ఆరోగ్య సేవలో నాణ్యత, నిరంతర ఆరోగ్య సంరక్షణ, సమయానుకూల నివేదికలు,ఇతర ఆరోగ్య సూచకల్లో కడప జిల్లా విశేష ప్రతిభ కనబరిచి నందుకు గాను జిల్లాలోని వైద్యాధికారులను, ఆరోగ్య సిబ్బందిని అభినందించారు. ఇలాగే జిల్లా ప్రజలకు మరింత సేవలు అందించి రాష్ట్రంలో మొదటిస్థానానికిరావడానికి మరింత కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్పి.యుగంధర్ పేర్కొన్నారు.

# శ్యామ్ నందన్ కు 57 వేల రూపాయలు వితరణ



ప్రజాభూమి,పులివెందుల

శ్యామ్ నంద అనే చిన్నారికి ఎస్ఎంఎ టైప్ వన్ అనే వ్యాధి రావడంతో 16 కోట్ల ఇంజక్షన్ అవుతుందని వైద్యులు చెప్పారు. వైద్యం ఖర్చుకు అంత డబ్బులు తల్లిదండ్రులు పెట్టుకొని దాతలు సహకరించాలని వారు సోషల్ మీడియా ద్వారా కోరారు. ఇందుకు పులివెందుల పట్టణంలోని నలంద స్కూల్ , నలంద కాలేజ్ కరస్పాండెంట్ వెంకటస్వామి రెడ్డి ఆధ్వర్యంలో స్కూల్లో, కాలేజీలో విద్యార్థుల ద్వారా అలాగే స్టాఫ్ తరపు న, యాజమాన్యం తరఫున 57,000 రూపాయలు క్రౌడ్ ఫండ్ రాబట్ట డం జరిగింది. ఈ మొత్తం అమౌంట్ ను పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ టీం సభ్యులు హరి, పఠాన్ , రాఘవేంద్రారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, లకు అందజేశారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ వెంకట స్వామి రెడ్డి ఇచ్చిన మొత్తాన్ని తపస్య జూనియర్ కాలేజ్ తరఫున శ్యామ్ నందన్ అనే అబ్బాయి కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నలంద స్కూల్ కరస్పాండెంట్ వెంకటస్వామి రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు ఈ విషయం తెలియజేయగా వారికి తోసినంత సహాయాన్ని అందజే యడం జరిగిందన్నారు. విద్యార్థులు ఇప్పటినుండి ఇలాంటి మంచి అలవాటు నేర్చుకుంటే భవిష్యత్తులో వారికి ఎంతో ఉపయోగపడతా యన్నారు. ఇంకా ఎవరైనా శ్యామ్ నందనకు సహాయ సహకారాలు అందించి అతను ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# చంద్రగిరిలో 'ప్రపంచ దోమల దినోత్సవం..!

## - దోమల నివారణపై అవగాహన ర్యాలీ..



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శిరీష ఆదేశాల మేరకు, గురువారం 'ప్రపంచ దోమల దినోత్సవం' పురస్కరించుకుని చంద్రగిరిలో అవగాహన ర్యాలీ మరియు ప్రజా చైతన్య కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శిరీష మాట్లాడుతూ... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మాత్రమే దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని, ప్రతి ఒక్కరూ వారానికి ఒకరోజు 'డ్రై డే' ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించి నిల్వ నీటిని తొలగించాలని పిలుపునిచ్చారు. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి లార్వా జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు సి. శివరాజు, ఎన్. వాసుదేవ రెడ్డి, ద్రాక్షాయని, వివిధ ప్రాంతాల ఎం ఎల్ హెచ్ పిలు, ఎం పి హెచ్ ఏ సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రజలకు దోమల నివారణపై కరపత్రాలు మరియు సూచనలు అందించారు.

# ముడుపల్లి సురేష్‌రెడ్డికి పితృ వియోగం..!

## –శానంబట్లలో రామకృష్ణారెడ్డికి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఘన నివాళులు..



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి: చంద్రగిరి మండలం శానంబట్లకు చెందిన వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ముడుపల్లి సురేష్‌రెడ్డికి పితృవియోగం కలిగింది. సురేష్ రెడ్డి తండ్రి ముడుపల్లి రామకృష్ణారెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గురువారం శానంబట్లకు వెళ్లారు.రామకృష్ణా రెడ్డి భౌతికకాయానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన హర్షిత్ రెడ్డి.. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సూళ్లూరుపేట నియోజకవర్గంలో కిడ్నీ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

## అసెంబ్లీలో గలమెత్తిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ.



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట. సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో కిడ్నీ డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కోరారు. కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధప డుతున్న రోగులు డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండటంతో ఆర్థికంగా, శారీరకంగా ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజక వర్గంలోనే డయాలసిస్ సెంటర్ అందుబాటులోకి వస్తే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా, అవసరమైన చర్యలు తీసుకుని సూళ్లూరుపేట నియోజకవర్గంలో కిడ్నీ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలిపారు

# నాయుడుపేట బీసీల ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబుకి పాలాభిషేకం



ప్రజా భూమి ప్రతినిధి (నాయుడుపేట) నిన్న చట్టసభలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కేటాయించినందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతూ నాయుడుపేట తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. 34 శాతం బీసీ రిజర్వేషన్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ నాయుడుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయుడుపేట బీసీ సెల్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు,మహిళా బీసీ సెల్ అధ్యక్షులు హరిగుండం రేవతి మాట్లాడుతూ బీసీలు అంటే తెలుగుదేశం అని,తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్ను ఎముకని అన్నారు. మహిళలకు ఆస్తి హక్కులు కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని,బీసీలను అనేక విధాలుగా ఆదుకొని ఆర్థికంగా సమాజంలో ఎదగడానికి కారణం ఏకైక పార్టీ టిడిపి పార్టీ అని తెలిపారు. బీసీల రాజకీయ సాధికారతకు గొప్ప విజయమని,కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని మా బీసీలంతా స్వాగతిస్తున్నామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు,మహిళ పట్టణ అధ్యక్షులు హరి గుండం రేవతి,జువ్వలపాటి మస్తాన్, హైమావతి,భవిత,సుజాత, రమాదేవి,సునీత,వినుకొండ ధనంజయ,వాకిరి వెంకటేశ్వర్లు,సులేమాన్, చిగురువాడ అశోక్,బాలకృష్ణ,జయరాం,తాతా వెంకటేశ్వర్లు,గిరి, తదితరులు పాల్గొన్నారు.

# దేశం నాయకుడు మస్తాన్ నాయుడు మృతి బాధాకరం; గాలి మురళి నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు మండలంలో కాసరం పంచాయతీ, కొండ్రాజు పల్లి గ్రామానికి చెందిన మస్తాన్ నాయుడుకు గుండెనొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు తరలించే లోపే తుది శ్వాస విడవడం జరిగింది. ఆయనకు ఇద్దరు కుమార్తెలు. విషయం తెలుసుకున్న మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి తెలియజేయగా,శాసనసభ్యులు చరవాణి ద్వారా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మాజీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. మస్తాన్ నాయుడు భౌతిక కాయానికి గాలి మురళి నాయుడు, మహేష్ నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చింతపట్ల భాస్కర్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి చెన్ను రాఘవులు యాదవ్, బాలయ్య నాయుడు, గౌడ్, సుబ్రహ్మణ్యం నాయుడు వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# పలు గ్రంథాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురువారెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు. గురువారం రేణిగుంట లోని శాఖ గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించి యాప్ పనితీరుని ఉన్న బుక్స్ క్షుణ్ణంగా పరిశీలించి అక్కడే ఉన్న రీడర్స్ తో ప్రత్యేకంగా సమావేశమై వారి ద్వారా గ్రంథాలయం లో న్యూస్ పేపర్లో బుక్స్ అందుబాటులో ఉన్నాయా అనే విషయాలను వారి ద్వారా తెలుసుకుంటూ అదేవిధంగా కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు పుస్తకాల అందుబాటులో ఉన్నాయా వివరాలను స్థానిక గ్రంథాల అధికారి ద్వారా తెలుసుకున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డివారి గురవారెడ్డి అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రేణిగుంట శాఖా గ్రంథాలయం నందు సుమారు 17 వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి దాంట్లో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ పుస్తకాలు కూడా అందుబాటులో ఉన్నాయి. వాటిని పాఠకులు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు ఇంకేమన్నా అదనంగా పుస్తకాలు కావాలన్నా తిరుపతి లోని ప్రథమ శ్రేణి గ్రంథాలయం నుంచి కూడా 15 రోజులకు ఒకసారి ముఖ్యమైనటువంటి పుస్తకాల తీసుకువచ్చి కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పిల్లలకి అందుబాటులో ఉంచాలని స్థానిక గ్రంథాల అధికారిని ఆదేశిస్తున్నామని అన్నారు గ్రంథాలయాలు సరస్వతి దేవి నిలయాలు వాటిని వినియోగించుకుని విద్యార్థి దశనించే పుస్తక పట్టణం వైపు మొగ్గ చూపాలని చైర్మన్ కోరారు అదేవిధంగా రేణిగుంట శాఖా గ్రంథాలయం సంబంధించి రాష్ట్రం లోని కూటమిప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ సారధ్యంలో గ్రంథాలయంలో యాప్ తీసుకురావడం జరిగింది దాన్ని రీడర్స్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పిల్లలు లాగిన్ అయి వినియోగించుకోవాలని కోరారు అదేవిధంగా గ్రంథాలయంలో పుస్తకాలనుటివి వాటిలో డిజిటలైజేషన్ చేయడం జరుగుతుంది అదేవిధంగా ఏ పుస్తకాల అవసరం అనే విషయాన్ని యాప్ ద్వారానే తెలుసుకోవచ్చని విషయాన్ని పాఠకులకు విద్యార్థులకు తెలియపరుస్తున్నాం అని గురువారెడ్డి అన్నారు గ్రంథాలయాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యా మంత్రి నారా లోకేష్ నిన్నటి రోజు శాసనసభలో వేదిక దిశా నిర్దేశం చేయడానికి ఈరోజు మనం మీడియాలో పత్రికల్లో చూడడం జరిగింది దాన్ని స్వాగతిస్తున్నాం దానిపై హర్షం వ్యక్తం చేస్తున్నామని చైర్మన్ గురవారెడ్డి అన్నారు గ్రంథాల అధికారిని మీ పరిధిలో ఉన్నటువంటి బీడీసీలు గుత్తి వారి పల్లి వెదర్లచెరువు గురువ రాజు పల్లి పాపానాయుడు పేట కొత్త మంగళం గ్రామాల్లో ఉన్నటువంటి బీడీసీల( గ్రామీణ గ్రంథాలయాలు)పనితీరు గురించి వివరాలు స్థానిక గ్రంథాలయ అధికారి ద్వారా చైర్మన్ తెలుసుకొని వారికి పేపర్లు పుస్తకాలు అందుబాటులో ఉంచాలని వాటిని మెరుగ్గా పనిచేసే గ్రామీణ స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించాలని చైర్మన్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురువారెడ్డితో పాటు గ్రంథాల అధికారి నాగరాణి పాల్గొన్నారు.

# ఉభయం సొమ్ము పెంపుదలపై ట్రస్ట్ బోర్డు సభ్యులతో చర్చించే నిర్ణయం తీసుకున్నాం

## సురుటుపల్లి ఆలయ ధర్మకర్తలి మండలి చైర్మన్ పద్మనాభ రాజు



ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం. వచ్చే ఏడాది నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఉభయదారులు చెల్లించే సొమ్మును 35 వేల నుంచి ఒక లక్ష రూపాయల పెంపుదల విషయంలో ట్రస్ట్ బోర్డు సభ్యులతో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నామని తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పద్మనాభరాజు స్పష్టం చేశారు. ఉభయం సొమ్ము పెంపుదల ఏకపక్షంగా తగదంటూ సురుటుపల్లి మాజీ ఆలయ చైర్మన్, వైయస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏవీఎం మునిశేఖర్ రెడ్డి పత్రిక సమావేశంలో విమర్శించారు. ఈ నేపథ్యంలో దీనిపై గురువారం సురుటుపల్లి చైర్మన్ కార్యాలయంలో ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు అధ్యక్షతన,ఈవో లత పర్యవేక్షణలో ధర్మకర్తల మండలి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మనాభరాజు మాట్లాడుతూ జూలై 26వ తేదీన జరిగిన ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో ఉభయం సొమ్ము పెంచడానికి తీర్మానించామన్నారు. ఇందుకు అనుగుణంగా ఉభయదారులు కూడా వ్రాతపూర్వకంగా వారి అంగీకారం తెలపాలని లేఖలు రాయడం జరిగిందన్నారు. ఉభయం సొమ్ము ఒక లక్ష రూపాయలు చెల్లింపులో ఇబ్బందులు ఉన్నట్లయితే మరో ఉబయదారునికి అవకాశం ఇచ్చి 50,000 చొప్పున చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఇందులో వాహన ఉభయదారులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో ప్రస్తుతం ఉభయదారులు తెలుస్తున్న 35 వేల రూపాయలు చాలడం లేదన్నారు. ఈ క్రమంలో దేవాలయానికి వచ్చే సొమ్మును కూడా ఖర్చు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. పూజా సామాగ్రి ధరలన్నీ కూడా భారీగా పెరగడం,ఒక టెంకాయ కోసం వంద రూపాయలు చెల్లించే పరిస్థితి ఉన్నందువల్ల ఉభయం సొమ్మును పెంచక తప్పడం లేదన్నారు. పైగా పెంచలకోన దేవాలయంలో గత ఏడాది ఉభయం సొమ్మును ఎనిమిది వేల నుంచి ఒకటిన్నర లక్ష పెంచారన్నారు. దేవాలయ ఉత్సవాలలో ఉభయదారుల నుంచి సొమ్ము వసూళ్లలో దేవాదాయ కమిషనర్కు సంబంధం లేదన్నారు. పైగా ఈసారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ప్రచురించక ముందే ఉభయ దారులు నిర్దేశించిన సొమ్మును చెల్లించి రసీదు తీసుకోవాలన్నారు. అయితే ఉభయం సొమ్ము పెంపుదలపై ఆలయ మాజీ చైర్మన్ రాద్ధాంతం చేయడం తగదన్నారు. ఆలయ పవిత్రతను దెబ్బ తీసేల మీడియా ముందుకు రావడం సమంజసం కాదన్నారు. పనులు పూర్తికాకమునుపే శిలాఫలకాలు వేసుకోవడంలో ఆంతరమేమిటో బోధపడడం లేదన్నారు. 1340లో ఆలయాన్ని నిర్మించిన హరిహర బుక్కరాయలు కూడా శిలాఫలకం వేసుకోలేదని ఆయన గుర్తు చేశారు. రెండు పర్యాయాలు చైర్మన్గా ఉన్న ఆలయ పుష్కరిణి కోసం గత దశాబ్ద క్రితం గుంతలు తీసి వదిలివేయడంతో దాన్ని పూడ్చడానికి దేవాలయ నిధులను ఖర్చు చేసే దుస్థితి వచ్చింది అన్నారు. తమ పాలకమండలి పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మాడ వీధిలో సిమెంటు రోడ్డు నిర్మించామన్నారు. రథం పనులు పూర్తి చేసి రథోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే ఆలయాన్ని సందర్శిస్తున్న భక్తులకు ప్రతిరోజు 200 మందికి అన్నదాన వినియోగం జరుగుతున్నట్టు గుర్తు చేశారు. తమకు స్వామివారి సేవలే ముఖ్యమని,సామాన్య భక్తులే మాదిరిగానే క్యూ లైన్ లో వెళ్లి స్వామివారిని దర్శించుకుంటానని ఆయన చెప్పారు. ఉభయదారులుగా వ్యవహరిస్తున్న కొందరు ఉభయం సొమ్ము బకాయిలు రావలసి ఉందన్నారు. బకాయలు వసూలు గాను అవసరమైన చర్యలు చేపట్టాలని ఇప్పటికే ఆలయ ఈవోను కోరామన్నారు. ఆలయ పవిత్రతను కాపాడే విధంగా, అభివృద్ధికి నిర్మాణాత్మక సూచనలు సలహాలు ఇస్తే స్వీకరిస్తామన్నారు. ఉభయదారుల సొమ్ము పెంపుదలకు సంబంధించి పునర్ఆలోచన చేసే ప్రసక్తే లేదన్నారు. ఈ సమావేశంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు హంస, హేమంత్ కుమార్,నాగభూషణ అమ్మ,నెల్సన్ మండేల తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరు శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో వైభవంగా నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్ తిరుచానూరు: స్థానిక తిరుచానూరులోని శ్రీ శ్రీ శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో సతీ సమేత, వాహన సమేత నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపనతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. విశిష్ట వేదపండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో నవగ్రహ దేవతలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించి, వేద మంత్రోచ్చారణల మధ్య విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. సూర్యుడు, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురుడు, శుక్రుడు, శని, రాహువు, కేతువులకు సంబంధించిన నవగ్రహ విగ్రహాలను సతీ సమేతంగా, ఆయా వాహనాలతో ప్రతిష్ఠించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని కూడా శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నందమూరి శేషయ్య, సుబ్రమణ్యం, ప్రభాకర్, ఆదినారాయణ, నేదనూరి విజయకుమార్, రమేష్ తదితరులతో పాటు ఆలయ కార్యవర్గ సభ్యులు, వేదపండితులు, దాతలు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ దత్తాత్రేయ స్వామివారిని, నవగ్రహ దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, భక్తుల ఆధ్యాత్మిక నినాదాలతో ఆలయ పరిసరాలు భక్తిమయంగా మారాయి. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నందమూరి శేషయ్య మాట్లాడుతూ, శ్రీ దత్తాత్రేయ స్వామివారి ఆలయ ప్రాంగణంలో సతీ సమేత, వాహన సమేత నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన చేయడం ద్వారా భక్తులకు ఒకే ప్రాంగణంలో దత్తాత్రేయ స్వామివారితో పాటు నవగ్రహ దేవతలను దర్శించుకునే అవకాశం కలిగిందన్నారు. భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అనుగుణంగా ఆలయంలో మరిన్ని ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడంపై ఆలయ నిర్వాహకులు, కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతిష్ఠాపన కార్యక్రమానికి సహకరించిన వేదపండితులు, భక్తులు, దాతలు, ఆలయ సిబ్బంది, నిర్వాహకులు మరియు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆలయ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దోమల నిర్మూలన పై చెన్నూరులో ర్యాలీ



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెన్నూరు నందు దోమల వలన దోమల వలన కలుగు అనర్థాలు తీసుకోవాల్సిన నివారణ చర్యలు నిర్మూలనా చర్యలు పై ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రజలకు అవగాహన కల్పించినారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పట్ల అపర్ మొత్తం గా ఉండాలని ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే పాటించాలని ఇంటి చుట్టుపక్కల నీరు నిలవకుండా చూడాలని మరియు వంటి మొత్తం కప్పునట్లుగా దుస్తులు ధరించాలని రాత్రులు దోమతెరలు వాడాలని డాక్టర్ ప్రజలకు చూచింది పురవీధుల్లో నిర్వహించిన ర్యాలీలో ఆరోగ్యమే మహాభాగ్యం దోమతెర వాడండి ఆరోగ్యంగా ఉండండి చిన్న దోమ పెద్ద ప్రమాదం నిల్వ నీళ్లు దోమలకు పుట్టినిల్లు మన ఆరోగ్యం మన చేతుల్లో అవగాహన మనలో ఉంటే దూరం దూరం అనే నినాదాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున ఆశా కార్యకర్తలు ఏఎన్ఎం లు ఎం ఎల్ హెచ్ పి లు డాక్టర్ జ్యోతి సి హెచ్ ఓ సంపూర్ణమ్మ ఎంపీహెచ్వో వరప్రసాద్ పబ్లిక్ హెల్త్ నర్స్ పాల్గొన్నారు. ఈ ర్యాలీహెల్త్ సూపర్వైజర్ మస్తానయ్య ఆధ్వర్యంలో సాగింది

# ఎంతోమంది పేద ప్రజలకు చేయూత అందించిన సిద్ధారెడ్డి జనార్ధన్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, గూడూరు పట్టణంలోని సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కీర్తిశేషులు సిద్ధారెడ్డి జనార్దన్ రెడ్డి 89వ జయంతి సందర్భంగా వారి ధర్మపత్ని తూర్పు కనుపూరు ముత్యాలమ్మ ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ సిద్ధారెడ్డి ఇంద్రసేనారెడ్డి, వారి కుమారులు వెంకట సుధీర్ రెడ్డిల దాతృత్వంతో పట్టణంలోని సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అల్పాహారం అందజేశారు. అలాగే ప్రభుత్వ ఏరియా వైద్యశాల నందు బాలింతలకు బెడ్లు, పళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి ప్రజేంద్రరెడ్డి మాట్లాడుతూ...ఎంతోమంది పేద ప్రజలకు చేయూత అందించిన మహోన్నతమైన వ్యక్తి సిద్ధారెడ్డి జనార్ధన్ రెడ్డి అని, అళగనాథ స్వామి దేవస్థానం చైర్మన్గా విశిష్టమైన సేవలను అందించారని, టిటిడి కి మార్గదర్శకులుగా ఉండి విలువైన సలహాలను అందజేసి ఆలయ అభివృద్ధికి కృషి చేశారని,వారు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దశరథ రామిరెడ్డి, మండి శ్రీనివాసులు రెడ్డి, గోపాల్ యాదవ్,ధనుంజయ రెడ్డి, సనత్ కుమార్ రెడ్డి, సిద్ధారెడ్డి, హరినాథ్ రెడ్డి, శారదా రెడ్డి, సురేష్ రెడ్డి, కిషోర్ రెడ్డి, ఆర్.ఎం.ఓ డాక్టర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసీ విద్యతో అపార ఉద్యోగ అవకాశాలు



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రపురం మండలంవెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో గురువారం నాడు కళాశాల ట్రైనింగ్ ః ప్లేస్మెంట్ సెల్ మరియు ఐడిఏసి ఆధ్వర్యంలో " క్యాంపస్ నుంచి కార్పొరేట్ " అనే అంశంపై కెరీర్ గైడెన్స్ సెషన్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విజన్ టెక్ గ్రూప్ వ్యవస్థాపకులు వినయ్ తేజ మరియు అంజన్ కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వినయ్ తేజ మాట్లాడుతూ శౌర్యసీ విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు పరిశ్రమ అవసరాలకు అతుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే మెరుగైన కెరీర్ అవకారాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజన్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్ డెవలప్మెంట్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని హెల్త్ కేర్ రంగంలో ఫార్మాసిస్టులు పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలఅకడమిక్ డైరెక్టర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, ప్లేస్మెంట్ కో- ఆర్డినేటర్ మల్లికార్జున, బోధని సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సెషన్ లో పరిశ్రమకు అవసరమైన వైపుణ్యాలు, కెరీర్ అవకాశాలు - వేతన ప్యాకేజీల, ఫార్మసీ విద్యార్థుల కరీర్ రోడ్ మ్యాప్ వంటి అంశాల పై మార్గదర్శనం చేసారు.



# నేడు శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం

(ఇసక పల్లి శివ ప్రసాద్ శర్మ)

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

పూజా సామగ్రి:

పసుపు, కుంకుమ, పండ్లు, పూలు, తమలపాకులు, అగరువత్తులు, వక్కలు, కర్పూరం, గంధం, అక్షింతలు, కొబ్బరికాయలు, కలశము, కలశ వస్త్రము (రవికల గుడ్డ).

అమ్మవారి ప్రతిమ లేక విగ్రహము లేక ఫోటో పంచామృతములు: ఆవుపాలు, ఆవు పెరుగు, ఆవునెయ్యి, తేనె, పంచదార

తోరము: తొమ్మిది ముడులు వేసిన తోరము. దారానికి పసుపు రాసి ఒక్కొక్క పూవు పెట్టి ఒక్కొక్క ముడి వేయవలెను. తొమ్మిది తోరములు కావాలి. ఒకటి అమ్మవారికి, ఒకటి మీకు, మిగతావి ముత్తయిదువలకు.

పసుపు ముద్దతో వినాయకుడిని చేయవలెను. ఒక పీటమీద కొద్దిగా బియ్యము పరచి, పూర్ణకుంభంలో (వెండి/ఇత్తడి/రాగి/కంచు చెంబులో) కొత్త బియ్యము వేసి, మర్రియిగుళ్ళ గాని, మామిడి ఆకులు గాని, అవి దొరకకపోతే తమలపాకులు గానీ వేసి, ఆ కుంభం మీద కొత్త రవికల గుడ్డ చుట్టిన కొబ్బరికాయ ఉంచి దానిని పీట మీద మధ్యగా ఉంచి, పూజకు సిద్ధం చేయాలి.

పూజావిధానం:

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం!
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే!!

దీపము వెలిగించాలి.

ఆచమ్య: కేశవాయ స్వాహా, నారాయణాయ స్వాహా, మాధవాయ స్వాహా, గోవిందాయ నమః, విష్ణవే నమః, మధుసూదనాయ నమః, త్రివిక్రమాయ నమః, వామనాయ నమః, శ్రీధరాయ నమః, హృషీకేశాయ నమః, పద్మనాభాయ నమః, దామోదరాయనమః, సంకర్షణాయ నమః, వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః, అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః, అధోక్షజాయ నమః, నారసింహాయ నమః, అచ్యుతాయ నమః, జనార్దనాయ నమః, ఉపేంద్రాయ నమః, హరయే నమః, శ్రీకృష్ణాయ నమః..

శ్లో!! ఉత్తిష్ఠన్తు భూతపిశాచాః యేతేభూమి భారకాః!
ఏతేషాం అవిరోధేన బ్రహ్మకర్మ సమారభే!!
(అని అక్షతలు వాసన చూచి తమ యెడమప్రక్కన పడవేయవలెను.)

మమ ఉపాత్త దురితయక్షయ ద్వారా శ్రీ పరమేశ్వరీ ముద్దిశ్య శ్రీ పరమేశ్వరీ ప్రీత్యర్థం శుభే శోభన ముహూర్తే శ్రీ మహావిష్ణురాజ్ఞయా ప్రవర్తమానస్య ఆద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేతవరాహ కల్పే వైవస్వతమన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే మేరోః దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే గంగాగోదావర్యోర్మధ్య ప్రదేశే... సమస దేవతా బ్రాహ్మణ హరిహ సన్నిధౌ అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన .......సంవత్సరే ....ఆయనే..... ఋతౌ... మాసే.....పక్షే....తిథౌ.....వాసరే శుభనక్షత్ర శుభయోగ శుభకరణ ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ అస్మాకం సహ కుటుంబానాం క్షేమస్థైర్య ధైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం ధర్మార్థ కామ మోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యార్థం ఇష్ట కామ్యార్థ సిద్ధ్యర్థం, సత్సంతాన సౌభాగ్య శుభఫలావాప్త్యర్థం శ్రీ వరలక్ష్మీ ముద్దిశ్య శ్రీ వరలక్ష్మీ ప్రీత్యర్థం యావచ్ఛక్తి, ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే! తదంగత్వేన కలశపూజాం కరిష్యే!

అని సంకల్పము చేసి కలశమునకు గంధాక్షతలు పెట్టి, పుష్పమును కలశములో నుంచి, చేతితో కలశమును మూసి ఈ క్రింది శ్లోకమును చదువవలెను.

శ్లో!!కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రః సమాశ్రితః
మూలే తత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృ గణాః స్మృతాః!!

కుక్షౌతు సాగరాః సర్వే సప్తద్వీపా వసుంధరా!
ఋగ్వేదోథయజుర్వేదః, సామవేదోహ్యథర్వణః!
అఙ్గైశ్చ సహితాః సర్వే కలశాంబు సమాశ్రితాః!
ఆయాంతు శ్రీ వరలక్ష్మీ పూజార్థం దురితక్షయ కారకాః
గంగేచ, యమునేచైవ గోదావరి సరస్వతీ!
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు!!
కలశోదకేన దేవమాత్మానాం, పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య!!

(కలశములోని ఉదకమును పుష్పముతో దేవునిపైన, తమ పైన, పూజాద్రవ్యములపైన చల్లవలెను.)

కళ్యాణీ కమలనిలయే కామితార్థ ప్రదాయినీ!
యావత్వాం పూజయిష్యామి శుభదే సుస్థిరోభవ!!
(అని ప్రార్థిమ్చి దేవునిపై పుష్పము నుంచవలెను)

అథ ధ్యానమ్:

పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే!
నారాయణ ప్రియే దేవీ సుప్రీతా భవ సర్వదా!!
క్షీరోదార్ణవ సంభూతే కమలే కమలాలయే!
సుస్థిరో భవమే గేహే సురాసుర నమస్కృతే!!

లక్ష్మీంక్షీర సముద్ర రాజతనయాం
శ్రీరంగధామేశ్వరీం!
దాసీభూత సమస్త దేవ వనితాం
లోకైక దీపాంకురాం!
శ్రీమన్మంద కటాక్షలబ్ధ విభవ బ్రహ్మేంద్ర
గంగాధరాం!
త్వామ్ త్రైలోక్య కుటుంబినీం సరసిజామ్
వందే ముకుంద ప్రియామ్!!

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, ధ్యాయామి!

ఆవాహనం: సర్వమంగళ మాంగళ్యే విష్ణువక్షస్థలాలయే!
ఆవాహయామి దేవీత్వామ్ సుప్రీతా భవసర్వదా!!

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, ఆవాహయామి!

ఆసనమ్:

సూర్యాయుత నిభస్ఫూర్తే స్ఫురద్రత్న విభూషితే!
సింహాసనమిదం దేవీ గృహ్యతాం సురపూజితే!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, రత్నఖచిత సింహాసనం సమర్పయామి.

పాద్యమ్:

సువాసిత జలం రమ్యం సర్వతీర్థ సముద్భవమ్!
పాద్యం గృహాణ దేవీ త్వం సర్వదేవ నమస్కృతే!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, పాదయోః పాద్యం సమర్పయామి!

అర్ఘ్యమ్:

శుద్ధోదకమ్ చ పాత్రస్థం గంధపుష్పాది మిశ్రితమ్!
అర్ఘ్యం దాస్యామి తే దేవీ గృహాణ సురపూజితే!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః,హస్తయోః అర్ఘ్యం సమర్పయామి!

ఆచమనీయం:

సువర్ణ కలశానీతం చందనాగరు సంయుతమ్!
గృహాణాచమనం దేవీ మయాదత్తం శుభప్రదే!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, ముఖే ఆచమనీయం సమర్పయామి

పంచామృత స్నానం:

పయోదధి ఘృతోపేతం శర్కరా మధుసంయుతమ్!
పంచామృత స్నానమిదం గృహాణ కమలాలయే!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, పంచామృత స్నానం సమర్పయామి

శుద్ధోదక స్నానం:

గంగాజలం మయానీతం మహాదేవ శిరస్థితమ్!
శుద్ధోదక స్నానమిదం గృహాన హరివల్లభే!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, శుద్ధోదక స్నానం సమర్పయామి

వస్త్రం:

సురార్చితాంఘ్రి యుగళేదుకూల వసనప్రియే!
వస్త్రయుగ్మం ప్రదాస్యామి గృహాన భువనేశ్వరీ!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, వస్త్రయుగ్మం సమర్పయామి

యజ్ఞోపవీతం:

తప్తహేమకృతం సూత్రం ముక్తాదామ విభూషితమ్!
ఉపవీతమిదం దేవీ గృహాణ త్వం శుభంకరీ!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, యజ్ఞోపవీతం సమర్పయామి

గంధం:

కర్పూరాగరు కస్తూరీ రోచనాదిభిరన్వితమ్!
గంధం దాస్యామ్యహం దేవీ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, గంధం విలేపయామి

అక్షతలు:

అక్షతాన్ ధవళాన్ దేవీ శాలీయాన్ తండులాన్ శుభాన్!
హరిద్రాకుంకుమోపేతం గృహ్యతామబ్ధిపుత్రికే!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, అక్షతాన్ సమర్పయామి

ఆభరణం:

కేయూర కంకణే దివ్యే హారనూపుర మేఖలాః!
విభూషణాన్యమూల్యాని గృహాణ ఋషిపూజితే!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, ఆభరణాని సమర్పయామి

పుష్పం:

మల్లికాజాజి కుసుమైః చంపకైర్వకుళైస్తథా!
శతపత్రైశ్చ కల్హారైః పూజయామి హరిప్రియే!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, పుష్పైః పూజయామి

అథాంగపూజా!

ఓం చంచలాయై నమః పాదౌ పూజయామి
ఓం చపలాయై నమః జానునీ పూజయామి
ఓం పీతాంబరధరాయై నమః ఊరుం పూజయామి
ఓం కమలవాసిన్యై నమః కటిం పూజయామి
ఓం పద్మాలయాయై నమః నాభిం పూజయామి
ఓం మదనమాత్రే నమః స్తనౌ పూజయామి
ఓం లలితాయై నమః భుజద్వయం పూజయామి
ఓం కంబుకంఠ్యై నమః కంఠం పూజయామి
ఓం సునాసికాయై నమః నాసికాం పూజయామి
ఓం సుముఖ్యై నమః ముఖం పూజయామి
ఓం శ్రియై నమః ఓష్ఠౌ పూజయామి
ఓం సునేత్రే నమః నేత్రం పూజయామి
ఓం రమాయై నమః కర్ణౌ పూజయామి
ఓం కమలాయై నమః శిరః పూజయామి
ఓం వరలక్ష్మ్యై నమః సర్వాణ్యంగాని పూజయామి

శ్రీ మహాలక్ష్మీ ప్రీత్యర్థం అష్టోత్తర శతనామ పూజాం కరిష్యే

అని సంకల్పము చేసి అష్టోత్తర నామపూజ పసుపు కుంకుమలతో గాని, పుష్పములతో గానీ చేయవలెను.

శ్రీలక్ష్మీ అష్టోత్తర శతనామావళిః

ఓం విష్ణుపత్న్యై నమః
ఓం ప్రసన్నాక్ష్యై నమః (100)
ఓం నారాయణ సమాశ్రితాయై నమః
ఓం దారిద్ర్య ధ్వంసిన్యై నమః
ఓం సర్వోపద్రవ వారిణ్యై నమః
ఓం నవదుర్గాయై నమః
ఓం మహాకాళ్యై నమః
ఓం బ్రహ్మ విష్ణు శివాత్మికాయై నమః
ఓం త్రికాల జ్ఞన సంపన్నాయై నమః
ఓం భువనేశ్వర్యై నమః (108)

శ్రీ మహాలక్ష్మీ అష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి

దశాంగం గుగ్గులోపేతం సుగంధం చ మనోహరమ్!
ధూపం దాస్యామి దేవేశీ గృహ్యతాం పుణ్యగంధినీ!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, ధూపమాఘ్రాపయామి

అగరువత్తి వెలిగించి ధూపము చూపవలెను

ఘృతాక్తవర్తి సంయుక్తం అంధకార వినాశకమ్!
దీపం దాస్యామి తేదేవీ గృహాణ ముదితోభవ!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, దీపం దర్శయామి



(దీపము చూపవలెను)

నైవేద్యం షడ్రసోపేతం దధిమద్వాజ్య సంయుతం!
నానాభక్ష్య ఫలోపేతం గృహాణ హరివల్లభే!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, నైవేద్యం సమర్పయామి

నివేదనము చేసి నీటిని వదలవలెను.

పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతమ్!
కర్పూరచూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, తాంబూలం సమర్పయామి

నీరాజనం సమానీతం కర్పూరేణ సమన్వితమ్!
తుభ్యం దాస్యామ్యహం దేవీ గృహ్యతాం విష్ణువల్లభే!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, అనందమంగళ నీరాజనం సందర్శయామి

నీరాజనానంతరం శుద్ధ ఆచమనం సమర్పయామి

పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే
నారాయణ ప్రియే దేవీ సుప్రీతో భవసర్వదా!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః,మంత్రపుష్పాణి సమర్పయామి

పుష్పము అక్షతలు ఉంచవలెను

యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ!
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, ప్రదక్షిణం సమర్పయామి

పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవ
త్రాహిమాం కృపయాదేవీ శరణాగత వత్సలే!!
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణమ్ మమ!
తస్మాత్ కారుణ్య భావేన రక్షరక్ష జనార్దనీ!!
నమస్త్రైలోక్య జననీ నమస్తే విష్ణు వల్లభే
పాహిమాం భక్తవరదే వరలక్ష్మీ నమోనమః!!
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః, నమస్కారాన్ సమర్పయామి

తోరగ్రంథి పూజా!

ఓం కమలాయై నమః - ప్రథమ గ్రంథిం పూజయామి
రమాయై నమః - ద్వితీయ గ్రంథిం పూజయామి
లోకమాత్రే నమః - తృతీయ గ్రంథిం పూజయామి
విశ్వజనన్యై నమః - చతుర్థ గ్రంథిం పూజయామి
వరలక్ష్మీ నమః - పంచమ గ్రంథిం పూజయామి
క్షీరాబ్ధి తనయాయై నమః - షష్ఠమ గ్రంథిం పూజయామి
విశ్వసాక్షిణ్యై నమః - సప్తమ గ్రంథిం పూజయామి
చంద్ర సహోదర్యై నమః - అష్టమగ్రంథిం పూజయామి
వరలక్ష్మ్యై నమః - నవమ గ్రంథిం పూజయామి

ఈ క్రింది శ్లోకము చదువుతూ తోరము కట్టుకొనవలెను.

శ్లో!! బధ్నామి దక్షిణే హస్తే నవసూత్రం శుభప్రదం
పుత్రపౌత్రాభివృద్ధించ సౌభాగ్యం దేహిమే రమే

వరలక్ష్మీ వ్రత కథ

సూత పౌరాణికుండు శౌనకుడు మొదలగు మహర్షులను జూచి యిట్లనియె -- మునివర్యులారా! స్త్రీలకు సర్వ సౌభాగ్యములు గలుగునట్టి యొక వ్రతరాజంబును పరమేశ్వరుడు పార్వతీదేవికి జెప్పె దానిం చెప్పెద వినుండు, కైలాస పర్వతమున వజ్ర వైడూర్యాది మణిమయ ఖచితంబగు సింహాసనంబునందు పరమేశ్వరుడు కూర్చుండి యుండ పార్వతి పరమేశ్వరునకు నమస్కరించి దేవా! లోకమున స్త్రీలు యే వ్రతం బొనర్చిన సర్వ సౌభాగ్యంబులు, పుత్ర పౌత్రాదులం గలిగి సుఖంబుగ నుందురో అట్టి వ్రతం నా కానతీయవలయు" ననిన పరమేశ్వరుండిట్లనియె. ఓ మనోహరీ! స్త్రీలకు పుత్రపౌత్రాది సంపత్తులు గలుగంజేయం వరలక్ష్మీ వ్రతంబను నొక వ్రతంబు గలదు. ఆ వ్రతంబును శ్రావణమాస శుక్లపక్ష పూర్ణిమకు ముందుగ వచ్చెడి శుక్రవారము నాడు జేయవలయుననిన పార్వతీదేవి యిట్లనియె. ఓ లోకారాధ్యా! నీ వానతిచ్చిన వరలక్ష్మీ వ్రతంబు నెట్లు చేయవలెను? ఆ వ్రతంబునకు విధియేమి? ఏ దేవతను పూజింపవలయును? పూర్వం బెవ్వరిచే నీ వ్రతంబాచరింపబడియె? దీనినెల్ల వివరంబుగా వివరింపవలయునని ప్రార్థించిన పరమేశ్వరుడు పార్వతీదేవిని గాంచి ఓ కాత్యాయనీ! వరలక్ష్మీ వ్రతమును సవిస్తరముగ జెప్పెద వినుము. మగధ దేశంబున కుండినంబను నొక పట్టణము గలదు. ఆ పట్టణము బంగారు ప్రాకారముల తోడను, బంగారు గోడలు గల యిండ్లతోనూ గూడియుండెను. అట్టి పట్టణము నందు చారుమతి యనునొక బ్రాహ్మణ స్త్రీ గలదు. ఆ వనితామణి భర్తను దేవునితో సమానముగ దలచి ప్రతి దినంబును ఉదయంబున మేల్కాంచి స్నానంబుచేసి పుష్పంబులచే భర్తకు పూజచేసి పిదప అత్తమామలకు ననేక విధంబులైన యుపచారంబులను చేసియు ఇంటి పనులను జేసికొని మితముగా ప్రియముగాను భాషించుచుండెను. ఇట్లుండ అమ్మహా పతివ్రతయందు వరలక్ష్మికి అనుగ్రహము గలిగి యొకనాడు స్వప్నంబున ప్రసన్నమై "ఓ చారుమతీ, నేను వరలక్ష్మీ దేవిని. నీయందు నాకు అనుగ్రహము గలిగి ప్రత్యక్షమైతిని. --శ్రావణ శుక్ల పూర్ణిమకు ముందుగా వచ్చెడి శుక్రవారమునాడు నన్ను పూజించిన నీవు కోరిన వరంబులు నిచ్చెదనని వచించిన చారుమతీ దేవి స్వప్నములోనే వరలక్ష్మీ దేవికి ప్రదక్షిణ నమస్కారములు చేసి 'నమస్తే సర్వలోకానాం జనన్యై పుణ్యమూర్తయే!

శరణ్యే త్రిజగద్వంద్యే విష్ణు వక్షస్థలాలయే!! అని అనేక విధంబుల స్తోత్రము చేసి ఓ జగజ్జననీ! నీ కటాక్షంబు కలిగెనేని జనులు ధన్యులుగను, విద్వాంసులుగను సకల సంపన్నులు గను నయ్యెదరు. నేను జన్మాంతరంబున జేసిన పుణ్య విశేషమున మీ పాదదర్శనము నాకు గలిగినదని జెప్పిన వరలక్ష్మీ సంతోషంబు జెంది, చారుమతికి ననేక వరములిచ్చి యంతర్థానంబు నొంద చారుమతి తక్షణంబున నిదుర మేల్కొని యింటికి నాలుగు ప్రక్కలం జూచి వరలక్ష్మీ దేవిని గానక ఓహో! మనము కలగంటిమని స్వప్న వృత్తాంతము భర్తకు మామగారికి మొదలయిన వాండ్రతో జెప్పగా వారు ఈ స్వప్నము మిగుల ఉత్తమమయునదని శ్రావణ మాసంబు వచ్చినతోడనే వరలక్ష్మీ వ్రతం బావశ్యంబుగ జేయవలసిందని జెప్పిరి.

చారుమతి స్వప్నంబు విన్న స్త్రీలును శ్రావణమాసం ఎప్పుడు వచ్చునాయని ఎదురు చూచుచుండిరి. ఇట్లుండగా వీరి భాగ్యోదయంబు వలన శ్రావణ మాస పూర్ణిమకు ముందు వచ్చెడి శుక్రవారము వచ్చెను. అంత చారుమతియు మొదలగు స్త్రీలందరును ఈ దినంబే గదా వరలక్ష్మీ దేవి చెప్పిన దినంబని యుదయంబుననే మేల్కాంచి స్నానాదుల జేసి చిత్ర వస్త్రంబులను గట్టుకొని చారుమతీదేవి గృహంబున నొక ప్రదేశమునందు గోమయంబుచే నలికి మంటపం బేర్పరచి యందొక ఆసనంబువైచి దానిపై కొత్తబియ్యం బోసి మర్రి చిగుళ్ళు మొదలగు పంచపల్లవంబులచేత కలశంబేర్పరచి యందు వరలక్ష్మీదేవిని ఆవాహనము చేసి చారుమతి మొదలగు స్త్రీలందరూ మిగుల భక్తియుక్తులై సాయంకాలంబున "పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే! నారాయణ ప్రియే దేవి సుప్రీతా భవసర్వదా!!" అను శ్లోకముచే ధ్యానావాహనాది షోడశోపచార పూజలం చేసి తొమ్మిది సూత్రములు గల తోరంబును దక్షిణహస్తమునకు గట్టుకొని వరలక్ష్మీదేవికి నానావిధ భక్ష్య భోజ్యంబులను నివేదన జేసి ప్రదక్షిణము జేసిరి. ఇట్లొక ప్రదక్షిణము జేయగానే ఆ స్త్రీలందరికీ కాళ్ళయందు ఘల్లుఘల్లుమను నొక శబ్దము కలిగెను. అంత కాళ్ళకు జూచుకొనిన గజ్జెలు మొదలగు నాభరణములు కలిగియుండ చారుమతి మొదలగు స్త్రీలందరునూ ఓహో! వరలక్ష్మీదేవి కటాక్షం వలన గల్గినవని పరమానందంబు నొంది మరియొక్క ప్రదక్షిణంబు జేయగా హస్తములందు దగద్ధగాయమానంబుగా మెరయుచుండ నవరత్న ఖచితంబులైన నాభరణములుండుట గనిరి. ఇంక చెప్పనేల మూడవ ప్రదక్షిణంబు గావించిన తోడనే ఆ స్త్రీలందరూ సర్వభూషణాలంకృతులైరి. చారుమతి మొదలగు నా స్త్రీల గృహంబులెల్ల స్వర్ణమయంబులై రథ గజ తురగ వాహనములతో నిండియుండెను. అంత నా స్త్రీలను దోడ్కొని గృహంబులకు పోవుటకు వారి వారి యిండ్లనుండి గుర్రములు, ఏనుగులు, రథములు బండ్లును నా స్త్రీలు వరలక్ష్మీదేవిని పూజించి స్థలమునకు వచ్చి నిలిచియుండెను. పిదప చారుమతి మొదలగు స్త్రీలందరూ తమకు కల్పోక్తప్రకారముగా పూజచేయించిన బ్రాహ్మణోత్తముని గంధ పుష్పాక్షతలచే పూజించి పండ్రెండు కుడుములు వాయన దానం ఇచ్చి దక్షిణ తాంబూలము లొసంగి నమస్కారము చేసి ఆ బ్రాహ్మణోత్తమునిచే నాశీర్వాదంబు నొంది వరలక్ష్మీదేవికి నివేదన చేసి భక్ష్యాదులను బంధువులతో నెల్లరను భుజించి తమకొరకు వచ్చి కాచుకొని యుండు వాహనములపై యిండ్లకు బోవుచు ఒకరితో నొకరు ఓహో! చారుమతీదేవి భాగ్యంబేమని చెప్పవచ్చు. వరలక్ష్మీదేవి తనంతట స్వప్నములోకి వచ్చి ప్రత్యక్షం బాయెను. ఆ చారుమతీదేవి వలన కదా మనకిట్టి మహాభాగ్యం, సంపత్తులు గలిగెనని చారుమతీ దేవిని మిక్కిలి పొగుడుచు తమ తమ యిండ్లకు బోయిరి. పిదప చారుమతి మొదలగు స్త్రీలందరూ ప్రతి సంవత్సరంబును నీ వ్రతంబును చేయుచు పుత్రపౌత్రాభివృద్ధి గలిగి, ధనకనక వస్తు వాహనములతోడ గూడుకొని సుఖంబుగా నుండిరి. కావున ఓ పార్వతీ! యీ యుత్తమమైన వ్రతమును బ్రాహ్మణాది నాలుగు జాతుల వారును చేయవచ్చును. అట్లొనర్చిన సర్వ సౌభాగ్యంబులను గలిగి సుఖంబుగ నుందురు. ఈ కథను వినువారలకును, చదువు వారలకును వరలక్ష్మీ ప్రసాదము వలన సకల కార్యములు సిద్ధించును.

వాయన దానము:

శ్లో!! ఏవం సంపూజ్య కళ్యాణీం వరలక్ష్మీం స్వశక్తితః!
దాతవ్యం ద్వాదశాపూపం వాయనం హిద్విజాతయే!!

శ్లో!! ఇందిరా ప్రతిగృహ్ణాతు ఇందిరావై దదాతిచ
ఇందిరా తారకో బాభ్యాం ఇందిరాయై నమోనమః!!

## ఏర్పేడు జంక్షన్లో నరకయాతన అనుభవిస్తున్న స్కూల్ పిల్లలు

### పలుమార్లు హెచ్చరించిన పట్టించుకోని ఏపీఎస్ఆర్టీసీ అధికారులు



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం ఏర్పేడు జంక్షన్లో నరకయాతన అనుభవిస్తున్న ప్రయాణికులు శ్రీకాళహస్తి నుంచి తిరుపతికి వెళ్లే బస్సులు ఏర్పేడులో ఆపడానికి ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్లు కావచ్చు అదేవిధంగా కండక్టర్లకు గాని చాలా ఇబ్బందికరంగా ఆలోచిస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఏర్పేడులో మరి స్కూల్స్ కి కాలేజీలకి వెళ్లే టైంలో పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఎందుకంటే బస్సులు ఏర్పేడులో చాలావరకు ఆపడం లేదని ఇంటికి వెళ్లవలసిన టైం కంటే కూడా ఎక్కువ టైంలో వెళ్ళవలసి వస్తుందని ఏదో ఒక బస్సు ఆపినా కూడా ఆ బస్సులో ప్యాసింజర్స్ ఫుల్గా ఉన్నారని స్కూల్ పిల్లలను ఎక్కనివ్వకుండా పిల్లలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. దయచేసి శ్రీకాళహస్తి డిపో మేనేజర్ అదేవిధంగా ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది ఈ విషయం పైన క్షుణ్ణంగా ఆలోచన చేసి ప్రతిరోజు డిపో నుంచి బయలుదేరే బస్సు డ్రైవర్లకు, కండక్టర్లకు జాగ్రత్తలు సూచించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇదే విధంగా డ్రైవర్లు మరోసారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజలే బుద్ధి చెప్పవలసి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు.

## నవజీవన్ ఆర్గనైజేషన్ - సి.సి - పి.యు - ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో "మన సంస్కృతి కళా సంస్థ" వారిచే హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు దిశా విభాగం సహకారంతో గురువారం నవజీవన్ ఆర్గనైజేషన్ - సి.సి - పి.యు ప్రాజెక్టు ఆధ్వర్యంలో "ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" కార్యక్రమం ద్వారా మన సంస్కృతి కళా సంస్థ వారిచే హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సును నాయుడుపేట మండలం లోని తిమ్మాజి కండ్రిగ గ్రామం మరియు తుమ్మూరు గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మన సంస్కృతి కళా సంస్థ వారు మాట్లాడుతూ, హెచ్ఐవి/ ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, లక్షణాలు, అవి రాకుండా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధిగ్రస్తులు పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా ఎలాగ సమాజంలో కలిసి జీవించాలి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గురించి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కండోమ్ యొక్క ఉపయోగం గురించి, హెచ్ఐవి/ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏ.ఆర్.టి మందులు, ఎ.పి.శాక్స్ యాప్, క్యు.ఆర్ కోడ్, సెల్ఫ్ రిస్క్ అసెస్ మెంట్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలుపుతూ, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళా సంస్థ బృందం సభ్యులు కె. రెడ్డప్ప, యన్. సుబ్రహ్మణ్యం, పి. అంజయ్య, యస్. హరినాథ్, ప్రాజెక్టు మేనేజర్ కె. బాలాజి, ఎ.యన్.యమ్ జి. శ్రీలత, ఓ.ఆర్.డబ్ల్యూ లు యమ్. సాయి లక్ష్మి , పి. ధనలక్ష్మి, పి.ఇ లు మరియు 160 మంది ప్రజలు పాల్గొనడం జరిగింది.

## అమరావతి ఛాంపియన్షిప్ రాష్ట్రస్థాయి పోటీల గోడ పత్రికను ఆవిష్కరించిన శాప్ చైర్మన్ రవి నాయుడు..!

ప్రజాభూమిప్రతినిధి,తిరుపతి:( చంద్రగిరి)



తిరుపతి లోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో శాప్ చైర్మన్ రవి నాయుడు అమరావతి ఛాంపియన్షిప్ - 2026 రాష్ట్రస్థాయి పోటీలకు సంబంధించి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం 10 క్రీడాంశాల్లో అండర్-22 విభాగంలో క్రీడా పోటీలను నిర్వహించామని, అదే విధంగా ఈ సంవత్సరం అమరావతి ఛాంపియన్షిప్ ను మొత్తం 12 క్రీడాంశాల్లో అండర్-17, అండర్-23 విభాగాల్లో పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఛాంపియన్షిప్లో సుమారు 2 లక్షల మంది క్రీడాకారులు భాగస్వామ్యం కావడం రాష్ట్ర క్రీడా రంగంలో ఒక విశేషమైన ముందడుగు అని పేర్కొన్నారు. అలాగే, ఈ నెల 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు తిరుపతిలో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించనున్నట్లు శాప్ చైర్మన్ తెలిపారు. ఈ ఛాంపియన్షిప్ ను విజయవంతంగా నిర్వహించేందుకు క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు, వసతి, క్రీడా వేదికలు తదితర అన్ని ఏర్పాట్లను సమగ్రంగా చేపడుతున్నామని రవి నాయుడు వెల్లడించారు.

## 25 సంవత్సరాల దళితుల స్మశానానికి దారి సమస్యకు పరిష్కారం...

**- ఎం.కె పురం దళితులు కలిసి చందాలు వేసుకొని స్మశానం అభివృద్ధి...**



ప్రజా భూమి ప్రతినిధి శాంతిపురం.

. స్మశాన దారి సమస్యను పరిశీలించిన ఎమ్మార్పీఎస్ , భారతీయ అంబేద్కర్ సేన, దళిత నేతలు.... వివరాల్లోకెళితే కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం ముల్లూరు కృష్ణాపురం గ్రామంలోని సుమారు 30 కుటుంబాల దళితులకు గత 25 సంవత్సరాల నుండి ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు చేయడానికి దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భంలో గ్రామంలోని భారతీయ అంబేద్కర్ సేన మండల అధ్యక్షుడు మంజునాథ్ నాయకత్వంలో గ్రామస్తులందరినీ ఏకతాటి మీదకు తీసుకొచ్చి ఏదైతే దళిత స్మశాన వాటిక దారి సమస్య ఉందో దాన్ని సానుకూలంగా పరిష్కరిస్తూ, స్మశాన వాటికను అభివృద్ధి చేయడంలో భాగంగా గ్రామంలో ఉన్న దళిత కుటుంబాలు చందాలు వేసుకొని అభివృద్ధికి శ్రీకారం చుట్టారు, ఈ సందర్భంగా దారి సమస్యను స్మశాన అభివృద్ధిని పరిశీలించడానికి, దళిత ఉద్యమ నేత దేవరాజు మాదిగ, భారతీయ అంబేద్కర్ సేన స్టేట్ సెక్రటరీ బాలకృష్ణ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు పాపన్న మాదిగ, దళిత ఉద్యమ నేత జయచంద్ర, దళిత ఉద్యమ నాయకుడు మంజునాథ్ స్మశాన వాటిక మరియు దారిని పరిశీలించి గ్రామస్తులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో బాస్ నాయకుడు సుబ్రహ్మణ్యం, ఉదయ్, శివ, రామకృష్ణ, గుట్టపలప్ప,మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు..



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శుక్రవారం 21 ఆగష్టు 2026

# సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

- క్లెయిమ్స్, అభ్యంతరాలపై నిబంధనల మేరకు విచారణ చేపట్టాలి-జిల్లా ఎన్నికల రోల్ అబ్జర్వర్ మల్లికార్జున
- 21770 మంది ఓటర్లకు నోటీసులు పంపిణీ చేయడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం
- పారదర్శకంగా ఓటర్ల జాబితా సిద్ధం చేయడానికి, రాజకీయ పార్టీల సలహాలు సూచనలు స్వీకరిస్తాం-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

:క్లెయిమ్స్, అభ్యంతరాలపై నిబంధనల మేరకు విచారణ చేపట్టాలిజిల్లా ఎన్నికల రోల్ అబ్జర్వర్ మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందుప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాలోని అన్‌మ్యాప్డ్, అనామలీ కేటగిరీలకు సంబంధించిన నోటీసుల జారీ, క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ, హియరింగ్స్ ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సలహాలు ,సూచనలు, ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, డీఆర్వో .మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల రోల్ అబ్జర్వర్, బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం ఆయన పోలింగ్ స్టేషన్లను సందర్శించి, ప్రక్రియను పరిశీలించారు. అనంతరం నోటీసులు అందుకున్న ఓటర్లతో మాట్లాడి, వారి క్లెయిమ్స్, అభ్యంతరాలు, సమర్పించిన పత్రాలు, సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులతో కూడా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై చర్చించారు. జిల్లాలో ప్రక్రియలో భాగంగా సుమారు 10 శాతం ఓట్లు



అన్‌కలెక్టబుల్ కేటగిరీలోకి వచ్చినట్లు తెలిపారు. ఇందులో మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయిన వారు, ఆచూకీ లేని వారు తదితర కేటగిరీలు ఉన్నాయని వివరించారు. సుమారు 1.34 లక్షల ఓట్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలోకి రాలేదని తెలిపారు. అలాగే జిల్లాలో సుమారు 23 వేల మంది అన్‌మ్యాప్డ్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి హియరింగ్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పేరు, వయస్సు, కుటుంబ సంబంధాలు తదితర అంశాల్లో తేడాలు ఉన్న సుమారు 1.10 లక్షల మంది ఓటర్లకు సిస్టమ్ ద్వారా అనామలీ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 50 మందికి పైగా నోటీసులు అందుకున్న ఓటర్లతో మాట్లాడి, వారు సమర్పించిన డాక్యుమెంట్లు, వారి అభ్యంతరాలు, గ్రీవెన్స్‌లను పరిశీలించినట్లు మల్లికార్జున తెలిపారు. నోటీసులు ప్రతి ఒక్కరికీ సక్రమంగా సర్వ్ చేయడంతో పాటు, ఇ= కోడ్ ద్వారా సంబంధిత సమాచారాన్ని నమోదు చేస్తున్న విధానాన్ని కూడా పరిశీలించారు. 2000 సంవత్సరం ఓటర్ల జాబితాలో పేరు ఉన్నప్పటికీ గత ఎన్నికల జాబితాలో పేరు లేని ఓటర్ల వివరాలను కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు. సంబంధిత పత్రాలను పరిశీలించిన అనంతరం అర్హత ఉన్న ఓటర్లను నిర్ధారిస్తున్నట్లు చెప్పారు. మరణించిన ఓటర్లకు సంబంధించి దాదాపు 99 శాతం వెరిఫికేషన్ పూర్తయిందని తెలిపారు. వయస్సు, గ్రాండ్‌ఫాదర్, గ్రాండ్‌మదర్ వంటి కుటుంబ సంబంధాల్లో తేడాలు ఉన్న సందర్భాలను కూడా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని చెప్పారు. ఫారం-7 ద్వారా వచ్చే అభ్యంతరాలను పరిశీలించడంతో పాటు, ఇటీవల జరిగిన మరణాలు మరియు ఫారం-8 ద్వారా నమోదయ్యే మార్పులను కూడా నిబంధనల మేరకు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రక్రియలో భాగంగా జిల్లాలో మొత్తం మూడు దశల్లో పర్యటనలు నిర్వహించి ప్రక్రియను పరిశీలించనున్నట్లు మల్లికార్జున తెలిపారు. తదుపరి దశలో క్లెయిమ్స్, ఆబ్జెక్షన్స్, నోటీసులపై హియరింగ్స్ పురోగతిని పరిశీలిస్తామని, తుది ఓటర్ల జాబితా సిద్ధం చేసే సమయంలో కూడా మరోసారి ప్రక్రియను సమీక్షిస్తామని చెప్పారు. ఓటర్ల జాబితాలో ఏవైనా లోపాలు, అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే రాజకీయ పార్టీ ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, అనర్హులైన వారి పేర్లు నిబంధనల మేరకు తొలగించేలా ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా పారదర్శకంగా నిర్వహించడానికి మీ సలహాలు సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. కుటుంబమంతా ఒకే పోలింగ్ స్టేషన్లో ఉండే విధంగా ఎన్నికల కమిషన్ ప్రత్యేక చర్యలు చేపట్టుతున్నదని. ఎన్నికల సంబంధించిన ప్రతి అంశాన్ని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు అవగాహన కలిగి ఉండాలని. వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పలు సమస్యలపై ఓటర్ల జాబితా ఎన్నికల పరిశీలకులకు వినత పత్రాన్ని అందజేశారు.

## సచివాలయాల్లో ఇంచార్జి అధికారి తనిఖీ

**సిబ్బంది బయోమెట్రిక్ హాజరు, ప్రజల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్న సూచనలు**

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



సచివాలయ ఇంచార్జి అధికారి సీ.శ్రీనివాసులు గురువారం వాకాడు-1, వాకాడు-2 సచివాలయాలను తనిఖీ చేసి, సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు నమోదు చేసి, విధుల పట్ల పూర్తి బాధ్యతతో పనిచేయాలని సూచించారు.సచివాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలతో సిబ్బంది గౌరవపూర్వకంగా, మర్యాదగా వ్యవహరించాలని కోరారు.అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-కేవైసీ,చిన్నపిల్లల ఆధార్ నమోదు, మన మిత్ర సర్వే తదితర కార్యక్రమాల్లో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేలా పురోగతి సాధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు ప్రజలకు సకాలంలో అందేలా సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఇంచార్జి అధికారి సీ. శ్రీనివాసులు సూచించారు.

## చంద్రగిరి రాయల్ కోటలో కనుమరుగవుతున్నలైటింగ్ షో

### ఏ.పీ టూరిజం స్పందించండి.

### సుమారుగా 5 సంవత్సరాలుగా కనుమరుగైన లైటింగ్ షో.

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి.



తిరుపతి జిల్లాలో చంద్రగిరి కోట మహా ప్రాచీనమైన ప్రస్థానం కలదు. అలాంటి చంద్రగిరి కోటలో గతంలో పిడుగుపాటుకు గురై లైటింగ్ షో దెబ్బతిన్న విషయమే తెలిసిందే. అప్పటినుంచి ఇప్పటివరకు పట్టించుకోని ఏపీ టూరిజం శాఖ నిర్లక్ష్యం వల్ల ఇక్కడికి విచ్చేసి ప్రజలు కావచ్చు భక్తులు కావచ్చు సందర్శకులు కావచ్చు నిరాశతో వెనుక తిరిగి వెనుక తిరిగి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రపంచ నలుమూలల నుంచి శ్రీవారి దర్శనం కోసం. శ్రీవారు భక్తులు వస్తుంటారు వచ్చిన కొంతమంది భక్తులు ఈ ప్రదేశాన్ని సందర్శించాలని వెళుతుంటారు. ఎంతో అందమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ రాయలవారు దుర్గం చాలా సందర్శించవలసిన ప్రదేశం మన తిరుపతి లో అన్ని ప్రదేశాలలో చంద్రగిరి కోట ఒకటి అని చెప్పుకోవాలి. గతంలో పిల్లలు పెద్దలు ఈవినింగ్ అయితే అక్కడ జరిగే లైటింగ్ షో కి ఆకర్షితులయ్యారు. ఇప్పుడు లైటింగ్ షో లేక ఇక్కడికే వచ్చేటువంటి సందర్శకులు చాలామంది నిరాశ తో వెనుతిరిగి వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఉందని రాబోయే రోజుల్లో చంద్రగిరి కోటకి ఉన్న ప్రాచీనం తగ్గిపోతుందని సందర్శకులు అభిప్రాయపడుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారుల ప్రభుత్వాలు స్పందించి లైటింగ్ షో పున ప్రారంభించాలని అటు పర్యాటకులు ఇటు ప్రజలు కోరుకుంటున్నారు. ఉన్నత అధికారులు ప్రభుత్వం స్పందించాలని సందర్శికులు. కోరుకుంటున్నారు.

## పారదర్శక ఓటర్ల జాబితాయే లక్ష్యం: ప్రజల సమస్యలపై స్పందించిన తహశీల్దార్ రాజేంద్ర

**- అక్కరపాక, సూరాపుఅగ్రహారంలో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టిన తాసిల్దార్**

ప్రజా భూమి ప్రతినిధి దొరవారిసత్రం.




పారదర్శకమైన, పక్కా ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా దొరవారిసత్రం తహశీల్దార్ రాజేంద్ర సమర్థవంతంగా అడుగులు వేస్తున్నారు.మండల పరిధిలోని అక్కరపాక, సూరాపుఅగ్రహారం గ్రామాల్లో ఓటర్ల జాబితాకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు, మార్పులు-చేర్పులు మరియు సవరణలపై ఆయన స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజా సమస్యలను నేరుగా విచారించారు.అక్కరపాక పోలింగ్ స్టేషన్ నెం. 176, సూరాపుఅగ్రహారం పోలింగ్ స్టేషన్ నెం. 179 పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించిన 'అనోమలీస్ హియరింగ్' కార్యక్రమంలో తహశీల్దార్ రాజేంద్ర పాల్గొన్నారు. ప్రజల సమక్షంలోనే స్థానికుల నుంచి వినతులు, అభ్యంతరాలను స్వీకరించి, వాటి సవరణ ప్రక్రియను వేగవంతం చేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు :ఈ సందర్భంగా తహశీల్దార్ రాజేంద్ర మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా, ప్రజాస్వామ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే తమ ప్రధాన ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. నమోదైన వ్యత్యాసాలను, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో బిఎల్ఓలను నిరంతరం సమన్వయం చేసుకుంటూ, ప్రజలకు రెవెన్యూ సేవలను సులభతరం చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్న తహశీల్దార్ రాజేంద్ర పనితీరు పట్ల స్థానిక ప్రజలు, ఓటర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు, బిఎల్ఓలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కోట లో..డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులం ను ఎత్తివేయడం దారుణం

**- అసెంబ్లీ లో గళం విప్పిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్**

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశంలో గురువారం డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణ రాజు గూడూరు నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కు మాట్లాడే అవకాశం కల్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కోటలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులం ఎత్తి వేత్త పై గళం విప్పారు. కోట లో 40 ఏళ్ల నుండి ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఎస్సి గురుకులం ను అన్యాయంగా ఎత్తివేశారనీ ఆవేదన వ్యక్తం చేశారు. కోటకు ఎక్సలెన్సీ' సెంటర్ రావడం సంతోషమే కానీ ఎక్సలెన్సీ' సెంటర్‌ను చిల్లకూరు మండలం లోని వరగలి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భవనం లో ఏర్పాటు చేయాలనీ తెలిపారు.ఎస్సి గురుకులం లో 600 మంది విద్యార్థులు చదువుకుంటూ ఉంటే ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ అధికారి ఐఏఎస్ కావడంతో ఆయన ఆదేశాలమేరకు రాత్రి వేళల్లో పోలీసులను పెట్టి బలవంతంగా తల్లితండ్రులను పిలిపించి టీసీలు ఇచ్చి తరిమేశారు. ఎస్సి గురుకులం ఎత్తి వేత్త పై గూడూరు నియోజకవర్గంలో ఉద్యమాలు జరుగుతున్నాయి. ఎప్పుడు ఇలాంటి పరిస్థితిజరగలేదు. అందువలన స్పీకర్ తమరు చొరవ తీసుకోని ఐ ఏ ఎస్ అధికారిపై విచారణ జరిపి కోటలో ఎస్సి గురుకులంను యాదవిధిగా కొనసాగించాలని ఎమ్మెల్యే కోరారు.

## మూడు రోజులుగా జి. మధు ఆచూకీ ఏది? పోలీసులు నిజాలు దాస్తున్నారా?

**ముత్తూట్ ఫైనాన్స్ కిరాయి గూండాలపై చర్యలు తీసుకోవాలి - మధును సురక్షితంగా కుటుంబానికి అప్పగించాలి: సిపిఎం**

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

మంగళం ప్రాంతంలోని బి.టి.ఆర్. కాలనీ 14వ లైన్‌లో నివాసం ఉంటూ తాపీ మేస్త్రి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న జి. మధును ముత్తూట్ ఫైనాన్స్ వ్యవహారంలో మంగళవారం రాత్రి 9:30 గంటల సమయంలో పోలీసులు అని చెప్పుకుంటూ ఇంటి నుంచి తీసుకెళ్లారు. మూడు రోజులు గడిచినా మధు ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆయన భార్య, తల్లి, పిల్లలు, అక్క కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు సిపిఎం తిరుపతి నగర కమిటీని ఆశ్రయించగా, వారి సమస్యపై స్పందించిన సిపిఎం నగర కమిటీ బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ఈరోజు ఉదయం 11:30 గంటలకు శ్రీదేవి కాంప్లెక్స్‌లోని ప్రెస్‌క్లబ్ లో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసింది.ఈ సందర్భంగా సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి కే. వేణుగోపాల్, మధు భార్య జి. భార్గవి, మధు అక్క చిన్నమ్మ మాట్లాడుతూ మధు ఆచూకీపై పోలీసులు వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధు తల్లి



అచ్చమ్మ డయాలసిస్ పేషెంట్‌గా వీల్‌చైర్‌లో ప్రెస్‌మీట్‌కు హాజరయ్యారు. మధు తమ్ముడు దయాకర్‌కు కళ్లకు చూపు లేదు. మధు భార్య, చిన్న పిల్లలు, భర్తను కోల్పోయిన అక్క, ఆమె పిల్లలు తదితరులు మధుపైనే ఆధారపడి జీవిస్తున్నారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తిని తీసుకెళ్లి మూడు రోజులైనా ఆచూకీ చెప్పకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. మధును బెదిరించి, భయభ్రాంతులకు గురిచేసి తీసుకెళ్లారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ముత్తూట్ ఫైనాన్స్ సంస్థకు సంబంధించిన కిరాయి గూండాలను ఉపయోగించి మధును తీసుకెళ్లారా అనే అనుమానాలను కుటుంబ సభ్యులు వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఈస్ట్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఒక కానిస్టేబుల్ కూడా ఉన్నట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. పోలీసులు మధును విడిచి పెట్టామని చెబుతున్నప్పటికీ ఆయన మొబైల్ ఫోన్ ఇప్పటికీ ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లోనే ఉండటం తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. నిజంగా మధును విడిచిపెట్టినట్లయితే ఆయన ఎక్కడ ఉన్నారు? మూడు రోజులుగా కుటుంబాన్ని ఎందుకు సంప్రదించలేదు? ఆయన ఫోన్ పోలీస్ స్టేషన్‌లో ఎందుకు ఉంది? అనే ప్రశ్నలకు పోలీసులు సమాధానం చెప్పాలి. ముత్తూట్ ఫైనాన్స్ సంస్థకు సంబంధించిన కిరాయి గూండాలు మధును తీసుకెళ్లి ఉంటే వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేసి, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. మధును ఎక్కడైనా నిర్బంధించారా, ఆయన ప్రాణాలకు ఏమైనా ముప్పు ఏర్పడిందా అనే అంశాలను కూడా దర్యాప్తు చేయాలి. ఈ వ్యవహారంలో పోలీసుల పాత్ర ఏంటి, వాస్తవాలను ఎందుకు స్పష్టంగా వెల్లడించడం లేదనే విషయాన్ని జిల్లా ఎస్పి స్వయంగా విచారించాలని సిపిఎం డిమాండ్ చేసింది.జిల్లా ఎస్పి వెంటనే జోక్యం చేసుకుని సమగ్ర దర్యాప్తు చేపట్టి నిజానిజాలను తేల్చాలి. మధును ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారు, ప్రస్తుతం ఎక్కడ ఉన్నాడు, ఆయన ఫోన్ ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లోకి ఎలా వచ్చింది అనే అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, జి. మధును ఎలాంటి ప్రమాదం లేకుండా సురక్షితంగా గుర్తించి వెంటనే కుటుంబ సభ్యులకు అప్పగించాలి. ముత్తూట్ ఫైనాన్స్ సంస్థకు సంబంధించిన కిరాయి గూండాల పాత్ర తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది.బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు సిపిఎం తిరుపతి నగర కమిటీ అండగా నిలుస్తుందని కే. వేణుగోపాల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నేతలు పి. బుజ్జి, డి. పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఓటరుకు ఓటు హక్కు ఉండేలా చర్యలు

**ఎస్ఐఆర్-2026లో అనామలీస్, నో మ్యాపింగ్ కేసులపై విచారణ - జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు మల్లికార్జున**

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు: చిత్తూరు జిల్లాలో ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాలో గుర్తించిన అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు సంబంధించి నోటీసులు జారీ చేసి, నిర్దిష్ట తేదీ, సమయం, ప్రదేశాల్లో విచారణ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు మల్లికార్జున, ఐఏఎస్ తెలిపారు. గురువారం చిత్తూరు పట్టణంలోని సంజీవ్ గాంధీ నగర్‌లోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పోలింగ్ స్టేషన్ నంబర్ 65 వద్ద నిర్వహించిన ఓటర్ల జాబితా విచారణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో సుమారు 1.34 లక్షలకు పైగా అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు సంబంధించి విచారణ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న వ్యక్తులకు నిర్దిష్ట తేదీ, సమయం,




ప్రదేశాన్ని కేటాయించి విచారణ నిర్వహిస్తున్నామని, చిత్తూరు పట్టణంలోని ఈ పోలింగ్ స్టేషన్‌లో సుమారు 50 మంది నోటీసులు అందుకున్న వ్యక్తులు అవసరమైన ఆధారాలతో విచారణకు హాజరైనట్లు తెలిపారు. విచారణ సందర్భంగా బీఎల్‌ఓలు, ఏఈఆర్ఓ, ఈఆర్ఓ, డీఆర్ఓ అధికారులు అందుబాటులో ఉండి, ఓటర్లు సమర్పించిన ఆధారాలను పరిశీలిస్తున్నారని చెప్పారు. అనామలీస్ కేసుల్లో ఓటరు పేరు, వయస్సు, స్పెల్లింగ్ తదితర వివరాల్లో ఏవైనా వ్యత్యాసాలు ఉన్నాయా అనే అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. నో మ్యాపింగ్ కేసుల్లో సంబంధిత ఓటరు ఎందుకు నో మ్యాపింగ్ కింద ఉన్నారు, అందుకు సంబంధించిన ఆధారాలను సమర్పించారా అనే అంశాలను పరిశీలిస్తున్నామని వివరించారు. సరైన ఆధారాలు సమర్పించిన కేసుల్లో వాటిని మళ్లీ స్కాన్ చేసి ఈసీఐ పోర్టల్‌లో వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. విచారణ ప్రక్రియ పారదర్శకంగా, పక్కాగా జరుగుతున్నదనే దానికి ఆధారంగా విచారణకు హాజరైన ఓటరుతో బీఎల్ఓ కలిసి ఉన్న ఫొటోను కూడా అప్‌లోడ్ చేసే విధంగా ఈసీఐ ప్రత్యేక అస్యూరెన్స్ మెకానిజాన్ని ఏర్పాటు చేసిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 107 దరఖాస్తులను విచారణ నిర్వహించగా,94 వినతలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. విచారణకు హాజరైన ఓటర్లతో స్వయంగా మాట్లాడామని, విచారణ ప్రక్రియపై వారు సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. సెప్టెంబర్ 21లోపు జిల్లావ్యాప్తంగా నోటీసులు జారీ చేసిన అన్ని కేసుల్లోనూ విచారణ ప్రక్రియను పూర్తి చేస్తామని మల్లికార్జున, ఐఏఎస్ తెలిపారు. మొదటి విచారణకు ఎవరైనా హాజరు కాకపోతే వారికి రెండోసారి కూడా నోటీసులు జారీ చేసి విచారణకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, డిఆర్ఓ ఖ. మోహన్ కుమార్, చిత్తూర్ ఆర్డీవో శ్రీనివాసులు నాయుడు, ఎన్నికల డిప్యూటీ ఎమ్మార్వో హిమగిరి, మున్సిపాలిటీ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు, నవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**- జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్**

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

జిల్లాలో ఆధార్ నమోదు, ఆధార్ వివరాల నవీకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్ లో ఉన్న ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా రెవెన్యూ అధికారి సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ లెవెల్ ఆధార్ మానిటరింగ్ కమిటీ (ఖూాావీజ) సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించి ఆధార్ సేవల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఆధార్ నమోదు, అప్‌డేషన్ కేంద్రాల పనితీరు, గత 30 రోజుల్లో జరిగిన నమోదు/నవీకరణలు, ఆధార్ కిట్ల అందుబాటు, 0--5 సంవత్సరాల పిల్లల ఆధార్ సాచురేషన్, 5 సంవత్సరాలు పైబడిన వారికి తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ (వీదీఖ), 15 సంవత్సరాలు పై బడిన వారి బయోమెట్రిక్ నవీకరణ తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలో మొత్తం 238 ఆధార్ కిట్లు పనిచేస్తుండగా, వివిధ రిజిస్ట్రార్ల పరిధిలో గత 30 రోజుల్లో 30,103 నమోదు/నవీకరణ లావాదేవీలు వివరాలను తెలిపారు. ప్రత్యేకంగా 0--5 సంవత్సరాల పిల్లల ఆధార్ నమోదు శాతాన్ని పెంచేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు, వ్యాక్సినేషన్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని సూచించారు. పాఠశాలలు, అంగన్‌వాడీలను కవర్ చేస్తూ ప్రతి నెలా పిల్లల నమోదు, బయోమెట్రిక్ అప్‌డేట్ శిబిరాలు నిర్వహించాలని ఖ×ణూ× సూచనలు చేసినట్లు సమావేశంలో తెలిపారు. జిల్లాలో 5--15 సంవత్సరాల వయస్సు వారికి 15,286, 15 సంవత్సరాలు పై బడిన వారికి 9,268 మంది తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ పెండింగ్‌లో ఉన్నట్లు సమావేశంలో అధికారులు వివరించారు. పెండింగ్‌లో ఉన్న ఆధార్ నవీకరణలను పూర్తి చేసేందుకు సచివాలయాల ద్వారా ప్రజలకు



అవగాహన కల్పించి, ఆధార్ కేంద్రాలు లేదా ప్రత్యేక శిబిరాలకు తీసుకురావాలని జిల్లా రెవెన్యూ అధికారి సూచించారు. ముఖ్యంగా 5--7, 15--17 సంవత్సరాల వయస్సు వారికి ఉచితంగా జరిగే వీదీఖ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఆధార్ నమోదు ఆధార్ వివరాల నవీకరణ మొబైల్ నెంబర్ అనుసంధానం బయోమెట్రిక్ వివరాల నవీకరణ చిరునామా సవరణ వంటి సేవలను సమీపంలోని ఆధార్ నమోదు కేంద్రాల్లో పొందవచ్చు అని తెలిపారు. వ్యక్తిగత వివరాలు మొబైల్ నెంబర్ చిరునామా తదితర వివరాలను అవసరం ఉన్నప్పుడు సకాలంలో నవీకరించుకోవాలని సూచించారు. చిన్నారుల ఆధార్ నమోదు బయోమెట్ వివరాల నవీకరణ కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఆధార్ సేవలకు సంబంధించి ఎలాంటి అనుమానాలు ఉన్నా లేదా సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదురైతే సమీపంలోని అధికారిక ఆధార్ నమోదు కేంద్రాలను మాత్రమే సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్ పి ఎస్. షాను, డి ఎల్ డి ఓ జి.రవి కుమార్, డి ఈ ఓ కె.లక్ష్మీనారాయణ, డి ఐ ఓ ఇంచార్జ్ డా.డి. అనూష, జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి డి. వెంకటేశ్వరి, పోస్ట్ ఆఫీసు సూపరింటెండెంట్ జి.కిరణ్, సి ఎస్ సి జిల్లా కోఆర్డినేటర్ సి. రాజా, అసిస్టెంట్ మేనేజర్ రిడిజినల్ ఆఫీస్ హైదరాబాద్ కె.దామోదర్ సంబంధిత శాఖల అధికారులు, ఆధార్ నమోదు కేంద్రాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి -మార్పు రావాలి.. మార్పు కావాలి




ప్రజాభూమి, హిందూపురం టౌన్
రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం హిందూపురం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరసింహమూర్తి, శేషం మహేంద్ర మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను వెంటనే పునఃప్రారంభించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ వసతి గృహాలకు సరిపడా నిధులు కేటాయించి సొంత భవనాలు నిర్మించడంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను పెంచాలని కోరారు. హిందూపురం పట్టణంలో విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జి.ఓ. నెం.77ను రద్దు చేసి అర్హులైన పీజీ విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని కోరారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను తక్షణమే నిలిపివేయాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ)ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు సరిపడా నిధులు కేటాయించి, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో విద్యార్థినులకు పాలు, పెరుగు, గుడ్లు, ఆహార పదార్థాలు, నిత్యావసర వస్తువులు, ఇతర సామాగ్రి సరఫరాకు సంబంధించి నిర్వహించిన టెండర్ ప్రక్రియపై సమగ్ర విచారణ చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాధనంతో నిర్వహిస్తున్న కేజీబీవీల్లో టెండర్లకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజల ముందుంచాలని కోరారు. టెండర్లు ఏ తేదీన పిలిచారు, టెండర్ నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల చేశారు, ఎన్ని సంస్థలు పాల్గొన్నాయి, సాంకేతిక, ఆర్థిక బిడ్లను ఎన్ని సంస్థలు దాఖలు చేశాయి, ఏ సంస్థలకు టెండర్లు అప్పగించారు, ఏ ప్రాతిపదికన సంస్థలను ఎంపిక చేశారు, వంటి వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. టెండర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల హక్కుల కోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నరసింహమూర్తి, శేషం మహేంద్ర హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బద్రీనాథ్, దినేష్, అభిషేక్, గౌరీశంకర్, అర్జున్, అభిలాష్, మహాదేవ్, సునీల్, వంశీ, అజయ్, సోమంత్, మోహన్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఒక చారిత్రాత్మక ఘట్టం

## -పాలాభిషేకంలో టిడిపి మండలాధ్యక్షుడు శివకుమార్ నాయుడు.

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.
స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఒక చారిత్రాత్మక ఘట్టమని సత్యవేడు టిడిపి మండల అధ్యక్షులు శివకుమార్ నాయుడు అన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి పలువురు టిడిపి నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా శివకుమార్ నాయుడు మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించడం వారి రాజకీయ సాధికారతకు దోహదపడుతుందన్నారు.బీసీలకు గతంలో ఉన్న



34 శాతాన్ని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 24 శాతానికి తగ్గించిందన్నారు.తద్వారా బీసీలకు అందాల్సిన అనేక పదవులు దూరమయ్యాయి అన్నారు.రిజర్వేషన్ శాతం తగ్గించి బీసీలకు అన్యాయం చేసిన ఘనత వైఎస్ఆర్ సీపీకి దక్కిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ బీసీల అభ్యున్నతికి కృషి చేస్తుందనడానికి ఈ నిర్ణయం మరో నిదర్శనమని ఆయన అన్నారు.రాజకీయంగా బీసీలకు మరిన్ని అవకాశాలు లభించినప్పుడే సామాజికంగా, ఆర్థికంగా కూడా వారు మరింత అభివృద్ధి సాధించగలరని తెలిపారు.స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ అమలుతో బీసీలకు రాజకీయంగా మరిన్ని అవకాశాలు లభిస్తాయని, ప్రజా ప్రతినిధులుగా ఎదిగి తమ వర్గాల అభివృద్ధికి కృషి చేసే అవకాశం కలుగుతుందని ఆయన చెప్పారు. అంతకుముందు టిడిపి నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.అనంతరం స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మస్తాన్, టిడిపి మాజీ మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మురళి( చికెన్ చిన్న) పరమశివం,టిడిపి క్లస్టర్ ఇన్చార్జి జడేరి బాబు, శివయ్య,షణ్ముగం, సుందరరామిరెడ్డి, రాధాకృష్ణ, గణేష్, మోహన్, పామంజి వాసు, హేమభూషణం, దేవిడ్,శశి కుమార్ నాయుడు,తులసి,జనసేన మండల అధ్యక్షుడు రూపేష్ కుమార్ పాల్గొన్నారు.

# పారిశ్రామికాభివృద్ధికి సమగ్ర ప్రణాళిక అవసరం

## -పరిశ్రమలు, రవాణా, చేనేత, కార్మిక సమస్యలపై అధికారుల దృష్టికి పలు సూచనలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్
తిరుపతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిలో భాగంగా హిందూపురం ప్రాంత పారిశ్రామిక అభివృద్ధిపై గురువారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇండస్ట్రీ జనరల్ మేనేజర్ నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నీతి ఆయోగ్ నియమించిన ప్రైవేటు కన్సల్టెంట్ ప్రత్యూష పొద్దార్, ముఖ్య ప్రణాళిక అధికారి విజయ్‌కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి కరుణసాగర్‌రెడ్డితో పాటు ఏపీఐఐసీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బైసాని రాంప్రసాద్ మాట్లాడుతూ, ఆసియా ఖండంలోనే అతిపెద్ద చింతపండు మార్కెట్ హిందూపురంలో ఉందన్నారు. చింతపండుతో పాటు మిరప, ఇతర ప్రధాన పంటలు ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయని తెలిపారు. ఎగుమతులు, రవాణా మరింత పెరిగేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. మార్కెట్ యార్డు అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, మార్కెట్ యార్డులో చింతపండు, మిర్చి నిల్వ చేసుకునేందుకు అవసరమైన గోదాములు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. తుమకుంట పారిశ్రామికవాడ అసోసియేషన్ అధ్యక్షులు మూర్తి మాట్లాడుతూ, దేవరపల్లి రైల్వే స్టేషన్‌ను పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఆధునికీకరించాలని సూచించారు. స్థానిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలపై యువతకు శిక్షణ అందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. హిందూపురంలో ప్రస్తుతం ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఒక్కటే ఉందని,



పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా సీడీఆర్‌ఏ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కార్యాలయంతో పాటు ఏపీఐఐసీ జోనల్ కార్యాలయాన్ని కూడా హిందూపురంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సత్యసాయి జిల్లాలోని తూమకుంట, గోళ్లాపురం పారిశ్రామికవాడలు అతిపెద్దవిగా ఉన్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు కూడా పూర్తిస్థాయిలో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రహదారులు, మురుగుకాలువలు, అవసరమైనన్ని వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, రవాణా రంగ అభివృద్ధిలో భాగంగా రహదారులను విస్తరించాలని సూచించారు. హ్యాండ్లూమ్ వీవర్స్ అసోసియేషన్ ప్రతినిధి దేవరాజు మాట్లాడుతూ, హిందూపురం ప్రాంతంలో గతంలో ఆరు వేల మందికి పైగా చేనేత కార్మికులు ఉండేవారని, ప్రస్తుతం వారి సంఖ్య వెయ్యికి కూడా తగ్గిపోయిందన్నారు. ప్రాచీన కళలను కాపాడటంతో పాటు చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకురావాలంటే ప్రభుత్వం చేనేత కార్మికులు తయారు చేసిన చీరలను కొనుగోలు చేసి ప్రోత్సహించాలని, తగిన సబ్సిడీలు అందించాలని కోరారు. ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ, పారిశ్రామికవాడల్లో కనీస కార్మిక చట్టాలు కూడా అమలు కావడం లేదని ఆరోపించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 40 నుంచి 50 వేల మంది కార్మికులు ఈ ప్రాంతంలోని వివిధ పరిశ్రమలపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ఇంత పెద్ద సంఖ్యలో కార్మికులు ఉన్నప్పటికీ సరైన ఈఎస్ఐ ఆసుపత్రి అందుబాటులో లేదన్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వేలాది మంది కార్మికులు ఇక్కడ పనిచేస్తున్నారని, వలస కార్మిక చట్టం అమలు కాకపోవడంతో ఎంతమంది కార్మికులు వస్తున్నారు, ఎంతమంది ప్రమాదాలకు గురవుతున్నారు, మరణిస్తున్నారనే వివరాలు కూడా కార్మిక శాఖ వద్ద సరైన లెక్కలు లేవన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పేరుతో ప్రభుత్వం భూసేకరణ చేస్తున్నప్పటికీ భూములు కోల్పోతున్న రైతులకు ఏ పరిశ్రమలు వస్తున్నాయి, ఎప్పుడు ఏర్పాటు చేస్తారనే వివరాలను ముందుగానే తెలియజేయడం లేదని శ్రీనివాసులు పేర్కొన్నారు. భూములు సేకరించిన తరువాత సంవత్సరాలు గడిచినా పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో రైతులు భూములతో పాటు ఉపాధి అవకాశాలను కోల్పోయి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందాద్ మాట్లాడుతూ, హిందూపురం రవాణా శాఖ కార్యాలయంలో ఉన్న ఏటీఎస్ కేంద్రాన్ని కొత్తచెరువుకు తరలించడంతో లారీ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోజుకు సుమారు 30 వాహనాలకు ఎఫ్‌సీ జరుగుతుండగా, వాటిలో 20 వరకు హిందూపురం ప్రాంతానికి చెందినవేనని చెప్పారు. హిందూపురం నుంచి కొత్తచెరువుకు వాహనాన్ని ఎఫ్‌సీ కోసం తీసుకెళ్లేందుకు రూ.2 వేలకుపైగా అదనపు ఖర్చవుతోందన్నారు. అక్కడ చిన్నపాటి మరమ్మతు అవసరమైనా మెకానిక్ సదుపాయం లేకపోవడంతో వాహనాన్ని తిరిగి హిందూపురానికి తీసుకొచ్చి మరమ్మతులు చేయించి మళ్లీ తీసుకెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఏటీఎస్ కేంద్రం తరలింపు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు మూడు వేల కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. హిందూపురం ప్రాంతంలోని పరిశ్రమల ఎగుమతి, దిగుమతుల్లో స్థానిక లారీ యజమానులు, రవాణా రంగానికి ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆటోనగర్ అధ్యక్షులు అంజాద్ మాట్లాడుతూ, సుమారు 52 ఎకరాల్లో విస్తరించిన ఆటోనగర్‌లో 562 మంది వ్యాపారులు షాపులు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు ఐదు వేల మంది ఆటోనగర్‌పై ఆధారపడి ఉన్నారని చెప్పారు. ఆటోనగర్‌లో రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు పారిశ్రామిక రంగ అభివృద్ధికి సంబంధించి పలు సూచనలు, సలహాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఇండస్ట్రీ జనరల్ మేనేజర్ నాగరాజు, కన్సల్టెంట్ ప్రత్యూష పొద్దార్ మాట్లాడుతూ, సమావేశంలో వచ్చిన సూచనలు, సలహాలను సమగ్ర నివేదిక రూపంలో ప్రభుత్వానికి అందజేసి హిందూపురం ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో ఏపీఐఐసీ అధికారులు, వివిధ శాఖల అధికారులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన సందర్భంగా తిరుపతిలో పాలాభిషేకం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
బీసీ కులాలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ తిరుపతిలోని వివిధ బీసీ కులాల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. చంద్రశేఖర్ రెడ్డి కాలనీలో సదాశివం గారి ఆధ్వర్యంలో బీసీ కులాల ప్రతినిధులు, నాయకులు కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వర్గీయ నందమూరి తారక రామారావు బీసీలకు రాజకీయంగా ఎదిగే అవకాశాలకు బాటలు వేశారని, ఆయన ఏర్పాటు చేసిన ప్రభుత్వాల నుంచి బీసీలకు ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పీటీసీలు తదితర పదవుల్లో ప్రజాప్రతినిధులుగా ఎదిగే అవకాశాలు మరింత బలపడ్డాయని గుర్తు చేశారు.బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం అనేది ఎన్నో సంవత్సరాలుగా బీసీ వర్గాలు



కలగన్న కల అని, కూటమి ప్రభుత్వం ద్వారా ఆ కల సాకారం కావడం పట్ల బీసీ కులాలన్నీ హర్షం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. ఈ నిర్ణయంతో బీసీలలో రాజకీయ, సామాజిక సాధికారత మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తిరుపతిలోని బీసీ కులాల ప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ వాతావరణంలో సంబరాలు నిర్వహించారు. బీసీ కులాల ఐక్యతను మరింత బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు."బీసీ కులాల ఐక్యత వర్ధిల్లాలి -- జై బీసీ -- జై జై బీసీ" అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సదాశివం, లచ్చిమయ్య, జగన్నాథం, శ్రీనివాసులు, శ్రీరాములు, తులసీదాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కంచరపాళెంలో నిరుపేద కుటుంబాల సంక్షేమానికి శ్రీసిటీ "బాల్" కంపెనీ చేయూత

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం.
నిరుపేద గిరిజన, దళిత, బీసీలకు చెందిన వంద కుటుంబాలకు గృహోపకరణాలు పంపిణీ. వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని ఒక్కో కుటుంబానికి రూ.7వేలు విలువైన సామగ్రి పంపిణీ ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడానికి టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి , మాజీ సర్పంచ్ దశరథన్ అవిశ్రాంతకృషిపై గ్రామస్తుల హర్షం.. బాల్ కంపెనీకి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



దశరథన్ వరదయ్యపాలెం మండలం కంచరపాలెంలో శ్రీసిటీలోని బాల్ బేవరేజ్ (ఇండియా) ప్రై.లి. కంపెనీ ఆధ్వర్యంలో నేటివ్ మెడికేర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేదలైన గిరిజన దళిత బీసీలకు చెందిన వంద కుటుంబాలకు గృహోపకరణాలు పంపిణీ చేశారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని పేదలకు అవసరమైన బెడ్, టార్చిలైట్, గొడుగు, కుక్కర్ వంటి పలు ఇంటిసామగ్రితో ఒక్కో కుటుంబానికి రూ 7వేలు విలువ జేసె సామాగ్రిని అందించారు.మాజీ సర్పంచ్ దశరధన్ అధ్యక్షతన గ్రామంలో గురువారం జరిగిన సమావేశంలో బాల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఒ చీఫ్ రమాన్ అరాటియా, ప్రధాన హెచ్ఆర్ గణేశన్, హెచ్ఆర్ రత్నవేల్ రాజన్ ప్లాంట్ మేనేజర్ శరవణన్ చేతుల మీదుగా పేదలకు అందించారు.పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి పేదల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న దశరధన్ ను బాల్ కంపెనీ ప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు. అదేవిధంగా తమ పంచాయతీలో పేదల ఆర్థిక ప్రగతికి గృహోపకరణాలు అందించి సాయం చేసిన బాల్ బేవరేజ్ ఇండియా ప్రై. లి కంపెనీ యాజమాన్యానికి, అధికార ప్రతినిధులకు మాజీ సర్పంచులు దశరధన్ (ఎస్సీ ), పోలయ్య (ఎస్టీ) బాస్కరయ్య (బీసీ) గ్రామపెద్దలు వీరరాజు శెట్టి, రాజయ్య, చొక్కయ్య, మునివేలు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హత ఉన్న వారందరికీ ఓటు హక్కు కల్పిస్తాం

## -ఎస్ఐఆర్‌లో ఓటు హక్కు కోల్పోయిన వారికి హియరింగ్.. ధ్రువీకరణ పత్రాల పరిశీలన

ప్రజాభూమి, హిందూపురం టౌన్
రూరల్ మండలంతో పాటు పట్టణ వ్యాప్తంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని సహాయ ఎన్నికల అధికారి, తహసీల్దార్ వెంకటేష్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం సూచనల



మేరకు గురువారం హిందూపురం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటు హక్కు కోల్పోయిన ఓటర్లకు హియరింగ్ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో సహాయ ఎన్నికల అధికారి, తహసీల్దార్ వెంకటేశు, మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్, పట్టణ ప్రణాళిక అధికారి అబ్దుల్ సత్తార్, సెరికల్చర్ ఏడీ కే.రాజు సమక్షంలో హియరింగ్ కార్యక్రమం జరిగింది. గతంలో ఓటు హక్కు కలిగి ఉండి ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎందుకు ఓటు హక్కు కోల్పోయారన్న అంశంపై అధికారులు ఓటర్ల నుంచి వివరాలను సేకరించి సమగ్రంగా పరిశీలించారు. అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఓటర్ల నుంచి స్వీకరించారు.ఈ సందర్భంగా సహాయ ఎన్నికల అధికారులు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా హియరింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్ఐఆర్‌లో ఓటు హక్కు కోల్పోయిన ప్రతి ఒక్కరి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత ఉన్న వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను స్వీకరించిన అనంతరం తిరిగిఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అర్హులైన ఏ ఒక్కరూ ఓటుహక్కు కోల్పోకుండా ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ మహేష్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# గండి క్షేత్రం ఉత్సవాలకు ట్రాఫిక్ ఆంక్షలు

## – వీరన్నగట్టుపల్లె వరకు భారీ వాహనాలకు అనుమతి.. మారుతినగర్‌లో పార్కింగ్– ఎస్సై. శ్రీపియ



ప్రజాభూమి, వేంపల్లె
ఈ నెల 22న శ్రావణమాసం రెండో శనివారం సందర్భంగా గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయస్వామి వారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నట్లు ఆర్కే వ్యాలీ ఎస్సై. శ్రీప్రియ తెలిపారు. వేంపల్లె నుంచి రాయచోటికి వెళ్లే భారీ వాహనాలను వీరన్నగట్టుపల్లె వరకు మాత్రమే అనుమతిస్తామని, ఆ తర్వాత భారీ వాహనాలను దాటి వెళ్లనివ్వమని పేర్కొన్నారు. గండి క్షేత్రానికి వెళ్లే భక్తుల వాహనాల పార్కింగ్‌ను వీరన్నగట్టుపల్లె గ్రామం, మారుతినగర్ వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాయచోటి నుంచి వేంపల్లె వైపు వచ్చే భారీ వాహనాలను అద్దాలమర్రి క్రాస్ వరకు మాత్రమే అనుమతిస్తామని ఎస్సై తెలిపారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. భక్తులు, వాహనదారులు పోలీసుల సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని ఎస్సై శ్రీప్రియ కోరారు.

# రాజీవ్ గాంధీకి ఘన నివాళి

ప్రజాభూమి, హిందూపురం టౌన్
భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని రహమత్ పురంలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు



రాజీవ్ గాంధీ దేశ అభ్యున్నతి కోసం అందించిన సేవలను స్మరించుకున్నారు. రాజీవ్ గాంధీ యువతకు ప్రాధాన్యతనిస్తూ, సాంకేతిక రంగంలో భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు విశేష కృషి చేశారని నాయకులు కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్, షాహిద్, కలీమ్, షఫీ, సలాం, సామాజిక సేవకులు ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# అర్హత కలిగిన పౌరుడు ఏ ఓటు హక్కును తొలగించబడదు

## ప్రజలు దుష్ప్రచారాలను నమ్మొద్దు.. -ఎంపీడీవో భాస్కర్ రాయల్

ప్రజా భూమి శింగనమల
శింగనమల మండలం లో అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరుకు ఓటు హక్కు తొలగించబడదని ఎంపీడీవో భాస్కర్ రాయల్ స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రజల్లో కొందరు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని ఆయన సూచించారు.ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు ఎన్నికల నిబంధనల ప్రకారం మాత్రమే జరుగుతాయని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు తన ఓటు వివరాలను పరిశీలించుకోవాలని, ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.ప్రజలు వదంతులను నమ్మకుండా అధికారికంగా వెలువడే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని ఎంపీడీవో భాస్కర్ రాయల్ కోరారు. మూడు విడుదల వారీగా నోటీసులు జారీ చేయబడతాయి మొదటి విడత రాలేని వారు రెండో విడతకు హాజరుకావాలని కోరారు నోటీసులు ఇచ్చిన ప్రతి పౌరుడికి కచ్చితంగా సచివాలయంలో హాజరుకావాలని తెలిపారు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# జాతీయ పతాక గౌరవాన్ని కాపాడాలి

## దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్



ప్రజాభూమి,పులివెందుల
భారత జాతీయ పతాకం దేశ సార్వభౌమత్వానికి, స్వాతంత్ర్యానికి, ఐక్యతకు, కోట్లాది భారతీయుల ఆత్మగౌరవానికి ప్రతీక అని దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ పేర్కొన్నారు.గురువారం పులివెందులలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మగధ న్యూస్‌కు చెందిన యాంకర్ ఎస్.ఎన్. లక్ష్మి జాతీయ పతాకాన్ని అవమానించారన్న ఆరోపణలను ప్రభుత్వం, సంబంధిత అధికారులు తీవ్రంగా పరిగణించాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై పూర్తి వాస్తవాలపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని కోరారు. జాతీయ పతాకం ఏ ఒక్క వ్యక్తికి, వర్గానికి లేదా సంస్థకు చెందినది కాదని, అది యావత్ భారతదేశ గౌరవానికి ప్రతీక అని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన సైనికుల వీరత్వం, భారత ప్రజల ఐక్యతకు జాతీయ పతాకం ప్రతీకగా నిలుస్తుందని వివరించారు.ఆరోపణలు నిజమని విచారణలో తేలితే, జాతీయ పతాక గౌరవానికి సంబంధించిన చట్టాల ప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ గౌరవం విషయంలో చట్టం ముందు అందరూ సమానమే నని స్పష్టం చేశారు.అదే సమయంలో ఈ అంశాన్ని ఆధారంగా చేసుకుని సమాజంలో విద్వేషాలు, ఉద్రిక్తతలు పెంచవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిర్ధారణ కాని సమాచారాన్ని ప్రచారం చేయకుండా, వాస్తవాలను అధికారిక విచారణ ద్వారా నిర్ధారించి ప్రభుత్వం పారదర్శకంగా చర్యలు చేపట్టాలని కోరారు.దేశం ముందు, వ్యక్తులు తరువాత. జాతీయ పతాక గౌరవం ప్రతి భారతీయుడి బాధ్యత అని డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు.

# సర్‌పై నాలుగు రోజుల ప్రత్యేక ప్రచారం

**- ఈ నెల 22, 23, 29, 30 తేదీల్లో నిర్వహణ**
**- క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**
**- ఓటర్లకు సేవలందించేందుకు సమన్వయంతో కృషి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా జులై 31న ముసాయిదా జాబితా ప్రచురణ జరిగిందని.. అప్పటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ జరగనున్న నేపథ్యంలో ఈ నెల 22, 23, 29, 30 తేదీలను ప్రత్యేక ప్రచార దినాలుగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమం విజయవంతమయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు, బీఎల్‌వోలు చర్యలు తీసుకోవాలని, సమన్వయంతో పనిచేసి ఓటర్లకు సేవలందించాలని సూచించారు.గురువారం సచివాలయం నుంచి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) వివేక్ యాదవ్.. అన్ని జిల్లాల కలెక్టర్లతో సర్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జిల్లా అధికారులు హాజరయ్యారు. అక్టోబర్ 3వ తేదీన తుది జాబితా ప్రచురణ చేయాల్సి ఉన్నందున షెడ్యూల్ ప్రకారం అన్ని పనులను పూర్తిచేయాలని వివేక్ యాదవ్ సూచించారు. ఈ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నోటీసుల జారీ, ధ్రువపత్రాల పరిశీలన, విచారణ, తుది ఉత్తర్వుల జారీ తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి ప్రక్రియ సజావుగా జరిగేలా కృషిచే యాల న్నారు. ఫారం - 6, ఫారం - 7, ఫారం - 8ల పరిష్కారానికీ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక ప్రచార దినా ల్లో బీఎల్‌వోలు పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండి సేవలందిం చాల



న్నారు. ముసాయిదా జాబితాతో పాటు ఏఎస్ డీ డీ జాబితా, నోటీసులు జారీ అయిన వారి వివ రాలు వంటివి అందు బాటులో ఉంచుకొని దరఖాస్తులు స్వీకరించడంతో పాటు సందేహాలు నివృత్తి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## శిశు గృహ సంరక్షణలో ఉన్న బాలుడిని చట్టబద్ధంగా దత్తత

**దత్తత ప్రక్రియలో అన్ని నిబంధనలు, పత్రాలను పరిశీలన**
**జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రత్యేక దత్తత సంస్థ శిశు గృహంలో సంరక్షణలో ఉన్న బాలుడిని గురువారం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆధ్వర్యంలో చట్టబద్ధంగా దత్తతు ప్రక్రియను చేపట్టడం జరిగింది. దత్తత ప్రక్రియలో భాగంగా బాలుడి గుర్తింపుకు సంబంధించిన వివరాలు, దత్తత తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, సంబంధిత ధ్రువపత్రాలు, పత్రికా ప్రకటన, ఇతర అవసరమైన రికార్డులను పరిశీలించారు. దత్తత ప్రక్రియలో చట్టపరమైన నిబంధనలు, నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించేలా అధికారులు తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బాలుడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, ఇప్పటివరకు నిర్వహించిన వైద్య పరీక్షలు, ఆరోగ్య రికార్డుల గురించి జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాలుడి ఆరోగ్యానికి సంబంధించిన అన్ని వివరాలను దత్తత తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. దత్తత తీసుకుంటున్న తల్లిదండ్రులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడి, బాలుడిని ప్రేమతో, బాధ్యతతో పెంచాలని సూచించారు. బాలుడి ఆరోగ్యం, పోషణ, విద్య, భద్రత, సంక్షేమం మరియు సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. బాలుడికి సురక్షితమైన, ప్రేమపూర్వకమైన కుటుంబ వాతావరణాన్ని కల్పిస్తూ, అతని భవిష్యత్తుకు అవసరమైన అవకాశాలను అందించాలని దత్తత తల్లిదండ్రులకు సూచించారు. దత్తత అనంతరం బాలుడికి కన్నబిడ్డతో సమానంగా అన్ని హక్కులు, బాధ్యతలు, కుటుంబ సౌకర్యాలు కల్పించబడతాయని అధికారులు తెలిపారు. దత్తత ప్రక్రియను సంబంధిత చట్టపరమైన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. బాలల సంరక్షణ, రక్షణ, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుం దని అధికారులు తెలిపారు. శిశు గృహంలో సంరక్షణ పొందుతున్న బాలల భద్రత, ఆరోగ్యం, పోష ణ, విద్య, భవిష్యత్ సంక్షేమానికి అవసరమైన చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ ద్వారా పిల్లలకు సురక్షితమైన కుటుంబ వాతావరణం, మెరుగైన భవిష్యత్తు కల్పించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తానా బేగం, అడాప్షన్ ఆఫీసర్ జాన్సన్, లీగల్ ఆఫీసర్ కిరణ్, శిశు గృహ మేనేజర్ దీపిక, సోషల్ వర్కర్ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సహాయం



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ మండల పరిధిలో పెద్దకళ్లేపల్లి శివారు చిల్లపాలెంలో ఇటీవల గంజాల సుధాకరరావు-చిన్నమ్మాయి దంపతులు తమ కుటుంబంతో నివసించే పూరిల్లు ఇటీవల అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. బాధిత కుటుంబానికి రెడ్ క్రాస్ మోపిదేవి సబ్ బ్రాంచ్ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు ఆధ్వర్యంలో హెవీ టార్పాలిన్, వంటపాత్రలు అందచేశారు. అవనిగడ్డ టీచర్స్ ఆధ్వర్యంలో వంట పాత్రలు, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, కూరగాయలు అందచేశారు. కార్యక్రమంలో మోపిదేవి రెడ్ క్రాస్ ట్రెజరర్ కందుల సీతారామయ్య, ఆర్ఐ విశ్వనాథ్, వీఆర్ఓ జీ.వేణుగోపాలరావు,గ్రామ ప్రముఖులు తుమ్మా లక్ష్మీనారాయణ, తుమ్మా వెంకన్నబాబు, ఉపాధ్యాయులు ఈ.సువర్ణ, అబ్దుల్ హసీనా తదితరులు పాల్గొన్నారు.

## మీర్ రిజ్వాన్ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 82 వ జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ
అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మీర్ రిజ్వాన్ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ 82 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. చల్లపల్లిలో ఎన్టీఆర్ పార్క్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా రిజ్వాన్ మాట్లాడుతూ భారతదేశ యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి దేశ రాజకీయాలలో యువతకు పెద్ద పీటవేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని ఆయన అన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి కేంద్రం నుంచి నేరుగా గ్రామాలకు నిధులను ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు రాజీవ్ అనే ఆయన అన్నారు ప్రస్తుత దేశ రాజకీయాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశం అభివృద్ధి పథంలోకి నడుస్తుందని కావున 2029 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేయటమే ప్రతి కార్యకర్త లక్ష్యంగా చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండేటి భాస్కరరావు,జగ్గవరపు బాబురావు,తల తోటి సాల్మన్ రాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పార్కులు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**పర్యాటక ప్రాంతాలను ఆదాయ వనరులుగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
విజయవాడ నగరంలోని పార్కులు, పర్యాటక ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు వాటిని ఆదాయ వనరులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు.విజయవాడ కలెక్టరేట్‌లోని ఏపీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధ్యక్షతన టూరిజం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలు, నగరం లోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, పార్కుల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు వినోదాన్ని అందించే కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై సమావేశంలో చర్చిం చారు. విజయవాడ నగరంలోని పార్కుల ను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన అనుభూతిని కల్పించా లని కలెక్టర్ సూచిం చారు. పార్కులలో అవసరమైన మౌలిక వసతుల



ను మెరుగుపరచడంతో పాటు, వాటిని సమర్థవంతంగా వినియోగించుకుని ఆదాయ వనరులుగా మార్చే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. బెరం పార్క్, భవానీ ఐలాండ్, ఫెర్రీ ఘాట్ తదితర పర్యాటక ప్రాంతాల్లో ప్రతి శని, ఆదివారాల్లో ప్రజలను ఆకర్షించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశిం చారు. స్థానిక కళలు, సాంస్కృతిక కార్యక్ర మాలు, వినోదాత్మక కార్యక్రమాలు తదితరాలను నిర్వహించడం ద్వారా నగర ప్రజలతో పాటు పర్యాటకులను కూడా ఈ ప్రాంతాల వైపు ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. విజయవాడ నగరంలోని మ్యూజియం, మొగల్రాజపురంలోని గృహాలు తదితర చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను పర్యాటకులు సందర్శిం చేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఆయా ప్రాంతాల ప్రాధాన్యతను తెలియజేసే సమాచారాన్ని అందుబాటులో ఉంచడంతో పాటు పర్యా టకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సింగ్‌నగర్‌లో సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సిబార్ డిస్నీల్యాండ్ను వినియోగంలోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశిం చారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని నగర ప్రజలకు వినోదం, ఆహ్లాదాన్ని అందించే ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందించాలని సూచిం చారు. విజయ వాడ నగర ప్రజలు కు టుంబ సభ్యులతో కలిసి తమ ఖాళీ సమయాన్ని ఆనందంగా గడిపేలా పర్యాటక, వినోద ప్రాంతాలను అభివృద్ధి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. నగరంలోని పర్యాటక ప్రదేశాలను అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించి, పర్యాటకుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పర్యాటక శాఖ, జిల్లా యంత్రాంగం, సంబంధిత శాఖలు మరియు టూరిజం కౌన్సిల్ సభ్యులు సమన్వ యంతో పనిచేసి విజయవాడ నగరాన్ని మరింత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతిపాదిత అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి, వాటి పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో పర్యాట క శాఖ రీజినల్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి, జిల్లా టూరిజం అధికారి కొల్లేటి రమేష్, టూరిజం కౌన్సిల్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత ఉపరాష్ట్రపతి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



**కృష్ణా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎం. నవీన్**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
ఈ నెల 24వ తేదీన భారత ఉపరాష్ట్రపతి విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి రానున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని కృష్ణాజిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎం. నవీన్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయములోని విశిష్ట అతిథుల భవన సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడుతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఏలూరు జిల్లాలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నందున, గన్నవరం విమానాశ్రయంలో స్వాగతం, తిరుగు ప్రయాణ కార్యక్రమాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని తెలిపారు. పర్యటన




ఏర్పాట్లకు ఆర్డీఓ గుడివాడను ఓవరాల్ ఇన్‌చార్జిగా నియమించి, అన్ని శాఖల అధికారు లు ఆయనతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. వీఐపీ రిసెప్షన్, గ్రీన్ రూమ్‌లు, పార్కింగ్, అల్పాహారం, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. ఉపరాష్ట్రపతికి అందించే ఆహారం, అల్పాహారం నాణ్యతను ఫుడ్ సేఫ్టీ అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైన నమూనాలను సేకరించి పరీక్షించాలని ఆదేశించారు.వైద్యపరం గా అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా డీఎంహెచ్ఓ, డీసీహెచ్ఎస్, జీజీహెచ్, ఏపీవీవీపీ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అత్యవసర వైద్య పరికరాలు, వైద్య నిపుణులను అందు బాటులో ఉంచాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో విమానాశ్రయం నుంచి ఏలూరు జిల్లా ముసునూరు వరకు భద్రతా చర్యలను పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఉపరాష్ట్రపతి కాన్వాయ్‌ను ఏలూరు జిల్లా నుంచి ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో కృష్ణాజిల్లా పరిధిలో అవసరమైన పైలట్ వాహనాలను సమన్వయం చేయాలని తెలిపారు. విమానా శ్రయం నుంచి గమ్యస్థానం వరకు మొత్తం రూట్‌ను మరోసారి క్షుణ్ణంగా పరిశీ లించి, ముఖ్యమైన రూట్ పాయింట్లను గుర్తిం చాలని సూచించారు.విమానాశ్రయంలోని కొత్త టెర్మినల్‌తో పాటు అన్ని కీలక ప్రాంతాలను భద్రతా పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు. విమానాశ్రయం, పార్కింగ్ ప్రాంతాలు, మొత్తం ప్రయా ణ మార్గంలో బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, వీడి యో బృందాలను అవసరమైన విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పార్కింగ్ ప్రాంతాల్లోకి వచ్చే వాహనాలను పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన అనంతరం మాత్రమే అనుమతించాలని, అనధికారిక వాహనాలు, జనసమూహాలను ప్రధాన మార్గం వద్దనే నియంత్రించాలని స్పష్టం చేశారు.ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా జాతీయ రహదారిపై ముఖ్యమైన జంక్షన్లు, ఫ్లైఓవర్ల కింద ఉన్న జాయినింగ్ పాయింట్లను గుర్తించి బారికేడింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. కాన్వా య్ మార్గంలో వాహనాలు అక స్మా త్తుగా ప్రవేశించకుండా ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూ చించారు. సమావేశంలో ఇంచార్జ్ ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఏకే దేశ్వాల్, విమానాశ్రయ సీఎస్‌వో కె. ధర్మేంద్ర, డిప్యూటీ కలెక్టర్ ఎస్ పోతురాజు, గుడివాడ ఆర్డీఓ జి బాలసుబ్రమ ణ్యం, గన్నవరం తహసిల్దార్ శివయ్య, వివిధ ప్రభు త్వ శాఖల జిల్లా అధికారులు, స్పెషల్ బ్రాంచ్ సిఐ వై సత్య కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## SK బ్యూటీ పార్లర్ ను ప్రారంభించిన విక్కుర్తి



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ
SK బ్యూటీ పార్లర్ ను తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు ప్రారంభించారు. అవనిగడ్డలో మూడవ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన SK బ్యూటీ పార్లర్ ను నిర్వాహకులు సయ్యద్ జమాలుద్దీన్ ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవానికి వెళ్లిన విక్కుర్తి, బ్యూటీ పార్లర్ ను ప్రారంభించడంతో పాటు కస్టమర్లకు అందించే సేవల వివరా లను అడిగి తెలుసుకున్నారు.ముఖ్య అతిథిగా విచ్చేసి, బ్యూటీ పార్లర్ ను ప్రారంభించిన విక్కుర్తిని పార్లర్ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.నూతన హంగులతో ఏర్పాటు చేసిన SK బ్యూటీ పార్లర్ దినదినాభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా విక్కుర్తి ఆకాంక్షించారు.కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ బండే రాఘవ, సీనియర్ నాయకులు పరుచూరి దుర్గాప్రసాద్, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు, కమ్మిలి సుబ్రహ్మణ్యం, రేపల్లె ఈశ్వరరావు, మొగల్ మురాద్, ఖలీల్, పూతబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

ప్రజాభూమి

జనరల్ 13

శుక్రవారం 21 ఆగస్టు 2026

# ట్రాఫిక్ నియంత్రణపై కీలక సూచనలు




**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**

ఈ నెల 24న ముసునూరులో జరగనున్న ఉప రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ కే. ప్రతాప్ శివ కిషోర్ కలెక్టర్, ఐజీతో కలిసి హెలిప్యాడ్, సమావేశ ప్రాంగణం, పార్కింగ్, రూట్లను పరిశీలించారు. 22న జరిగే అనంతరం పర్యటన, ట్రాఫిక్ డైవర్షన్లపై పూర్తి స్పష్టత వస్తుందని తెలిపారు. అనంతరం నూజివీడు పోలీస్ సర్కిల్‌ను సందర్శించి శాంతిభద్రతలు, ట్రాఫిక్, కేసులు, పోలీస్ వసతులపై సమీక్షించారు. పోలీస్ క్వార్టర్స్‌తో పాటు చాట్రాయి పోలీస్ స్టేషన్‌ను కూడా పరిశీలించారు. సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ దొంగతనం జరిగిన తర్వాత నిందితులను పట్టుకోవడం కంటే నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఇళ్లు, వీధులు, గ్రామాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, ఆలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్లకు అనుసంధానం చేసుకోవాలని కోరారు. ఇంట్లో ఎక్కువ మొత్తంలో బంగారం ఉంచకుండా బ్యాంకు లాకర్లను వినియోగించాలని సూచించారు. బయటకు వెళ్లే సమయంలో పోలీస్ శాఖ అందించే సేవ ద్వారా ఇంటి వద్ద తాత్కాలిక నిఘా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. జాబ్, వీసా మోసాలపై అప్రమత్తం ఉద్యోగం, వీసా ఇప్పిస్తామని డబ్బులు అడిగే వారిని నమ్మవద్దని ఎస్పీ హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలను పోలీసులకు అందిస్తే ద్వారా వారి గత నేర చరిత్రను పరిశీలించవచ్చని తెలిపారు. రైతులు అప్రమత్తంగా ఉండాలి. కొత్తగా వచ్చే వ్యాపారులు అధిక ధర ఇస్తామని చెప్పినప్పుడు అత్యాశకు గురికావద్దని ఎస్పీ రైతులకు సూచించారు. పంటలు విక్రయించే ముందు వ్యాపారుల వివరాలను పోలీసుల ద్వారా ధృవీకరించుకోవాలని, తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని కోరారు.

**ట్రాఫిక్‌పై ప్రజలకు సూచనలు**

నూజివీడులో రోడ్లు విశాలంగా ఉన్నప్పటికీ ఇష్టానుసార పార్కింగ్ వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని ఎస్పీ అన్నారు. షాపు యజమానులు కస్టమర్ల వాహనాలను నిర్దేశిత ప్రాంతాల్లోనే పార్కింగ్ చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్టీసీ బస్సులు బస్ బేలలోనే నిలిపేలా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి సిబ్బందిని కేటాయించాలని ఆదేశించారు.

**తోపుడు బండ్లకు ప్రత్యేక ప్రాంతాలు**

పండ్ల దుకాణాలు, తోపుడు బండ్లకు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేని ప్రాంతాలను గుర్తించి ప్రత్యేకంగా నంబరింగ్ చేయాలని సూచించారు. ప్రజలు, వ్యాపారులు కలిసి బాధ్యతగా వ్యవహరిస్తే అదనపు ఖర్చు లేకుండానే అనేక సమస్యలను పరిష్కరించవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.

## 22ఎ ఎర్రర్ ఫ్రీ విలేజ్‌గా బల్లిపాడు



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

తాళ్లపూడి మండలంలోని బల్లిపాడు రెవెన్యూ గ్రామాన్ని 22ఎ ఎర్రర్ ఫ్రీ విలేజ్ గా గుర్తించడం జరిగిందని తాళ్లపూడి మండల తహసిల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు. గురువారం బల్లిపాడు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం భూమిలో ఎటువంటి ప్రైవేట్ వ్యక్తులు భూములు కలిసి లేవని తెలియజేశారు. గ్రామసభలో రైతుల వద్ద నుంచి ఎటువంటి విజ్ఞప్తులు రాలేదని అంతా సక్రమంగా ఉందని తాసిల్దార్ తెలిపారు.

## పైడిమెట్ట పాఠశాలలో రోజూ శుభదిన భోజనమే...

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇకపై ప్రతిరోజూ మధ్యాహ్న భోజనంలో పెరుగు అందించేందుకు దాతలు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమాన్ని గురువారం నుంచి ప్రారంభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు తెలిపారు. విద్యార్థులకు మూడు నెలల పాటు పెరుగు అందించేందుకు ముగ్గురు దాతలు ముందుకు వచ్చినట్లు ఆయన వివరించారు. పేడాడ భాస్కరరావు తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా మొదటి నెలకు, కొమానపల్లి సత్యనారాయణ రెండో నెలకు, పసలపూడి సూర్యకాంతం మూడో నెలకు పెరుగు అందించేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. గురువారం



ప్రారంభ కార్యక్రమంలో దాతలు పెరుగు అందించగా, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వడ్డించారు. మిగిలిన నెలలకు కూడా దాతలు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని, వారి సహకారంతో సంవత్సరం పొడవునా విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పెరుగు అందించేలా చర్యలు తీసుకుంటామని ప్రధానోపాధ్యాయులు దుర్గారావు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారాన్ని దృష్టిలో ఉంచుకుని దాతలు ముందుకు వచ్చి పెరుగు అందించడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మూడు నెలలకు పెరుగు ఏర్పాటు చేసిన దాతలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు ధర్మాన రాము, విద్యార్థులు, దాతలు పేడాడ భాస్కరరావు, కొమానపల్లి సత్యనారాయణ, పసలపూడి రత్నప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురం మండలంలోని మూడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పునరుద్ధరించాలి

- వేలాది ఎకరాలకు సాగునీరు అందించే పథకాలు శిథిలావస్థలోకి వెళ్లాయి.
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి, జలవనరుల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని ఆత్రేయపురం మండలంలో శిథిలావస్థకు చేరిన మూడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, లొల్ల లాకుల ప్రాంతానికి కొంత మెట్ట భూమి ఉండటంతో అక్కడ గ్రావిటీ ద్వారా సాగునీరు అందించే పరిస్థితి లేదని, అందువల్ల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలపైనే రైతులు ఆధారపడుతున్నారని తెలిపారు. ఆత్రేయపురం మండలంలోని ఉచ్చిలి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా 1,176 ఎకరాలు, వసంతవాడ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా 2,010 ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉందన్నారు. అదేవిధంగా మేజర్ ఇరిగేషన్ పరిధిలోని పేరవరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని వివరించారు. ఈ మూడు పథకాలు సక్రమంగా పనిచేస్తేనే ఆయా ప్రాంతాల రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందుతుందని చెప్పారు. ప్రస్తుతం మూడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు శిథిలావస్థకు చేరాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా ఉచ్చిలి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పూర్తిగా దెబ్బతిన్నందున పునర్నిర్మాణానికి సుమారు రూ.9 కోట్ల అంచనా రూపొందించినట్లు తెలిపారు. వసంతవాడ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి మరమ్మతులు చేపట్టేందుకు సుమారు రూ.3.60 కోట్ల అంచనా సిద్ధం చేసినట్లు చెప్పారు. అదేవిధంగా పేరవరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో రెన్యూవేషన్ చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వివరించారు. ఈ మూడు పథకాలకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసి, పునరుద్ధరణ పనులను త్వరితగతిన చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో అనేక లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు గత ప్రభుత్వ హయాంలో సరైన నిర్వహణ లేక శిథిలావస్థకు చేరాయని, దీంతో ఆయకట్టు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సత్యానందరావు అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పునరుద్ధరణ ద్వారా లక్షలాది ఎకరాల ఆయకట్టు రైతులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా శిథిలమైన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని పేర్కొన్న ఎమ్మెల్యే, ఆత్రేయపురం మండలంలోని ఉచ్చిలి, వసంతవాడ, పేరవరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల విషయంలో ప్రత్యేక నిర్ణయం తీసుకుని పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతుల సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు

## మంత్రి సుభాష్‌పై నిరాధార ఆరోపణలు చేసిన రంగాబాబు అరెస్టు ...!

రామచంద్రపురం కోర్టుకు తరలింపు.

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పై నిరాధార ఆరోపణలు చేస్తున్నాడనే నెపంతో రంగబాబు అనే వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. ఈమేరకు గురువారం రామచంద్రపురం సిఐ వెంకటనారాయణ స్థానిక విలేఖరులతో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ జిల్లా కృతి వెన్ను మండలం చినగొల్లపాలెం గ్రామానికి చెందిన ఏలూరి రంగబాబు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పై నిరాధార వార్తలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మంత్రి సుభాష్ ని మానసిక వేదనకు గురిచేసి, ఆయన గౌరవ మర్యాదలకు భంగం కలిగించాలనే ఉద్దేశంతో రంగబాబు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు .వాసంశెట్టి సుభాష్ ఏలూరి రంగబాబుకి సంబంధించిన 36 ఎకరాల భూమిని కబ్జా చేశారని, అధికార బలంతో తన భూమిని ఆన్లైన్ మ్యుటేషన్ ద్వారా తనకు చెందిన భూమిని సుభాష్ పేరున ట్రాన్స్ఫర్ చేయించుకున్నారని అసత్య ప్రచారం చేస్తూ, పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా చేస్తున్నాడని అన్నారు. రంగబాబు గతంలో చాలామంది ప్రజాప్రతినిధులను బెదిరించి, వారిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసేవాడని సిఐ పేర్కొన్నారు . మంత్రితో



పాటు ఇతర ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలను, అధికారులను లక్ష్యంగా చేసుకొని, ఒక పథకం ప్రకారం సోషల్ మీడియాను వేదికగా చేసుకుని దూషణలకు పాల్పడుతూ వారిని మానసికంగా వేధిస్తూ నిరాధార ఆరోపణలు చేస్తూ, ప్రజలలో వారి పట్ల తప్పుడు అభిప్రాయాలు కలిగేలా అబద్ధపు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నాడని అన్నారు. ఇతనిపై గతంలో ఈ విధమైన చర్యలపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైనట్లు తెలిపారు. రంగబాబు పై కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్ ఉందని సిఐ తెలిపారు. మంత్రి సుభాష్ గౌరవ మర్యాదలకు భంగం కలిగించాలనే ఉద్దేశంతో సోషల్ మీడియాలో నిరాధార ఆరోపణలు చేసిన ఏలూరి రంగబాబు పై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా రామచంద్రపురాని చెందిన తలబత్తుల మురళి కృష్ణ, కుడిపూడి పణి తేజ, సిద్దాబత్తుల శివ మోహన్ లు రామచంద్రాపురం పోలీస్ స్టేషన్లో చేసిన ఫిర్యాదు మేరకు ముద్దాయి ఏలూరి రంగబాబు ని అరెస్ట్ చేసి రామచంద్రపురం ఎ జె ఎఫ్ సి ఎం కోర్టుకు తరలించినట్లు సిఐ వెంకటనారాయణ తెలిపారు.

## కొత్తపేటలో మెగా జాబ్ మేళా

- యువతకు ఉద్యోగ అవకాశాలే లక్ష్యంగా మెగా జాబ్ మేళా
- పాల్గొన్న యువనాయకుడు బండారు సంజీవ్.
- ముందస్తుగా సంజీవ్ పుట్టినరోజు వేడుకలు.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**

యువతకు విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కోతపేటలోని వి.కె.వి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మెగా జాబ్ మేళా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కోతపేట, వికాసా ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు పలు ప్రముఖ సంస్థలు హాజరై యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. ఈ కార్యక్రమానికి కోతపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు, యువనాయకుడు బండారు సంజీవ్ హాజరై జాబ్ మేళా ఏర్పాట్లను



పరిశీలించారు. ఉద్యోగాల కోసం వచ్చిన యువతతో మాట్లాడి వారి విద్యార్హతలు, నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.

**ప్రముఖ సంస్థల భాగస్వామ్యం**

జాబ్ మేళాలో ఫాక్స్‌కాన్, ప్రీమియర్ ఎనర్జీ, అపోలో టైర్స్, టీవీఎస్ సుందరం ఫాస్టెనర్స్, టాటా ఏఐఏ, అవంతి సీ ఫుడ్స్, ఐసీఐసీఐ-ఎన్ఐఐటీ బ్యాంక్, ఎస్‌బీ మోటార్స్, అపోలో ఫార్మసీ, డెక్కన్ ఫైన్ కెమికల్స్ తదితర ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరై తమ విద్యార్హతలు, వివరాలను నమోదు చేసుకుని వివిధ సంస్థల ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అర్హత, నైపుణ్యాల ఆధారంగా ఎంపికైన అభ్యర్థులకు సంస్థల ప్రతినిధుల సమక్షంలో కాల్ లెటర్లు అందజేశారు. ఉద్యోగాలు సాధించిన యువత ఆనందం వ్యక్తం చేశారు.

**సంజీవ్‌కు ముందస్తు పుట్టినరోజు వేడుకలు**

అనంతరం యువనాయకుడు బండారు సంజీవ్ పుట్టినరోజును పురస్కరించుకుని కళాశాలలో ముందస్తు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ్ కేక్ కట్ చేయగా కళాశాల సిబ్బంది, యువత ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. యువతకు నేరుగా ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహించడం పట్ల నిరుద్యోగ యువత హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ నిర్వహించాలని ఆకాంక్షించారు.

## ఎస్‌ఎస్ హోటల్ ఘటనపై బాధితుల ధర్నా..

-రాకపోకలకు తీవ్ర అంతరాయం



**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి గ్రామ సమీపంలోని ఎస్ఎస్ హోటల్ యజమాని, సిబ్బందిపై మంగళవారం జరిగిన దాడి ఘటనలో బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ గురువారం ఆగిరిపల్లి హైస్కూల్ కూడలి వద్ద బాధితులు, వారి కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ధర్నా కారణంగా హైస్కూల్ కూడలి వద్ద రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. నూజివీడు నుంచి విజయవాడ, విజయవాడ నుంచి నూజివీడు వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు, లారీలు, త్రిచక్ర, ద్విచక్ర వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోవడంతో రహదారిపై తీవ్ర రద్దీ ఏర్పడింది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ధర్నా నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని నూజివీడు గ్రామీణ సిఐ నాగేంద్ర కుమార్ ఎస్ఐ నాగరాజు పర్యవేక్షించారు.

## ఎన్నికల పోలింగ్ కేంద్రాల పరిశీలన

23న పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ జాబితా ప్రచురణ.

26 వరకు అభ్యంతరాల స్వీకరణ - 31న తుది జాబితా.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**



రాబోయే పంచాయతీ, ఎంపీటీసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలించారు. పోలింగ్ కేంద్రా ల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఏర్పాట్లు ఉన్నాయా లేదా అనే అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేశారు. మండలంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించి 180 పోలింగ్ కేంద్రాలు, ఎంపీటీసీ ఎన్నికలకు 77 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అవసరమైన సదుపాయాలు, వసతులపై సమగ్రంగా వివరాలు సేకరించారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన పోలిం గ్ కేంద్రాల డ్రాఫ్ట్ జాబితాను ఈ నెల 23న ప్రచురించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ జాబితాపై అభ్యంతరాలను ఆగస్టు 26 వరకు స్వీకరిస్తారు. అనంతరం అభ్యంతరాలను పరిశీ లించి ఆగస్టు 29న జిల్లా కలెక్టర్ ఆమోదం పొందనున్నారు. ఆగస్టు 31న తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రచురించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో తహసీల్దార్ ముక్తేశ్వరరావు, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎంపీడీఓ వీరేష్, సంబంధిత పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్‌కు సేవా సామ్రాట్ పురస్కారం



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను గుర్తించి హైదరాబాద్‌లోని జీవన వాహిని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా సామ్రాట్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రత్తిపాటి నాగరాజు మాట్లాడుతూ.. నిరుపేదలు, దివ్యాంగులు, అవసరంలో ఉన్న వారికి సేవ చేయడమే ట్రస్ట్ లక్ష్యమని తెలిపారు. ట్రస్ట్ సేవలకు సహకరిస్తున్న విశిష్ట దాత డాక్టర్ వై.ఎన్. మూర్తి (తాళ్లపూడి), మంగన్న సర్జికల్ అండ్ మెటర్నిటీ నర్సింగ్ హోమ్, అంకబాబు, ప్రవీణ్, జోడాల వెంకటేశ్వరరావుతో పాటు ట్రస్ట్ సభ్యులు, దాతలు, సహకారులు, పత్రికా విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది నిరుపేదలు, దివ్యాంగులు, ఆపదలో ఉన్న వారికి సేవలు అందిస్తామని పేర్కొన్నారు. "మానవ సేవే మాధవ సేవ" అనే ఆశయంతో సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో దేగపాటి సందీప్, డాక్టర్, లాయర్ సురేష్, ప్రత్తిపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రతపై పోలీసుల అవగాహన సదస్సు



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**

విద్యార్థులు మహిళలు, బాలికల భద్రతతో పాటు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై పూర్తి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ ఆదేశాల మేరకు, కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ ఉత్తర్వుల ప్రకారం అంకంపాలెం గ్రామంలోని శివ శివాని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం విద్యార్థులతో అనుసంధాన కార్యక్రమం నిర్వహించారు. రావులపాలెం రూరల్ సీఐ చి. విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్ఐ ఎస్. రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మహిళలు, బాలల భద్రత, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ శక్తి యాప్ వినియోగ విధానాన్ని విద్యార్థులకు వివరించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో అప్రమత్తతే కీలకమని తెలిపారు. విద్యార్థులు తమకు ఎదురయ్యే సమస్యలను భయపడకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఏదైనా సమస్య ఉన్న విద్యార్థులు నేరుగా రావులపాలెం రూరల్ సీఐ చి. విద్యాసాగర్‌ను 9440796527 నంబర్‌లో సంప్రదించవచ్చని పోలీసులు తెలిపారు. విద్యార్థుల భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తోంది

- సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో ప్రయోజనం
- అసెంబ్లీలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రెండేళ్ల కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా వేగంగా పురోగమిస్తోందని పేర్కొన్నారు. అసెంబ్లీలో సూపర్ సిక్స్ పథకాలపై జరిగిన చర్చలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పింఛన్ల పెంపు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తున్నాయని అన్నారు. సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక



ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి కీలక ప్రాజెక్టులు పూర్తయితే ఆంధ్రప్రదేశ్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనపై ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు చేశారు. 'ఒక్క చాన్స్' పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రివర్స్ టెండర్ల పేరుతో అభివృద్ధి ప్రాజెక్టులను నిలిపివేసిందని ఆరోపించారు. కక్ష సాధింపు ధోరణితో పెట్టుబడిదారులను, కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్లిపోయే పరిస్థితి కల్పించిందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ప్రజలపై పన్నుల భారం మోపిన గత ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. గత పాలనలో జరిగిన విధ్వంసాన్ని సరిదిద్దుతూ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసి బంగారు భవిష్యత్తు వైపు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు.

## శ్రీ గండి పోచమ్మ అమ్మవారికి 5 కేజీల వెండి కవచం




ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

కొవ్వూరు మండలం కుమారదేవం గట్టు పై కొలువైన శ్రీ గండి పోచమ్మ అమ్మవారికి సుమారు ఐదు కేజీల వెండి కవచం తయారు చేయించేందుకు శిరిపురపు కుటుంబ సభ్యులు వెండిని బహుకరించారు. ఈ సందర్భంగా సీనియర్ రాజకీయ నాయకులు శిరిపురపు మదన మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. తన తల్లి శిరిపురపు కనకమ్మ జ్ఞాపకార్థం కుమారులు శిరిపురపు చంద్రశేఖర్ రెడ్డి, సుజాత, శిరిపురపు మదన మోహన్ రెడ్డి, సుజన కుటుంబ సభ్యులు కలిసి ఈ వెండిని అమ్మవారికి సమర్పించినట్లు తెలిపారు. దశరా నవరాత్రుల సందర్భంగా వెండి కవచంతో అమ్మవారిని అలంకరించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుంకవల్లి వెంకట పోశారావు, ఈవో వెంకటలక్ష్మి, టీడీపీ సీనియర్ నాయకులు వట్టికూటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంపై హర్షం వ్యక్తం



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

బీసీ మహిళ దళవాయి రమాదేవికి ఎమ్మెల్సీగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వర్ల రామయ్యకి ఎమ్మెల్సీ పదవి తెలుగుదేశం పార్టీ ఇవ్వడంపై మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ అని ముఖ్యమంత్రి వర్యులు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి బీసీలపై ఉన్న మమకారం బడుగు బలహీన వర్గాలకు ఇస్తున్నటువంటి ప్రాధాన్యత ఒక బీసీగా మరువలేమని, అదేవిధంగా బీసీలు తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు మద్దతుగా ఉంటారని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కి కూడా ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## గిరిజనేతర భూముల్లో ఆదివాసి జెండాలు



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

గిరిజనేతర భూముల్లో ఆదివాసి జెండాలు పాతి భూములను స్వాధీనం చేసుకున్న సంఘటన మండలంలో జరిగింది. మండలంలోని కొప్పల్లి, శబరిరాయిగూడెం గ్రామాలలో గిరిజనేతర భూముల్లో స్తానిక ఆదివాసీలు భూ ఉద్యమ పోరాటం ప్రారంభించి, పోలవరం భూ నష్ట పరిహారం తీసుకున్న గిరిజనేతర భూముల్లో, ఆదివాసి జెండాలు పాతి భూములను స్వాధీన పరుచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి వి ఆర్ పురం మండలం ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల కమిటీ నాయకులు స్తానిక ఆదివాసీలకు మద్దతు తెలిపారు.

## దళితవాడల్లో సమస్యలుపై కలెక్టరేట్ వద్ద ధర్నా విజయవంతం చేయాలి.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు



దళిత పేటల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాజులూరు మండలం మంజేరు,శీల, గ్రామలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌలు రైతులు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వళ్లు రాజబాబు,ఎం రాజశేఖర్ మాట్లాడరు. కాజులూరు మండలంలో దళితపేట ల్లో ప్రతీ చోటా సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సామాజిక శంఖారావం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 24 వ తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంజేరు, శీల దళిత కాలనీల్లో సిమెంట్ రోడ్డులు పాడయ్యి వర్షం నీరు నిలవ ఉండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాగడానికి మంచి నీరు వారం రోజులకి ఒకసారి ఇస్తున్నారని, అవి కూడా కాలువ నీరు రంగులో వుంటున్నాయని తెలిపారు. స్మశానం లో సౌకర్యం లేదని, రోడ్డు, కరెంటు, షెడ్డు లేవని అన్నారు. ఉపాధి లేక అప్పులు పాలవ్వ తూన్నారని తెలియ చేసారు. 24 వ తేదీ జరిగే ధర్నాలో తాము పాల్గొంటామని తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కృష్ణ మూర్తి, సఖిలే నాగేశ్వరావు, వినకోటి సత్యనారాయణ, నేరేడిమిల్లి సత్యనారాయణ,సూర్య చంద్రరావు, ముడుగు బాలయోగి మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు నదీ తీరం ఆహ్లాద కరంగా ఉండాలి

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



రానున్న పుష్కరాల సందర్భంగా పుష్కర స్నానం ఘట్టాలన్నీ పుణ్య స్నానాలు చేసేందుకు వీలుగా ఉండాలని, ఎటువంటి కలుషిత నీరు నదిలోకి చేరకూడదని, నదీ తీరంలోకి వెళ్లే పరిసరాలాన్ని ఆహ్లాదకరంగా ఉండాలని సి.ఆర్.డి పరిపాలనా కార్యాలయం నుండి వచ్చిన అధికారి బి. గోపిచంద్ ఆదేశించారు. తాళ్లపూడి మండలం లో గోదావరి నధీ తీరం లో స్నానం ఘట్టాలను పరిశీలించేందుకు రాష్ట్ర స్థాయి అధికారులు బి. గోపిచంద్, ఏస్. నరేష్ బాబు, జ్యోతిబాబులు విచ్చేసారు. ఈ నేపధ్యం లో తాళ్లపూడి మం డలం లోని ప్రక్కిలంక, తాళ్లపూడి, వేగేశ్వరపురం స్నానఘట్టలను సందర్శించి, వీబిజి రాంజీ సిబ్బందికి పుష్కర గాట్లలో మొక్కలు నాటాలని , పంచాయతీ కార్యదర్సులకు శానిటేషన్ వ్యక్తిగత మరుగుదొడ్ల విషయంలో కొన్ని సూచనలు చేసారు. వీరితో పాటు స్థానిక కూటమి నాయకులు హాజరయ్యారు.

# రేఖపల్లిలో ప్రపంచ దోమల దినోత్సవంపై ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

మండలంలోని రేకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ నీలు ఫర్ ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం ర్యాలీ గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా రేకపల్లి ఆరోగ్య కేంద్రం నుండి రేఖపల్లి జంక్షన్ వరకు నినాదాలు చెప్పుకుంటూ, దోమకాటు పెనుముప్పు నెట్ కట్టు దోమ పట్టు, దోమతెరలు వాడండి దోమ కాటు నివారించండి, వేపాకు పొగ దోమలకు సెగ, నీటి నిలువలు దోమలకు ఆవాసాలు, దోమ కాటు వద్దు, దోమతెరలు ముద్దు, దోమల నియంత్రణ మనందరి బాధ్యత, ప్రతి శుక్రవారం ఒక శుభ్రా వారం కావాలి, అంటూ నినాదాలు చెప్పుకుంటూ రేఖపల్లి జంక్షన్ వరకు వెళ్లి, మానవహారం చేసి, దోమల నివారణ గురించి





ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి ఇంట్లో నీరు నిలవకుండా చేయాలనీ, అలాగే వేస్ట్ వస్తువులను బోర్లించి పెట్టాలని, అలాగే దోమ తెరలు తప్పనిసరిగా వాడాలని అవగాహన కల్పించారు. ఈ కాలంలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందనీ, కావున ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలనీ, పంచాయతీ వారిచే నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో యాంటీ లార్వా ఆపరేషన్ చేయించాలని, అలాగే ఫాగింగ్ రాత్రిపూట పొగ పెట్టుట వంటి కార్యక్రమాలు సైతం జరుగుతుందనీ, అలాగే మలేరియా ప్రభావిత గ్రామాలలో దోమల మందు పిచికారి చేయ డం కూడా జరిగిందనీ పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పిహెచ్ఎన్ భద్రకాళి, ఏఎన్ఎంలు చంద్రమ్మ, పార్వతి, లక్ష్మి, మహేశ్వరి శశికళ హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్, సతీష్, రత్తయ్య, సి హెచ్ ఓ పవన్ కళ్యాణ్, అనూష ఆశాలు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మల రామనాయుడునీ కలిసిన వడ్డిగూడెం పోలవరం నిర్వాసితులు



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

మండలంలోని వడ్డిగూడెం గ్రామ పోలవరం నిర్వశితులు గురువారం అమరావతి లో జల వరనుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడుని కలసి కొత్తపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ కొరకు సేకరించిన భూమి (స్థలం )బాగోలేదని ఉపాధి, త్రాగు నీరు, బాగోలేదని అక్కడ ఉన్న సమస్యలు మంత్రి కి వివరించి చెప్పారు. వడ్డిగూడెం గ్రామానికి వేరేచోట కృష్ణ జిల్లా తిరువూరు ప్రాంతంలో కానీ, తాడ్వాయిలో కానీ నిర్వశితులకు ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మించి ఉపాధి అవకాశలు కల్పించాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి మీకు న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## ఘనంగా కాజులూరు ఎంపీడీవో రాంబాబు కుమారుడు హితేష్ గురు పుట్టినరోజు వేడుక

ప్రజాప్రతినిధులు అధికారులు హాజరు.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

కాజులూరు ఎంపీడీవో జాగారపు రాంబాబు ,సహజ దంపతుల కుమారుడు హితేజ్ గురు మొదటి పుట్టినరోజు వేడుకలు పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు అభిమానులు శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం రామచంద్రపురం పట్టణంలో బైపాస్ రోడ్డు నందు గల కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన హితేష్ గురు పుట్టినరోజు వేడుకు రామచంద్రపురం నియోజకవర్గం పరిధిలోని కాజులూరు , రామచంద్రపురం,కె.గంగవరం మండలాల నుంచి పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు ఆయన శ్రేయోభిలాషులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో ఇక్కడకు హాజరై వారంతా హితేష్ గురుకి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. హితేషు పుట్టినరోజు పురస్కరించుకుని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పలువురు కూటమి శ్రేణులతో కలిసి వచ్చి హితేష్ చే కేకు కట్ చేయించి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. దీంతో ఇక్కడ ఒక హాజరైన వారందరికీ ప్రత్యేకించి విందుభోజనం ఏర్పాటు చేయడంతో పాటు స్పెషల్ గిఫ్ట్ ను సైతం అందజేశారు.





# గణిత శాస్త్రవేత్త ఫెర్మాట్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

రామచంద్రాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త పియేర్ డి ఫెర్మాట్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రామానుజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ , రామానుజన్ మ్యాథమెటిక్స్ లైబ్రరీ వ్యవస్థాపకులు, అధ్యక్షులు డా. కె.వి.వి. సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. గణితశాస్త్రంపై ఆసక్తిని పెంపొందించుకోవాలని, ప్రశ్నించే , అన్వేషించే దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ముఖ్య అతిథి డా. కె.వి.వి. సత్యనారాయణకి 45 సంవత్సరాల బోధనా అనుభవం ఉండటంతో పాటు గణితశాస్త్ర చరిత్రపై విశేష అవగాహన ఉందని ఆయన 19 పుస్తకాలను రచించారని సభలో తెలియజేశారు .గణిత రంగానికి చేసిన విశిష్ట సేవలకు గాను "గణిత తపస్వి" అనే బిరుదును పొందినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని గణితశాస్త్ర అధ్యాపకులు టి. శ్రీనివాస రెడ్డ,కళాశాలలోని ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థుల్లో గణితశాస్త్రంపై ఆసక్తి, పరిశోధనా దృక్పథం, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించేలా సాగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఎన్. శ్రీనివాస్, స్టాఫ్ క్లబ్ అధ్యక్షులు డా. ఎన్.వి. రమణ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.



## యువతకు ఉపాధి దీపం.. కొల్లు ఫౌండేషన్ ఆశాదీపం

జెండా ఊపి బస్సును ప్రారంభించిన టీడీపీ సీనియర్ నాయకులు గొర్రిపాటి గోపీచంద్




ప్రజాభూమి ప్రతినిధి-మచిలీపట్నం

మచిలీపట్నం నియోజకవర్గ అభివృద్ధి సాధనతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే "ధ్యేయంగా కూటమి ప్రభుత్వం, మంత్రి కొల్లు రవీంద్ర ముందడుగు వేస్తున్నారు. ఇందులో భాగంగా కొల్లు ఫౌండేషన్, భారత్ స్కూల్ ఆఫ్ వర్టికల్ ట్రాన్స్‌పోర్టేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల మచిలీపట్నంలో నిర్వహించిన స్కిల్ డెవలప్‌మెంట్ ఇంటర్వ్యూలలో ఎంపికైన 15 మంది యువకులు శనివారం బెంగళూరుకు పయనమయ్యారు. సెలెక్ట్ అయిన యువతకు బెంగళూరులో 30 రోజుల పాటు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ శిక్షణకు వెళ్తున్న యువత ప్రయాణ, ఇతర ఖర్చులను రాష్ట్ర గనుల, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తన సొంత నిధుల నుంచి భరించడం విశేషం. మచిలీపట్నంలోని పార్టీ కార్యాలయం వద్ద కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు గొర్రిపాటి గోపీచంద్, నగర అధ్యక్షులు లోగిశెట్టి వెంకటస్వామితో కలిసి జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా శాంతియుత జీవనం గడపాలి

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

మాదక ద్రవ్యాలను పూర్తిగా వదిలివేసి, శాంతియుతమైన ఆరోగ్యకర జీవనం గడపాలని బ్రహ్మకుమారీస్ మెడికల్ విభాగం పిలుపునిచ్చింది. బ్రహ్మకుమారీస్ మెడికల్ విభాగం ఆదేశాల మేరకు తాళ్లపూడిలోని శ్రీ సాయి స్ఫూర్తి హాస్పిటల్‌లో ప్రత్యేక మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మకుమారీస్ పోలవరం శాఖ ప్రతినిధి బీకే రామలక్ష్మి ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది సుమారు 65 మందితో మాదక ద్రవ్యాలకు



వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రతిజ్ఞలో పాల్గొన్న సిబ్బందికి ప్రశంసా పత్రాలు (సర్టిఫికెట్లు) అందజేశారు. ఈ సందర్భంగా బీకే రామలక్ష్మి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం, కుటుంబం, సమాజం మూడు తీవ్రంగా ప్రభావితమవుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ మానసిక ప్రశాంతతతో ఆరోగ్యకరమైన జీవనం సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి స్ఫూర్తి హాస్పిటల్ సీఈవో గూడా విజయ్ రాజు, మేనేజింగ్ పార్టనర్ లింగంపల్లి సుధీర్ కుమార్, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్‌కు పటిష్ట ఏర్పాట్లు

- ప్రతి విషయంలోనూ అత్యంత జాగ్రత్తగా ఉండాలి
- అలసత్వానికి తావులేకుండా విధులు నిర్వర్తించండి
- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్షలు ఈ నెల 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయని.. ఈ నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ యూపీఎస్సీ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్ ఎన్.రాజేశ్వరరావుతో కలిసి కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో సివిల్స్ మెయిన్స్‌పై ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. కస్టోడియన్, లైజనింగ్ అధికారులతో పాటు వెన్యూ సూపర్వైజర్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, పోస్టల్, ప్రజా రవాణా, విద్యుత్ తదితర శాఖల అధికారులు సమావేశంలో పాల్గొనగా పరీక్షల్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో 124 మంది అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ నెల 21న పేపర్-1 ఎస్సే, 22న జీఎస్-1, జీఎస్-2, 23న జీఎస్-3, జీఎస్-4, 29న భారతీయ భాష, ఇంగ్లిష్, 30వ తేదీన ఆప్షనల్ సబ్జెక్టులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని.. బందోబస్తు, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య శిబిరం తదితరాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూపీఎస్సీ నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించేలా చూడాలన్నారు. మొబైల్ అప్లికేషన్ ద్వారా అభ్యర్థుల ముఖ ఆధారిత గుర్తింపు ప్రక్రియ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా వివిధ ప్రాంతాల నుంచి




పరీక్షా కేంద్రానికి బస్సులను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజారవాణా శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో వెన్నెల శ్రీను, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.